

## రిటైర్ అయిన సింగరేణి కార్మికులకు 18.27 కోట్ల రూపాయల దీపావళి బోనస్

- ఈనెల 27న కార్మికుల ఖాతాల్లో జమ కానున్న బోనస్

- సీఎండీ ఎన్.బలరామ్ వెల్లడి

6వ పేజీలో...

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

ఆదివారం 24, నవంబర్ 2024 16 పేజీలు

# రామాలయ అభివృద్ధే.. కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం







## మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

- అభివృద్ధి పనులకు రూ.70కోట్లు కేటాయించాం
- జిల్లాలో ఉన్న ముగ్గురు మంత్రుల మాట ఒక్కటే
- వేసవికాలంలో తాగునీటి కొరత లేకుండా చూడాలి
- డంపింగ్ యార్డ్‌ను 15 రోజుల్లో ప్రారంభించాలి
- ప్రతి పీహెచ్‌సీలో మెరుగైన వైద్యసేవలు అందించాలి
- రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- భద్రాద్రి రామయ్యను దర్శించుకున్న మంత్రి పొంగులేటి
- -పూర్ణకుంభంతో స్వాగతం పలికిన ఆలయ అర్చకులు

**భద్రాచలం, ప్రభాతవార్త :**

రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉమ్మడి జిల్లా పర్యటనలో భాగంగా శనివారం భద్రాచలం పర్యటించారు. మంత్రి పొంగులేటి ముందుగా శ్రీసీతారామచంద్రస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. దేవస్థానం వద్దకు చేరుకున్న మంత్రికు తొలుత ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో ఆలయంలోకి ఆహ్వానించి మంత్రికి వరిపట్టం పెట్టి స్వామి వారి యొక్క క్షేత్ర విశిష్టతను వివరించారు. అనంతరం మంత్రి పొంగులేటి స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. దేవస్థానం ఆవరణంలోని శ్రీ లక్ష్మీతాయారు అమ్మ వారి సన్నిధిలో ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనాలు ఇచ్చి ఆశీర్వదించారు. అనంతరం మంత్రి పొంగులేటి ఆలయ ఆవరణలో మీడియాతో మాట్లాడుతూ....భద్రాద్రి దేవస్థాన అభివృద్ధికి ముందస్తుగా రూ.70 కోట్లలను రామాలయం

2లో..



16వ పేజీలో...

## మహిళా శక్తి యూనిట్‌లు గ్రౌండింగ్‌కు కృషి చేయాలి

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ
- లబ్ధిదారుల గుర్తింపు వంద శాతం పూర్తి కావాలి
- ఇందిరా మహిళా శక్తి, ధాన్యం కొనుగోళ్లు, ఉపాధి హామీ పనులపై సమీక్షించిన అదనపు కలెక్టర్ శ్రీజ



2వ పేజీలో...

## పంచాయతీ సీటుపై బిసిల ఎదురుచూపు

- ఆశల పల్లకిలో ఆశావహులు
- జనవరిలో ఎన్నికల నోటిఫికేషన్‌కు రంగం సిద్ధం..?
- అభివృద్ధి చేసేవారికే పట్టం కట్టనున్న ప్రజలు



2లో..

# నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- రైతులకు ధాన్యం నగదు సకాలంలో అందేలా చర్యలు
- రానున్న 3 వారాల పాటు అప్రమత్తంగా ఉంటూ పక్కాగా ధాన్యం కొనుగోలు చేయాలి
- ధాన్యం కొనుగోళ్లపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం బ్యూరో నవంబర్ 23, ప్రభాతవార్త**

జిల్లాలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు వచ్చే నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో కలెక్టర్, జిల్లాలో కొనుగోలు కేంద్రాల ద్వారా చేపట్టిన ధాన్యం కొనుగోళ్లపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు 45 వేల 625 మెట్రిక్ టన్నులు ధాన్యం వస్తే, తేమ శాతం, ఇతర నాణ్యత ప్రమాణాలు వచ్చిన 28 వేల 847 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి 18 వేల 542 మెట్రిక్ టన్నుల ధాన్యం వివరాలు ఆన్‌లైన్‌లో

# రామాలయ అభివృద్ధే... కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

(మొదటి పేజీ తరువాయి..)

మాడవీదుల అభివృద్ధి కొరకు విడుదల చేయడం జరిగిందని ఈ మాడవీధుల అభివృద్ధికి సుమారు రెండు ఎకరాలకు పైగా భూమి కావాలని, ఇప్పటికే అధికారులు దానికి సంబంధించినటువంటి ల్యాండ్ కూడా ప్రజల వద్ద నుండి ప్రజలకు వ్యాల్యూ చేసి భూమిని గుర్తించడం జరిగిందని, త్వరలోనే రామాలయం అభివృద్ధి జరగడం ఖాయమని ఆయన అన్నారు. అంతేకాకుండా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులం ఉన్నామని ముగ్గురం కలిసి భద్రాచలం రామాలయం అభివృద్ధిలో ముందుంటామని ఆయన అన్నారు. అనంతరం ఆలయ అధికారులతో కలిసి రామాలయ మాడవీధుల అభివృద్ధి పనుల వివరాలు గురించి అడిగి తెలుసుకున్నారు.

### –అర్హత కలిగిన గిరిజన లబ్ధిదారులకే డబుల్‌బెడ్‌రూంలు కేటాయిస్తాం

స్వామి వారి దర్శనం అనంతరం భద్రాచలం ఏఎంసీ కాలనీలో అపరిశృతంగా నిలిచిపోయిన డబుల్‌బెడ్‌రూం ఇండ్లను పరిశీలించారు. ఇప్పటికే పూర్తి అయిన డబుల్‌బెడ్‌రూంలను ఎటువంటి పైరవీలకు ఆస్కారం లేకుండా అర్హులైన గిరిజన లబ్ధిదారులకు మాత్రమే అందించాలని సంబంధిత అధికారులకు మంత్రి సూచించారు. 250 ఇండ్లు పూర్తి అయిన చిన్న చిన్న మరమత్తుల కారణంగా ఖాళీగా ఉంచడంతో అవి పాడైపోవడానికి ఆస్కారం ఉంటుందని రూ.12 కోట్ల 62 లక్షలతో నిర్మాణం చేపట్టిన ఇండ్లు తప్పనిసరిగా పేదవారైనా గిరిజన లబ్ధిదారులను గుర్తించి అందించడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఏజెన్సీ ఏరియా పరిధిలోని టెండర్స్ పూర్తి అయినవి, సగం వరకు నిర్మాణం చేపట్టి మిగిలిపోయినవి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఉంటే జిల్లా కలెక్టర్ మరియు పిఓ ద్వారా అనుమతులు తీసుకొని కరెంటు సమస్యలు గానీ మైనర్ రిపేర్లు ఉంటే పనులు ప్రారంభించాలని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పూర్తయిన వెంటనే సంబంధిత కాంట్రాక్టర్లకు గతంలో చూపిన రేట్ల ప్రకారమే పైకము అందించడం జరుగుతుందని ఆ దిశగా సంబంధిత ఈ ఈ లు ఇండ్ల నిర్మాణం పూర్తి చేసి డిసెంబర్ నాటికి లబ్ధిదారులందరికీ అందజేయాలని ఆయన అన్నారు.

### –వేసవికాలంలో తాగునీటి కొరత లేకుండా చూడాలి

డబుల్‌బెడ్‌రూంల పరిశీలన అనంతరం స్థానిక కే.కే ఫంక్షన్‌హాల్ నందు జిల్లా అధికారులతో కలిసి భద్రాచలం డివిజన్ అభివృద్ధిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ .. జిల్లా అధికారులు ప్రభుత్వం ప్రవేశపెడుతున్న వివిధ సంక్షేమ పథకాలు అమలయ్యే విధంగా కృషిచేసి ముఖ్యంగా పేద ప్రజానికానికి ఎటువంటి సమస్యలు రాకుండా ప్రజలకు సర్వీస్ చేస్తే సామాన్య ప్రజలు అన్ని విధాల లబ్ధి పొందుతారని అన్నారు. అధికారులు ప్రభుత్వం ఆలోచనను ఆచరణలో పెట్టి గిరిజన గ్రామాలలో బీటీ రోడ్ల విషయం గానీ, చెక్ డ్యాములు, కరెంట్ స్తంభాలు, గిరిజన రైతులకు త్రీఫేస్ లైను మరియు మిషన్ భగీరథ, ఆర్డబ్ల్యూఎస్ ద్వారా సరఫరా చేసే మంచినీటి విషయంలో కానీ, ఆరోగ్య శాఖ ద్వారా బీద ప్రజానీకానికి అందించే సేవలు విషయంలో గానీ ఎటువంటి లోటుపాట్లు కలగకూడదని అన్నారు. పంచాయతీరాజ్ శాఖ ద్వారా నిర్మాణం చేపట్టే బిటి రోడ్లు నియోజకవర్గంలో త్వరగా పూర్తయ్యేలా చూడాలని, ప్రోగ్రెస్ లో ఉన్నవి వెంటనే పనులు ప్రారంభించాలని, భద్రాచలంలో డంపింగ్ యార్డ్ నిర్మాణం పూర్తి అయినందున వాటికి సంబంధించిన మిషనరీ అమర్చి 15 రోజులలో ప్రారంభించాలని, అలాగే మారుమూల గిరిజన గ్రామాలలో ఐటిడిఏ ఇంజనీరింగ్ ద్వారా చేపట్టిన రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలని, ఫారెస్ట్ వారి అనుమతులు ఏమైనా ఉంటే జిల్లా కలెక్టర్, పిఓ ద్వారా సంబంధిత ఫారెస్ట్ అధికారులను సంప్రదించి ఫారెస్ట్ క్లియరెన్స్ తీసుకొని ఒక వారంలో పనులు అయ్యేలా చూడాలని, అలాగే గిరిజన గ్రామాలలో గిరిజన విద్యార్థిని, విద్యార్థుల కోసం నడపబడుతున్న జిపిఎస్ పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలలు, జిపి బిల్డింగ్స్, కమ్యూనిటీ హాల్స్, బీటీ రోడ్స్ పనులు ప్రారంభించి పూర్తయ్యేలా చూడాలని అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహ లక్ష్మి పథకం కింద 200 యూనిట్ల వరకు ఫ్రీ కరెంటు ఇవ్వాలని, రైతులకు ఇబ్బందులు కలగకుండా త్రీఫేస్ లైను తప్పనిసరిగా ఏర్పాట్లు చేసి నిరంతరంగా విద్యుత్తు ప్రసరించేలా చూడాలని, ఫారెస్ట్ అధికారుల అబ్జెక్షన్తో ఆగిన త్రీఫేస్ లైను వారిని సంప్రదించి క్లియరెన్స్ తెచ్చుకొని కరెంట్ పోల్స్ అమర్చాలని, లో వోల్టేజి సమస్య ఉన్న గ్రామాలలో అవసరమైతే అదనపు ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయాలని లేనియెడల కెపాసిటర్ అమర్చి విద్యుత్ సరఫరా అయ్యేలా చూడాలని అన్నారు. భద్రాచలం నియోజకవర్గంలో భద్రాచలం, పర్ణశాల ఆర్‌డబ్ల్యూఎస్ మరియు మిషన్ భగీరథ ద్వారా సరిగా నీరు సరఫరా జరగడం లేదని తన దృష్టికి వచ్చిందని వెంటనే గిరిజన ప్రజలకు మంచినీటి సమస్య లేకుండా చూడాలని, ఏమైనా పనులు పెండింగ్లో ఉంటే జనవరి వరకు కంప్లీట్ చేసి ఎండాకాలం కూడా ఇబ్బందులు కలగ కుండా బీద ప్రజానీకానికి నిరంతరం మంచినీటి సరఫరా కావాలన్నారు. ఇరిగేషన్ శాఖ ద్వారా గిరిజన రైతుల పంట పొలాలకు తప్పనిసరిగా సరిపడ నీరు అందించాలని, కెనాల్ చెక్ డ్యాములు మరమ్మత్తులో ఉన్నవి పూర్తి చేయాలని అన్నారు. గిరిజన సంక్షేమ శాఖలో పనిచేయుచున్న ఆశ్రమ పాఠశాలలో జిపిఎస్ పాఠశాలల్లో టీచర్ల కొరత లేకుండా సర్దుబాటు చేయాలని, తక్కువ పిల్లలు ఉన్న చోట ఎక్కువ టీచర్లు ఉంటే వారిని వేరే దగ్గర సర్దుబాటు చేయాలని, గిరిజన పిల్లలు మాత్రం చదువు పరంగా ఎటువంటి ఇబ్బందులు పడకూడదని ఆయన అన్నారు. వైద్య ఆరోగ్యశాఖ ద్వారా గిరిజన గ్రామాలలో అన్ని పీహెచ్సీలలో సిబ్బంది గిరిజనులకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని డయాలసిస్ పేషెంట్లకు ప్రత్యేకంగా భద్రాచలంలోనే వైద్యం అందించాలని, ప్రయాణ భారం పడకుండా చెర్ల లో డయాలసిస్ సెంటర్ వెంటనే ప్రారంభించి వైద్య సేవలు అందించాలని అన్నారు. ధాన్యం కొలుగోలు విషయంలో రైతులకు ఇబ్బందులు కలగకుండా వ్యవసాయ శాఖ వారికి ఇచ్చిన టార్గెట్ ప్రకారము ధాన్యం కొనుగోలు చేయాలని, అలాగే అర్హులైన ప్రతి గిరిజన రైతులకు తప్పనిసరిగా రైతు బోనస్ అందించాలని, ఎవరైనా రైతులు మరణిస్తే వారికి ప్రమాద బీమా పథకం కింద ఐదు లక్షల రూపాయలు అందించే విధంగా చూడాలని, పత్తి కొనుగోలు విషయంలో కూడా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని వద్లు గాని పత్తి గాని తరుగు తేమ అని శాఖలు చూపి ఇష్టం వచ్చినట్టుగా కోత విధించవద్దని అన్ని సమపాళ్లల్లో పరిశీలించి కొనుగోలు చేసి వారికి సకాలంలో డబ్బులు అందించాలని అన్నారు. సంబంధిత మెడికల్ ఆఫీసర్లు ఎవరైనా రైతు చనిపోతే వెంటనే వారికి డెత్ సర్టిఫికెట్ అందించాలని ఎవరైనా అశ్రద్ధ చేస్తున్నట్లు తన దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. అనంతరం మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్ మాట్లాడుతూ మల్టీ జోన్ పరిధిలోని గిరిజన గ్రామాలలో ముఖ్యంగా ఐటిడిఏ ఆధ్వర్యంలో నడుస్తున్న ఆశ్రమ పాఠశాలలో టీచర్ల కొరత ఎక్కువగా ఉందని, విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా అన్నిచోట్ల టీచర్లను సర్దుబాటు చేయాలని, చర్ల ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సహాయం కోసం వచ్చే గిరిజనులకు సరైన వసతులు లేవని ముఖ్యంగా బెడ్లు లేవని, చర్ల వెంకటాపూర్ దుమ్ముగూడెంలలో తప్పనిసరిగా గిరిజన విద్యార్థుల సౌకర్యార్థం డిగ్రీ కళాశాలలు నెలకొల్పాలని, కాస్మోటిక్ చార్జీలు పెరిగినందున ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థినీల కొరకు తప్పనిసరిగా వేడి నీరు అందుబాటులో ఉంచాలని, ఆర్వో ప్లాంట్లు మరమత్తులో ఉన్నచోట త్వరగా రిపేరు చేయించి అందరికీ మంచినీరు అందేలా చూడాలని అన్నారు.

అనంతరం భద్రాచలం శాసనసభ్యులు డా.తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ అందరి అధికారుల సహకారముతో భద్రాచలం నియోజకవర్గం ఇందిరమ్మ రాజ్యం గా రూపుదిద్దుకోవాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు, గృహ నిర్మాణ శాఖ మాత్యులు ఎంతో శ్రద్ధతో ఈ నియోజకవర్గాన్ని అభివృద్ధి పరచడానికి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని, ప్రభుత్వం వచ్చి సంవత్సరం కాలంలోనే పేద ప్రజానీకానికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపకానికి శ్రీకారం చుడుతున్నామని, గోదావరి వరదల వలన ముంపునకు గురి అయ్యే గ్రామాలను సురక్షితంగా ఉంచడానికి నూతనంగా కరకట్ట నిర్మాణం చేపట్టి 40 శాతం వరకు పూర్తి చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట శాసనసభ్యుడు జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్, ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, డిడి ట్రైబల్ వెల్ఫేర్ మణెమ్మ, మల్టీ జోన్ వివిధ శాఖల జిల్లా అధికారులు అనధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ సీటుపై బిసిల ఎదురుచూపు

## ఆశల పల్లకిలో ఆశావహులు

## జనవరిలో ఎన్నికల నోటిఫికేషన్‌కు రంగం సిద్ధం..?

## అభివృద్ధి చేసేవారికే పట్టం కట్టనున్న ప్రజలు

## గ్రామపంచాయితీ కార్యాలయము

**దమ్మపేట రూరల్, నవంబర్ 23, ప్రభాతవార్త :**

సార్వత్రిక ఎన్నికలకు ఎంతగా గ్రామాలలో హడావుడి ఉంటుందో, దానికి రెండితలు ఎక్కువగా స్థానిక సంస్థల ఎన్నికలకు గ్రామాలలో హడావుడి, పండగ వాతావరణం నెలకొంటుంది. ఈ పండుగ వాతావరణం వచ్చే సమయం ఎంతోదూరంలో లేదని, 60 రోజులలో నోటిఫికేషన్ వచ్చే అవకాశాలు ఉన్నాయని స్థానిక రాజకీయ యువనాయకులు చర్చించుకుంటున్నారు. మండలంలో మొత్తంగా 31 పంచాయితీలు ఉన్నప్పటికీ అందరి దృష్టి మేజర్ గ్రామపంచాయితీ ఐనటువంటి మండల కేంద్రం వైపే ఉంటుందనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదేమో. రాష్ట్రంలో ముఖ్యమంత్రి స్థానం ఎంతగా విలువైనదో, గ్రామాలలో ఆయా పంచాయతీ సర్పంచ్‌ల స్థానం కూడా అంతే విలువైనదిగా రాజకీయ నాయకులు వారి ప్రస్థానంతో ముందుకు సాగుతుంటారు. ఈ నేపథ్యంలో దాదాపుగా 25 సంవత్సరాల క్రితం సర్పంచ్ గా పోటీచేయడానికి రిజర్వేషన్ ద్వారా అవకాశం పొందిన బిసి సామాజిక వర్గానికి మరలా ఇంతవరకూ అవకాశం లేదు. అంటే 1997 లో బిసి సామాజిక వర్గానికి దమ్మపేట మేజర్ పంచాయితీ స్థానం కేటాయించబడింది. 97 నుండి 2002 వరకు ఐదు సంవత్సరాల కాలం మాత్రమే ఈ దమ్మపేట పంచాయితీకి సర్పంచ్‌గా ఆనాడు పానుగంటి సత్యం తెలుగుదేశం మద్దతుతో సర్పంచ్ స్థానాన్ని పొందారు. అంతే మరలా ఇంతవరకు బిసి అనే సామాజిక వర్గానికి ఆ సీటు దక్కలేదు. 2002నుండి 2007 వరకు జనరల్ కేటగిరి రిజర్వేషన్ కాగా ఆర్యవైశ్య సామాజిక వర్గం ద్వారా నాడు అత్తులూరి వెంకటరామారావు సర్పంచ్‌గా కొనసాగారు. 2007 నుండి 2012 వరకు యస్సీ రిజర్వేషన్ కావడంతో ఆనాడు నందిగామ ప్రశాంతి కుమారి సర్పంచ్‌గా పదవీకాంక్షించారు. అందునా మొట్టమొదటి మహిళా సర్పంచ్ గా కూడా ఆమె రికార్డులో నమోదు కాబడ్డారు. అటు తర్వాత 2012 నుండి 2017 వరకు యస్టీ కేటగిరి లో రిజర్వేషన్ రావడంతో నాడు ఆంగోతు బాలాజీ నాయక్ ను సర్పంచ్ పదవి వరించింది. కొన్ని రాజకీయ అవాంతరాల కారణంగా దాదాపుగా ఆరు సంవత్సరాల




కాలంపాటు బాలాజీ నాయక్ సర్పంచ్‌గా ఉన్నట్లు సమాచారం. 2018 నుండి 2023 వరకు ఉయ్యాల చిన్న వెంకటేశ్వరరావు యస్టీ సామాజిక వర్గం నుండి సర్పంచ్ గా కొనసాగారు. ఐతే బిసి సామాజిక వర్గానికి మాత్రం దమ్మపేట మేజర్ పంచాయితీలో అవకాశం వచ్చి, దాదాపుగా సిల్వర్ జూబ్లీ దాటింది. అందుకే ఈ సారైనా దమ్మపేట మేజఱ పంచాయితీని బిసి రిజర్వేషన్ కు కేటాయించాలని పలువురు సీనియర్ గ్రామస్థులు కోరుతున్నారు. దాదాపుగా పంచాయితీలో మొత్తం 7000మంది జనాభా ఉంటే అందులో దాదాపుగా 30 నుండి 40 శాతం మంది బిసిలు, 20 నుండి 30 శాతం జనరల్ (ఓసి), 15 నుండి 25 శాతం యస్టీలు, 10నుండి 15 శాతం యస్సీలు ఉన్నట్లు కొన్ని సోషల్ మీడియా వర్గాలు వెల్లడిలో తేలినట్లు సమాచారం.

### అభివృద్ధి చేసేవారికే పట్టం కట్టనున్న ప్రజలు:

దాదాపుగా సర్పంచ్‌ల కాలపరిమితి ప్రకారం సర్పంచ్‌లు, స్థానిక ప్రజా ప్రతినిధులు వారి పదవులనుండి వైదొలగి దాదాపుగా ఎనిమిది నెలలు కావస్తున్న సంగతి తెలిసిందే. ఐతే అప్పటినుండి స్థానికంగా ఉన్న మౌలిక సమస్యలపై పంచాయితీలలో ఎవరైతే చురుకుగా స్పందిస్తున్నారో ప్రజలు అందరూ స్పష్టంగా గమనిస్తూనే ఉన్నారు. వచ్చే పంచాయితీ ఎన్నికలలో యస్సీ,యస్టీ రిజర్వేషన్ కాకుండా మరే ఇతర రిజర్వేషన్ ఐనా, బిసి లు మాత్రం పోటీకి సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తుంది. ఈ క్రమంలో ఇప్పటివరకు పంచాయితీ సమస్యలను ఎవరైతే పరిష్కార దిశగా ముందుకు అడుగులు వేస్తూ, ప్రజలలో మమేకమై ,హుందాగా వ్యవహరిస్తున్నారో వారికే పట్టం కట్టేవిధంగా ప్రజలు సంకేతాలు ఇస్తున్నారనేది చర్చనీయాంశంగా మారింది. జనవరిలో ఎన్నికల నోటిఫికేషన్ రావడమే తదుపరిగా ఇటు అధికార పార్టీ కార్యకర్తలు, ప్రతిపక్ష పార్టీ నాయకులు, స్వతంత్ర అభ్యర్థులు బరిలో దిగేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు. చూడాలిమరి అదృష్టం ఎవరిని వరిస్తుందో....?

# నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలి

(మొదటి పేజీ తరువాయి..)

నమోదు చేశామని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం, ట్యాబ్ ఎంట్రీలో నమోదు చేసిన ధాన్యం వివరాలకు ఉన్న వ్యత్యాసానికి గల కారణాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు ట్యాబ్ ఎంట్రీలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం నాణ్యత ప్రమాణాలను పరిశీలించి, తేమ శాతం రాగానే కాంటా వేసి కొనుగోలు చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలకు గన్ని బ్యాగుల సరఫరా చేసుకున్నప్పుడు నాణ్యతను పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. రానున్న మూడు వారాలలో ధాన్యం ఎక్కువ పరిమాణంలో రానున్నట్లు కొనుగోలు కేంద్రాల వద్ద అధికారులు అప్రమత్తంగా ఉంటూ ధాన్యం కొనుగోలు సకాలంలో పూర్తి అయ్యే విధంగా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, డిఆర్డీవో ఎస్. సన్యాసయ్య, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీలత, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వం హామీలను అమలు చేయకుండా

# సర్వేల పేరుతో కాలం గడుపుతుంది...

## ముచ్చర్లలో డబుల్ బెడ్ రూంలను వెంటనే లబ్దిదారులకు అప్పగించాలి...

*కామేపల్లి, నవంబర్ 23 ప్రభాతవార్త:*

ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకొస్తే ఇచ్చిన హామీలు, 6గ్యారంటీలను వెంటనే అమలు చేస్తామని అధికారంలోకి వచ్చి సంవత్స రం కావస్తున్న హామీలు అమలు చేయకుండా ప్రజాపాలన ధరఖాస్తులు, ప్రజాభిప్రాయ సేకరణ, కుటుంబ సమగ్ర సర్వేల పేరుతో కాలయాపన చేస్తుందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు,అటవీ ప్రాంత గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి దుగ్గి కృష్ణ విమర్శించారు.గత ప్రభుత్వ హాయాంలో నిర్మాణం పూర్తి అయిన





కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామంలో డబుల్ బెడ్ రూం ఇండ్లను లబ్దిదారులకు వెంటనే పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.శనివారం ముచ్చర్ల డబుల్ బెడ్ రూంలను వారు సందర్శించారు.అనంతరం రాయల వెంకన్న అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రసంగించారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హాయాంలో డబుల్ బెడ్ రూం ఇండ్లు నిర్మాణం పూర్తి అయ్యి సంవత్సరం గడుస్తున్నా ప్రభుత్వాలు మారినప్పటికి లబ్దిదారులకు కేటాయించలేదని తక్షణమే ప్రజాప్రతినిధులు,అధికారులు జోక్యం చేసుకొని డబుల్ బెడ్రూం ఇండ్ల కేటాయింపు జరపాలని,లేని యెడల సంఘం ఆధ్వర్యంలో లబ్దిదారులను సమీకరించి గృహ ప్రవేశాలు చేపడుతామని వారు తెలిపారు.ఎన్నికల హామీలలో భాగంగా మహిళలకు నెలకు రూ.2,500లు, పేదలకు సంవత్సరానికి రూ.12వేలు వెంటనే ఇవ్వాలని, అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు

ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బాదావత్ శ్రీనివాస్, రాయల వెంకన్న, భూక్యా వీరన్న, వేల్పుల శాంతయ్య, రాయల వీరభద్రం, గట్ల వీరయ్య, సోమయ్య, పద్మా, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రియాంక గాంధీ గెలుపు పట్ల కామేపల్లి మండల కాంగ్రెస్ హర్షం

*కామేపల్లి, నవంబర్ 23 ప్రభాతవార్త:*

వయనాడ్ పార్లమెంట్ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్ధి ప్రియాంకగాంధీ ఘన విజయం సాధించడం పట్ల మండల కాంగ్రెస్ శనివారం హర్షం వ్యక్తం చేశారు. అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, కామేపల్లి సొసైటీ ఉపాధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు, మాజీ ఎంపీటీసీలు నల్లమోతు లక్ష్మయ్య, రామ్‌రెడ్డి జగన్నాథ్‌రెడ్డి, ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌లు మాలోత్ బావ్‌సింగ్, గుగులోత్ గబ్రు నాయక్‌లు మాట్లాడుతూ.. ప్రియాంకగాంధీ అత్యధిక మెజార్టీతో విజయం సాధించడం పట్ల అక్కడి ప్రజలు గాంధీ కుటుంబం పట్ల నెహ్రూ వారసత్వం పట్ల ఎంత విధేయత చూపుతున్నారో... నిరూపితం అయ్యిందన్నారు. పార్లమెంట్ ఎన్నికలలో బీజేపీ న్యాయబద్ధంగా గెలవలేదని ఆరోపించారు.దీనికి నిదర్శనమే ఎంతో విద్యావంతులైన కేరళా ప్రజలు కాంగ్రెస్‌కు అండగా ఉండటంతో తెలుస్తుందని అన్నారు.రాజ్యాంగ పరిరక్షణకు గాంధీ కుటుంబంతోనే సాధ్యం అని కేరళా ప్రజలు విశ్వసిస్తున్నారని తెలిపారు.ప్రియాంకాగాంధీకి అత్యధిక మెజార్టీ ఇచ్చి గెలిపించిన వయనాడ్ ప్రజలకు మండల కాంగ్రెస్ తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు దేవేండ్ల రామకృష్ణ, చల్ల మల్లయ్య, నల్లమోతు వెంకటనర్సయ్య, గుగులోత్ గోపి, బోడ రాజేష్, వినోద్, గుండ్ల రమేష్, చామంతుల విశ్వనాథం, ఇట్ట శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## లింగయ్య చిత్రపటానికి నివాళులు

*కామేపల్లి, నవంబర్ 23 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం మద్దులపల్లి గ్రామానికి చెందిన ఇమ్మడి రామనాథం, వెంకన్నలను తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి శనివారం పరామర్శించారు.వారి తండ్రి ఇమ్మడి లింగయ్య మృతి చెందటంతో పరామర్శించి మనోధైర్యం కల్పించారు.ఈ సందర్భంగా లింగయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కామేపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీలు రామ్‌రెడ్డి, జగన్నాథ్‌రెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య, సొసైటీ వైస్ చైర్మన్ గుజ్జర్లపూడి రాంబాబు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు దేవుళ్ళ రామకృష్ణ, యూత్ కాంగ్రెస్ నాయకులు దొడ్డ వేణు, ముక్తి సాంబశివరావు, ధీను, శ్రీను తదితరులు పాల్గొన్నారు.తొలుత గోపాల్‌రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకుల బృందం మండల పరిధిలోని గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి పలు శుభకార్యక్రమాలలో పాల్గొన్నారు.పలువురి మృతుల కుటుంబాలను సైతం పరామర్శించారు.

## వన సమారాధనను జయప్రదం చేయండి...



*కామేపల్లి, నవంబర్ 23 ప్రభాతవార్త:*

ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో ఆదివారం జరిగే యాదవ కురుమ బంధుమిత్రుల వనభోజన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవాధ్యక్షులు,డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ శనివారం పిలుపునిచ్చారు.కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో జరిగిన యాదవ సభ్యుల సమావేశంలో మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ.... యాదవ వన సమారాధన కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు తమదిగా భావించి విజయవంతం చేయాలని ప్రకృతిని ఆస్వాదించడమే ప్రధాన ఉద్దేశ్యంగా అన్ని కులాల భోజనాల కార్యక్రమం కార్తీకమాసంలో జరుగుతుందని, పురాణాల ప్రకారం అనాధిగా శ్రీకృష్ణుని ఆదేశానుసారం యాదవులు మొట్టమొదట వనభోజన కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని,దానిలో భాగంగానే ఖమ్మం నగరంలోని చెరుకూరి మామిడి తోటలో ఈ నెల 24న జరిగే యాదవ వన సమారాధన కార్యక్రమం వర్గాలు, పార్టీలకు అతీతంగా భారీ ఎత్తున జరుగుతుందని తెలిపారు.ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, కురుమ, అఖిల భారత యాదవ మహాసభ జాతీయ ప్రధాన కార్యదర్శి ఐలబోయిన రమేష్ యాదవ్, గొర్ల యశ్వంత్ యాదవ్, కొమరెల్లి మల్లన్న దేవస్థానం మాజీ చైర్మన్ సంపత్ ,కురుమ యాదవ సంఘం జాతీయ రాష్ట్ర జిల్లా నాయకులు, జిల్లాలోని యాదవ కులానికి కురుమ కులానికి సంబంధించిన ప్రజా ప్రతినిధులు, వ్యాపారులు, డాక్టర్లు, న్యాయవాదులు తదితరులు భారీగా పాల్గొంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మేకల మల్లిఖార్జున యాదవ్, చింతల వెంకయ్య యాదవ్, అరిపిన్ని అశోక్ యాదవ్, అర్వలాల కృష్ణ, కేతబోయిన రాంబాబు,అర్వసత్యం అల్లిక, బక్కయ్య, అరవబాబు, అరవ గంగయ్య తదితరులు పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు

## వలస గ్రామం సిరిగుండంలో కుటుంబసర్వే ప్రారంభం



*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

ఛత్తీస్‌ఘడ్ సరిహద్దు దుమ్ముగూడెం మండలంలోని నారాయణరావుపేట గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న వలస గొత్తికోయ గ్రామమైన సిరిగుండుం గ్రామంలో ఇటీవల ప్రభుత్వం చేపట్టిన ఇంటింటి సర్వేను అధికారులు ఆ గ్రామంలో చేపట్టకపోవడంతో ఆ గ్రామానికి చెందిన ప్రజలు ఇటీవల ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుని వెళ్ళారు. ఛాయా చిత్రం ఆధారంగా ఆ గ్రామ తెలంగాణలో లేకపోవడంతో దుమ్ముగూడెం మండల అధికారులు సర్వే చేయడానికి నిరాకరించారు. దీంతో ఆ గ్రామస్తులు తమకు తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన ఆధార్‌కార్డు, రేషన్‌కార్డులను ఉన్నతాధికారులకు చూపించారు. భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్, ఐటిడిఏ పీవో భద్రాచలం శాసనసభ్యుడు తెల్లం వెంకట్రావు దృష్టికి సమస్యను తీసుకుని వెళ్ళి తమ గ్రామంలో కూడా సర్వే నిర్వహించాలని విజ్ఞప్తి చేయగా ఉన్నతాధికారుల ఆదేశాలతో దుమ్ముగూడెం మండల అధికారులు శనివారం ఆ గ్రామంలో సర్వే నిర్వహించారు. దీంతో ఆ గ్రామస్తులు ఆనందాన్ని వ్యక్త పరిచారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ఐటిడిఏ అధికారి, ఎమ్మెల్యే, పలువురు ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## క్షయవ్యాధి నివారణ కేంద్రం తనిఖీ -తనిఖీ చేసిన డీఎం అండ్ హెచ్‌వో



*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*

భద్రాచలంలోని జిల్లా క్షయ వ్యాధి నివారణ కేంద్రంను డీఎం అండ్ హెచ్‌వో డా.భాస్కర్‌నాయక్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా టీబీ వార్డులోని వ్యాధిగ్రస్తులతో మాట్లాడి చికిత్స వివరాలను అడిగి తెలుసుకున్నారు. సీబీఎన్ఏఏటీ ల్యాబ్‌లోని రికార్డ్స్ రిపోర్టు వారిప చర్యలు చేపడం జరిగింది. ఏఆర్‌టీ సెంటర్ కూడా సందర్శించి అటెండెన్స్



రిజిష్టర్, పేషెంట్‌కార్డ్స్ తనిఖీ చేశారు. సమయపాలన పాటించాలన్నారు. కార్యక్రమంలో డా.బాలాజీనాయక్, డిస్టిక్ హెల్త్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, డా.మధువరుణ్, పీవోఎన్‌సీడీ తదితరులు పాల్గొన్నారు.




# ఆదివాసీల ఆచార వ్యవహారాలను కాపాడుకోవడం అభినందనీయం

## -ఆదివాసీల చేతివంటను ఆస్వాదించిన మంత్రి పొంగులేటి





*భద్రాచలం, ప్రభాతవార్త :*
ఆదివాసి గిరిజనుల ఆచార వ్యవహారాలు సాంస్కృతి సాంప్రదాయాలు అంతరించిపోకుండా కాపాడు కోవడమే కాక పాతకాలం నాటి ఆదివాసి వంటకాలు మర్చిపోకుండా నేటికీ ఆచరించడం అభినందనీయమని తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ, రెవెన్యూ పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం భద్రాచలం పర్యటనకు వచ్చిన మంత్రి ఐటీడీఏ సహాయ ప్రాజెక్ట్ అధికారి జనరల్ డేవిడ్ రాజ్ హౌసింగ్ గెస్ట్ హౌస్ లో స్వాగతం పలికారు. అనంతరం హౌసింగ్ గెస్ట్ హౌస్ లో ఆదివాసి గిరిజన మహిళలు తయారుచేసిన ఆదివాసి వంటకాలను ఆయన తనివితీరా ఆస్వాదించిన అనంతరం ఆయన మాట్లాడుతూ మారుమూల ప్రాంత ఆదివాసి గిరిజన కుటుంబాలు తాతల కాలం నుండి ఎటువంటి కల్తీ లేని సేంద్రియ ఎరువులతో, వర్షాకాలం పంటల పైనే ఆధారపడి ప్రకృతి వ్యవసాయం చేసుకొని, అడవులలో దొరికే వివిధ ఆకుకూరలు, దుంపలు, ఫలాలు తిని మంచి ఆరోగ్యంగా ఉండి 100 సంవత్సరాలు పైనే జీవించారని ఆయన అన్నారు. పాత తరం వంటకాలు అంతరించిపోకుండా నేటి గిరిజన మహిళలు అటువంటి వంటకాలు తయారు చేయడం చాలా సంతోషకరమని, త్వరలో ఈ ప్రాంతాన్ని పర్యాటక శాఖగా అభివృద్ధి చేస్తున్నందున ఇటువంటి వంటకాలు వచ్చే టూరిస్టులకు తనివి తీర ఆస్వాదించేలా అందుబాటులో ఉంచాలని ఆయన అన్నారు. ఎటువంటి మసాలా కారం లేకుండా సహజంగా వండిన మటన్ నాటుకోడి పులుసు, ఆకుకూర పప్పు, అడవి కాకరకాయ, చంచల కూర, గంగవాయిల కూర, ఎండు చేపల పులుసు, బొద్దుకూరా పచ్చిమిరపకాయల పచ్చడి, ఘటక అన్నం, అంబలి, పెసరపప్పు పులగం, చేపలపై పెరుగు, వైట్ రైస్, పిండి కూర, అడవి దుంప మొత్తం అటవీ ప్రాంతంలో పాతకాలపు ఆదివాసి గిరిజనులు చేసుకునే వంటలను మరిపించిన ఒదుకు మహిళలకు అభినందిస్తున్నట్లు ఆయన అన్నారు. కార్యక్రమంలో మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్, భద్రాచలం అశ్వరావుపేట శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు జారే ఆదినారాయణ డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్, మరియు ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

## -బీఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ కణితి రాముడు

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



ఎన్నికల ముందు తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అబద్ధపు, మోసపూరిత వాగ్దానాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వాటిని అమలు చేయడంలో విఫలం అయిందని బీఆర్ఎస్ పార్టీ దుమ్ముగూడెం మండల కన్వీనర్ కణితి రాముడు ఆరోపించారు. ఆ పార్టీ మండల జనరల్ బాడీ సమావేశం లక్ష్మీనగరం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం జరిగింది. ఈ సందర్భంగా కణితి రాముడు మాట్లాడుతూ ... కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రైతుబంధు అందివ్వలేదని, రుణమాఫీ చాలా మందికి వర్తించలేదని, ప్రజల్లో రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత మొదలైందని ఆయన అన్నారు. దుమ్ముగూడెం మండలంలో డిశంబర్ 05న జరిగే బీఆర్ఎస్ పార్టీ జనరల్ బాడీ సమావేశానికి అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు హాజరు అవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై ప్రజల్లోకి తీసుకుని వెళ్ళి ప్రజలను చైతన్యం చేయాలని ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మోసం చేసిన తీరును ప్రజలకు వివరించాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆపార్టీ మండల కో.కన్వీనర్ ఎం.డీ.జానిపాషా, మాజీ ఎంపీపీ రేసులక్ష్మి, పీఏసీఎస్ డైరెక్టర్లు బొల్లి వెంకటరావు, కాలువ పూర్ణయ్య, తునికి కామేష్, కొత్తూరి సీతారామరావు, వాగే వెంకటేశ్వరరావు, దామెర్ల శ్రీనివాసరావు, కొత్త మల్లేశ్వరరావు, కణితి లక్ష్మణ్, రావులపల్లి పృధ్వీ, నోముల రామిరెడ్డి, కొర్సా నర్సింహారావు, జంజూరి జైసింహా తదితరులు పాల్గొన్నారు.

# పబ్లిక్ పరీక్షకు విద్యార్థులు సన్నద్ధం కావాలి

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



వచ్చే పబ్లిక్ పరీక్షలకు విద్యార్థులు ఇప్పుడం నుండి సన్నద్ధం కావాలని దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సీ. హెచ్.కృష్ణవేణి విద్యార్థులకు తెలిపారు. శనివారం జూనియర్ కళాశాలలో పేరెంట్, టీచర్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు వివిధ పరీక్షల్లో వచ్చిన మార్కులను, వారి హాజరు శాతాన్ని తల్లిదండ్రులకు తెలిపారు. ఆ విద్యార్థుల తారోగ్యానికి తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, రాబోయే పరీక్షలకు సన్నం చేయాలని, ప్రతి రోజు కళాశాలకు వచ్చేలా తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలన్నారు. అధ్యాపకులు వర్రాజు, పవన్‌కుమార్, పలువురు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సీపీయం పార్టీ మండల కార్యదర్శిగా కారం పుల్లయ్య

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*
దుమ్ముగూడెం మండలం సీపీయం పార్టీ కార్యదర్శిగా కారం పుల్లయ్య రెండవ సారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం ఆ పార్టీ మండల 9వ మహాసభ దుమ్ముగూడెం గ్రామంలో జరిగింది. మహాసభ అనంతరం సభ్యుల ఆమోదంతో దుమ్ముగూడెం మండల నూతన కార్యదర్శితో పాటు కార్యవర్గ సభ్యులను మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 2021 నవంబర్‌లో జరిగిన 8వ మండల మహాసభలో కారం పుల్లయ్యను దుమ్ముగూడెం పార్టీ కార్యదర్శిగా మొదటిసారి ఎన్నుకున్నారు. కాగా .. శనివారం రెండవ సారి ఆయన ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యదర్శి వర్గ సభ్యులుగా యలమంచి వంశీకృష్ణ, మర్మం చంద్రయ్య, కొర్సా చిలకమ్మ, కొడాలి లోకేష్‌బాబు, వాగే ఖాదర్‌బాబు, యలమంచి శ్రీనివాసరావు, బొల్లి సత్యనారాయణ, కొమురం చంటిలతో పాటు మండల కమిటీ ఎంపికైంది.

-పార్టీ అభివృద్ధికి, ప్రజా సమస్యలపై కృషి చేస్తా

-కారం పుల్లయ్య

సీపీయం పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా దుమ్ముగూడెం మండలంలో ఆ పార్టీ అభివృద్ధికి మండలంలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని, మండల కార్యదర్శి వర్గ సభ్యులు, మండల కమిటీ సభ్యులు, కార్యకర్తల సహకారంతో దుమ్ముగూడెం మండలంలో సీపీయం పార్టీ పూర్వవైభవానికి తన వంతు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఆయన ప్రభాతవార్తకు తెలిపారు.

-సీపీయం పార్టీలో పలువురు చేరిక

దుమ్ముగూడెం గ్రామంలో జరిగిన సీపీయం పార్టీ 9వ మండల మహాసభలో పలువురు పోతినేని సుదర్శన్ సమక్షంలో సీపీయం పార్టీలో చేరారు. దుమ్ముగూడెం గ్రామానికి చెందిన బత్రి నర్సింహారావు, కెల్లా శ్రీరాములు, పి.సాయి, చల్లపల్లి దుర్గారావు, వేముల వెంకటేశ్వరరావు, నక్కా సత్యనారాయణ, జంగం రాజేష్, గుజరాతి సునీల్, కే.కన్నయ్య, జంగం కోటి, పలువురుకు సీపీయం పార్టీ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు మచ్చా వెంకటేశ్వర్లు, యలమంచి రవికుమార్, గడ్డం స్వామి, యం.బీ.నర్సా రెడ్డి, పలువురు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.




# పెండింగ్ కేసులు పరిష్కార దిశగా కృషి చేయాలి

## -జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు భద్రాచలం న్యాయమూర్తి శివనాయక్

*భద్రాచలం, ప్రభాతవార్త :*



పట్టణంలోని జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు నందు న్యాయమూర్తి వి.శివ నాయక్ పోలీసు, ఎక్సైజ్, ఫారెస్ట్,కోర్టు డ్యూటీ అధికారులతో కో.ఆర్డినేటింగ్ సమావేశం శనివారం కోర్టు ఆవరణంలో జరిగింది. ఈ సందర్భంగా చాలా కాలం నుండి పెండింగ్లో ఉన్న కేసులను త్వరగా అయ్యేలా చూడాలని సమన్స్ వారెంట్స్ ఉన్న స్టేజిలను త్వరగా పూర్తిచేయాలని, దీనికి మీ వంతు సహకారం కావాలని దీనివలన ప్రజలకు మేలు చేసిన వారముతామని సూచించారు. అలాగే వచ్చేనెల 14 డిసెంబర్ 2024న జాతీయ లోకల్ ఉంటుందని దీనికి రాజీ పడదగిన కేసులు పెట్టి కేసులు బ్యాంకు కేసులు, మనోహర్ట్ కేసులు, బిఎస్ఎన్ఎల్ కేసులు, పోస్టల్ డిపార్ట్మెంట్ కేసులు, పరిష్కరించుకోవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి మనందరం పరస్పర సహకారంగా ఉండాలని సూచించారు. ఈ లోక్ అదాలత్‌లో దళితులు ఎక్కువ కేసులు పరిష్కరించడానికి సహకరించాలని కోరారు. సమావేశంలో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీనివాస్, పట్టణ సీఐ సంజీవరావు, దుమ్ముగూడెం సిఐ బూర్గంపాడు, ఎస్ఐ రాజేష్, ట్రాఫిక్ ఎస్ఐ మధు ప్రసాద్, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ రహీమున్నీసా బేగం, భద్రాచలం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రజిత పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులను ప్రతి ఒక్క టీచర్ దత్తత తీసుకోవాలి

## -జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర చారి

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



పదవ తరగతి విద్యార్థులను ప్రతి ఒక్క టీచర్ దత్తత తీసుకుని నూరు శాతం ఉత్తీర్ణత దిశగా కృషి చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి వెంకటేశ్వరచారి అన్నారు. శనివారం భద్రాచలం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ప్లానింగ్ కోఆర్డినేటర్ వి. సతీష్ కుమార్‌తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల ముఖ గుర్తింపు హాజరు ను ప్రతిరోజు నమోదు చేయాలని, విద్యార్థులందరికీ ఏపీఏఏఆర్ కార్డు జెనరేట్ చేయాలని తెలియజేశారు. పదవ తరగతి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి, పదవ తరగతి విద్యార్థులను ప్రతి ఒక్క టీచరు దత్తత తీసుకొని, ఆ లిస్ట్ ను వెంటనే జిల్లా కార్యాలయమునకు పంపించాలని ఆదేశించారు. ఈ సంవత్సరం 10వ తరగతి విద్యార్థులు 100 ఫలితాలు సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## ఘనంగా ప్రారంభమైన జిల్లాస్థాయి సబ్ జూనియర్ల ఛాంపియన్ పోటీలు




*పాల్వంచ టౌన్, నవంబర్ 23 - ప్రభాతవార్త:*
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ పట్టణంలోని శ్రీనివాస్ కాలనీలోని మినీ స్టేడియంలో అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అండర్ 8 బాల, బాలికలకు విభాగంలో 50 మీటర్లు, 100 మీటర్ల పరుగు పందెం, స్టాండింగ్ బోర్డు జంప్ తో పాటుగా, అండర్ 10 బాల,బాలికల విభాగంలో 100 మీటర్లు మరియు 300 మీటర్ల పరుగు పందెంలు, లాంగ్ జంప్ పోటీలు, అండర్ 12 బాల, బాలికల విభాగంలో 100 మీటర్లు, 400 మీటర్లు, 600 మీటర్లు పరుగు పందేలతో పాటుగా లాంగ్ జంప్ మరియు షాట్ పుట్ క్రీడలను నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ... విద్యార్థి దశ నుండి క్రీడల్లో నైపుణ్యత చూపించాలని క్రీడల పట్ల ఆసక్తి ఉంటే ఆ విద్యార్థులకు మానసిక ఉల్లాసం ఉత్సాహం ఎంతో మెనూ గా ఉంటుందని మన ప్రాంతంలో ఇంత మంచి క్రీడా ప్రాంగణం ఉండడం కూడా ఎంతో సంతోషకరమని తెలిపారు. అనంతరం జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ నూతన కమిటీ అధ్యక్షులు నియమితులైన డాక్టర్ గంగిరెడ్డి యుగంధర్ రెడ్డిని శాలువా తో సన్మానించడం జరిగినది. జిల్లా అథ్లెటిక్స్ సెక్రటరి కె.మహిధర్ మాట్లాడుతూ... ఈ పోటీలనుంచే 25 మండి అథ్లెట్ లను ఎంపికచేసి డిసెంబరు 1 న మంచిర్యాల లో జరగబోవు రాష్ట్ర సబ్ జూనియర్ చంపియన్షిప్ కు పంపుతామని తెలిపారు. అండర్ 8,10,12 విభాగాల, పోటీ విజేతలకు రాష్ట్ర మార్క్ ఫెడ్ డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్, డివై ఎస్ ఓ పరంధామ రెడ్డి, ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ యుగంధర్ రెడ్డి మరియు మున్సిపల్ కమిషనర్ సుజాత ల చేతుల మీదుగా బహుమతులు అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా ఒలంపిక్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ వై వెంకటేశ్వర్లు, సెక్రెటరీ ఆర్ రాంప్రసాద్, చైర్మన్ కే మహేందర్, పాల్వంచ బ్రాండ్ అంబాసిడర్ సింధు తపస్వి ,నాగేంద్ర,గిరి,కృష్ణ ,కాంగ్రెస్ నాయకులు ఎర్రం శెట్టి ముత్తయ్య, పులి సత్యనారాయణ, కందుల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మహారాష్ట్ర లో ఎన్‌డీఏ కూటమి గెలుపు

### - పాల్వంచ దమ్మపేట సెంటర్ బీజేపీ పార్టీ సంబరాలు



*పాల్వంచ టౌన్, నవంబర్ 23 - ప్రభాతవార్త:*
పాల్వంచ లోని స్థానిక దమ్మపేట సెంటర్ లోని షాప్ ల్లో మరియు ప్రజలకు స్వీట్ లు పంచిన బీజేపీ శ్రేణులు అనంతరం బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతు మహారాష్ట్ర లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో విదీతి కూటమికి ప్రజలు భారీ విజయం అందించినందుకు వారికీ కృతజ్ఞతలు తెలిపినారు. దేశం లోని అన్ని



రాష్ట్రాల ప్రజలు అభివృద్ధిని కోరుకుంటున్నారు అని అందుకే మహారాష్ట్ర లో కాంగ్రెస్ కూటమి ఎన్ని కుట్రలు పన్నిన ఎన్నో అబద్దపు ప్రచారాలు చేసిన అవి పట్టించుకోకుండా ప్రజలు విదీతి కూటమినే గెలిపించారు అని అన్నారు. మోడీ గారి నాయకత్వాన్ని ఈ దేశ ప్రజలు బలంగా కోరుకుంటున్నారు అని భవిష్యత్ లో జరిగే ఎన్నికల్లో కూడ బీజేపీ మరియు విదీతి కూటమినే ప్రజలు ఆదరిస్తారని అని అన్నారు. మహారాష్ట్రలో కొన్ని పార్టీ లు వల్ల పార్టీ మూల సిద్ధాంతాలు వదిలి కేవలం పదవుల కోసం ప్రాకులాడిన విధానాన్ని ప్రజలు గమనించి తగిన గుణపాఠం చెప్పినారు అని అన్నారు.ఈ కార్యక్రమం లో బీజేపీ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షులు గంధం ప్రసాద్ గౌడ్,పట్టణ ఉపాధ్యక్షులు నర్సాదాసు, ఎస్సి మోర్చ రాష్ట్ర నాయకులు కటికల రంజిత్,పట్టణ ప్రధాన కార్యదర్శి మాదారపు లక్ష్మణ్, గిరిజన మోర్చ జిల్లా కార్యదర్శి మాలోత్ ప్రశాంత్ నాయక్,మహిళ మోర్చ పట్టణ కార్యదర్శి నందిగం వెంకటరమణ,అజ్మీరా రాము,కిట్టు,పువ్వల వినయ్,విజయ్,ప్రభాకర్,సత్యం,శేఖర్,రాము తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి కూటమి విజయం పట్ల చిలుకూరి హర్షం

*జూలూరుపాడు, నవంబర్ 23 - ప్రభాతవార్త:*
మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి కూటమి ఘనవిజయం సాధించడం పట్ల బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్ హర్షం వ్యక్తం చేసినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహారాష్ట్రలో తెలుగు ఓటర్లు ఉన్న ప్రాంతాల్లో బిజెపి ఎక్కువ సీట్లు గెలుచుకున్నది ,తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న మంత్రులు కాంగ్రెస్ నాయకులు మహారాష్ట్ర వెళ్లి ప్రచారం చేసినా కూడా అక్కడ ఉన్న తెలుగు ప్రజలు కాంగ్రెస్ పార్టీని నమ్మలేదు, ఎందుకంటే తెలంగాణలో ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మహారాష్ట్రలో ప్రచారం చేయటం వల్ల కాంగ్రెస్ పార్టీని మహారాష్ట్ర తెలుగు ఓటర్లు నమ్మలేదు, కావున ఇకనైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్ డిమాండ్ చేసినారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించడం పట్ల హర్ష వ్యక్తం చేసిన నాయకులు బిజెపి కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మాదినేని సతీష్, తెల్లం నరసింహారావు, నున్న రమేష్ ,బిజెపి మండల అధ్యక్షుడు సిరిపురపు ప్రసాద్, భూక్య శ్రీను, భూక్య రాజేష్, భూక్య రమేష్, బయ్యవరపు వెంకటేశ్వర్లు ,పూరేటి వెంకటేశ్వర్లు, సిరిపురపు గోపాలరావు, మరియు బిజెపి కార్యకర్తలు హర్ష వ్యక్తం చేసినారు.

## పదవ తరగతి విద్యార్థులను ప్రతి ఒక్క టీచర్ దత్తత తీసుకోవాలి



*కొత్తగూడెం ఎడ్యుకేషన్, నవంబర్ 23 - ప్రభాతవార్త:*
పదవ తరగతి విద్యార్థులను ప్రతీ ఒక్క టీచర్ దత్తత తీసుకోవాని జిల్లా విద్యాశాఖాధికారి వెంకటేశ్వరచారి అన్నారు. శనివారం భద్రాచలం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర చారి, ప్లానింగ్ కోఆర్డినేటర్ వి. సతీష్ కుమార్‌తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల ముఖ గుర్తింపు హాజరు ను ప్రతిరోజు నమోదు చేయాలని, విద్యార్థులందరికీ ఏపీఏఏఆర్ కార్డు జెనరేట్ చేయాలని తెలియజేశారు. పదవ తరగతి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి, పదవ తరగతి విద్యార్థులను ప్రతి ఒక్క టీచరు దత్తత తీసుకొని, ఆ లిస్ట్ ను వెంటనే జిల్లా కార్యాలయమునకు పంపించాలని ఆదేశించారు. ఈ సంవత్సరం 10వ తరగతి విద్యార్థులు 100 ఫలితాలు సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలియజేయడం జరిగింది.

### సేవాలాల్ సేన ప్రజా రగ్ జోళ్ యాత్ర కరపత్రాలు ఆవిష్కరణ



*లక్ష్మీదేవిపల్లి, నవంబర్ 23 - ప్రభాతవార్త:*
లక్ష్మీదేవిపల్లి మండలం కారుకొండ రామవరం హోళీ తండా గ్రామంలో సేవాలాల్ సేన మండల ప్రధాన కార్యదర్శి మాలోత రాజు నాయక్ అధ్యక్షతన ప్రజా రగ్ జోళ్ యాత్ర కరపత్రం ఆవిష్కరించడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బి ఆర్ఎస్ పార్టీ లక్ష్మీదేవి పల్లి మండల అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వర్లు గారి చేతుల మీదుగా ప్రజా రగ్ జోళ్ యాత్ర కరపత్రం ఆవిష్కరించడం జరిగింది.. ఈ కార్యక్రమానికి ఉద్దేశించి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మొదటి విడతగా నిర్వహించే ప్రజా రగ్ జోళ్ యాత్ర తొమ్మిది జిల్లాలలో చేపట్టడం జరిగింది టేకులపల్లి మండలం సేవాఘడ్ సేవాలాల్ మహారాజ్ మందిరం నుండి డిసెంబర్ 8వ తారీఖున మొదలుకానుంది. జిల్లాలో ఉన్న చుట్టుపక్కల తండాల నుండి ముఖ్యంగా టేకులపల్లి మండలం కొత్త తండా గ్రామం నుండి తండా బిడ్డలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రజా రగ్ జోళ్ యాత్ర ను విజయవంతం చేయవలసిందిగా కోర్యారు, మా పార్టీ పూర్తి సహకారాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆత్మ కమిటీ డైరెక్టర్‌షాద్రి వినోద్, మాజీ సర్పంచ్ కోరం చంద్రశేఖర్, తాడూరి రజాక్, రాజవరపు మురళి, సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్,సేవాలాల్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు భూక్యా రవి రాథోడ్, రాష్ట్ర కార్యదర్శి భూక్యా శ్రీను నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా వెంకటేష్ నాయక్,జిల్లా ప్రచార కార్యదర్శి జర్పల లాలు నాయక్, సునావత్ శ్రీకాంత్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## యస్ ఎఫ్ ఐ పూర్వ విద్యార్థుల సమ్మేళనం జయప్రదం చేయండి



*జూలూరుపాడు, నవంబర్ 23 - ప్రభాతవార్త:*
విద్యార్థి సమస్యల పరిష్కారం కోసం చదువుతూ పోరాడు చదువుకై పోరాడు అనే నినాదంతో స్వాతంత్ర్యం,ప్రజాస్వామ్యం,సోషలిజం సిద్ధాంతాల తో అవిశ్రాంతంగా పోరాడిన చారిత్రాత్మక విద్యార్థి సంఘం భారత విద్యార్థి ఫెడరేషన్ యస్ ఎఫ్ ఐ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం ఖమ్మం లో యస్సార్ గార్డెన్ లో ఉదయం తొమ్మిది గంటల నుంచి సాయంత్రం ఐదు వరకు జరుగుతుందని 1970 నుంచి విద్యార్థి ఉద్యమంలో పని చేసిన కార్యకర్తలు,నాయకులు అందరు పాల్గొని జయ ప్రదం చేయాలని మాజీ యస్ ఎఫ్ ఐ నాయకులు మోదుగు ఆదమ్ పిలుపు నిచ్చారు.శనివారం సిపిఎం పార్టీ కార్యాలయంలో అందుబాటులో ఉన్న పూర్వ విద్యార్థుల సమావేశం జరిగింది.ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమ కారులు,యస్ ఎఫ్ ఐ పూర్వ విద్యార్థి వేల్పుల నరసింహా రావు మాట్లాడుతూ యస్ ఎఫ్ ఐ విద్యార్థి ఉద్యమం స్ఫూర్తి మహత్తరమైనదని,చైతన్యాన్ని నింపిందని,ప్రశ్నించే తత్వాన్ని,పోరాట తత్వాన్ని నేర్పిందని అన్నారు.ఆనాటి విద్యార్థి ఉద్యమ ప్రభావంతో మండలంలో అనేక మంది ప్రజా నాయకులుగా రాష్ట్ర జాతీయ స్థాయిలో రాణిస్తున్నారని తెలిపారు.ఖమ్మం లో జరిగే విద్యార్థి సమ్మేళనాన్ని జయ ప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్య క్రమంలో యస్ ఎఫ్ ఐ పూర్వ విద్యార్థులు కృష్ణ ప్రసాద్ (కే పి),దేవరకొండ కిరణ్, వల్లమల్ల చందర్ రావు, గార్లపాటి పవన్ తది తరులు పాల్గొన్నారు.

## డీజీపీ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్న ఎస్సై



*జూలూరుపాడు, నవంబర్ 23 - ప్రభాతవార్త:*
తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డాక్టర్ జితేందర్ చేతుల మీదుగా ఈరోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు ఎస్సై రాణా ప్రతాప్ ప్రశంసా పత్రాన్ని, ప్రత్యేక రివార్డును అందుకున్నారు. సమాజానికి సవాల్ గా మారుతున్న మాదకద్రవ్యాల రవాణా, వినియోగం వంటి మత్తుపదార్థాల నియంత్రణకు ఎస్సై రాణా ప్రతాప్ తన వంతు బాధ్యతగా కృషి చేశారు. ఇందులో భాగంగానే గంజాయి పట్టివేత కేసులో నేరస్తులకు 20 ఏళ్ల జైలు శిక్ష పడే విధంగా ఆయన కేసును సమర్థవంతంగా విచారణ చేపట్టారు. ఈ సమర్థతను గుర్తించిన రాష్ట్ర పోలీస్ శాఖ ఉన్నతాధికారులు... ఈరోజు హైదరాబాద్ లక్డికాపూల్ లోని డీజీపీ కార్యాలయంలో జరిగిన ఓ ప్రత్యేక కార్యక్రమంలో ఎస్సై రాణా ప్రతాప్ ను ఉన్నతాధికారులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీజీపీ మహేష్ భగవత్ , స్టేట్ యాంటీ నార్కోటిక్ బ్యూరో సందీప్ శాండిల్య, ప్రాసిక్యూషన్ డైరెక్టర్ జయంతి పలువురు ఉన్నతాధికారులు ఉన్నారు.

## రాష్ట్ర డీజీపీ చేతుల మీదుగా రివార్డులను అందుకున్న జిల్లా అధికారులు



కొత్తగూడెం క్రైం, నవంబర్ 23 - (ప్రభాతవార్త):
గంజాయి అక్రమ రవాణా కేసుల్లో నేరస్తులకు శిక్ష పడేవిధంగా కృషి చేసిన అధికారులను రాష్ట్ర డీజీపీ జితేందర్ ప్రత్యేకంగా అభినందించారు.భద్రాచలం పోలీస్ స్టేషన్లో గంజాయి అక్రమ రవాణా కేసుల్లోని నిందితులకు శిక్ష పడే విధంగా కృషి చేసిన సీఐ నాగరాజు రెడ్డి,ఎస్సై శ్రీకాంత్, కోర్టు డ్యూటీ ఆఫీసర్ సుధీర్‌లకు శనివారం రాష్ట్ర డీజీపీ తమ కార్యాలయంలో రివార్డులను అందజేశారు. ఈ సందర్భంగా డిజిపి చేతుల మీదుగా అరువార్డులను అందుకున్న అధికారులను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు ఒక ప్రకటనలో వెల్లడించారు. 2023 సంవత్సరంలో ప్రభుత్వం నిషేధిత గంజాయిని అక్రమంగా రవాణా చేస్తూ పట్టుబడిన నిందితులకు త్వరితగతిన శిక్షలు పడేవిధంగా కృషి చేసిన అప్పటి ఇన్స్పెక్టర్ నాగరాజు రెడ్డి,ఎస్సై శ్రీకాంత్, కోర్టు డ్యూటీ ఆఫీసర్ సుధీర్‌లు ఈరోజు డీజీపీ కార్యాలయంలో రివార్డులను అందుకున్నారు. 480 కిలోల నిషేధిత గంజాయిని రవాణా చేస్తూ పట్టుబడిన ఇద్దరు ముద్దాయిలకు పది సంవత్సరాల కఠిన కారాగార శిక్ష మరియు ఒక్కొక్కరికి లక్ష రూపాయల జరిమానా, అదే విధంగా మరో కేసులో 484 కిలోల నిషేధిత గంజాయిని రవాణా చేస్తూ పట్టుబడిన ఇద్దరు ముద్దాయిలకు 12 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష మరియు ఒక్కొక్కరికి లక్ష రూపాయలు జరిమానా పడేవిధంగా కోర్టు వారికి సాక్ష్యాధారాలను సమర్పించి సమర్ధవంతంగా పనిచేసినందుకు గాను వీరి ప్రతిభను గుర్తించి ఇట్టి రివార్డులను అందజేయడం జరిగింది. వీరి ముగ్గురితో పాటు నేరస్తులకు శిక్ష పడేవిధంగా కృషి చేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ విజయకుమార్ గారిని కూడా జిల్లా ఎస్పీ గారు ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు.

## హోరాహోరీగా ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నమెంట్



రుద్రంపూర్, నవంబర్ 23 - (ప్రభాతవార్త):
రుద్రంపూర్ ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్ నందు సింగరేణి ఆల్ ప్రవేట్ సెక్యూరిటీ గార్డ్స్ ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. ఈ టోర్నమెంట్ నందు అన్ని ఏరియాలో ప్రవేట్ సెక్యూరిటీ గార్డ్స్ పాల్గొన్నారు, సింగరేణి సౌజన్యంతో గ్రౌండ్ ఇతర ఫెసిలిటీస్ ఇవ్వడం జరిగింది. దీని ఆర్గనైజేషన్ రవిచంద్ర,, ఈశ్వర్ సింగరేణి యాజమాన్యానికి యూనియన్ ప్రతినిధులకు దీనికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.శ్రీరాంపూర్ ఏరియా రన్నారుగా, కార్పొరేట్ ఏరియావిన్నారుగా నిలవడం జరిగింది . ముఖ్య అతిథులుగా ఏఐటి యుసి అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ గట్టయ్య ఐ ఎన్ టి యు సి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, పాల్గొని క్రీడాకారులను ఆర్గనైజర్స్ ని అభినందిస్తూ ప్రతి సంవత్సరం ఇదే విధంగా నిర్వహించాలని సంపూర్ణ ఆరోగ్యవంతులుగా నిలవాలని, సింగరేణిలో మంచి గుర్తింపు తెచ్చుకోవాలని తెలపడం జరిగింది. రెవెన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారిఙ్జాపికలను రజాక్ రన్నర్ ,విన్నర్స్ సెక్యూరిటీ క్రీడాకారులకు కు అందజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో నాయకులు, క్రీడాకారులు మోహన్ రెడ్డి, రాంబాబు , సంపత్ కుమార్ , భాష,శాంతమూర్తి ,ఈశ్వర్, రవిచంద్ర, ఈశ్వర్, అర్జున్, అన్ని ఏరియాల క్రీడాకారులు పాల్గొన్నారు.

## మాల్యాకు నివాళులర్పించిన మండల నాయకులు

కారేపల్లి, నవంబర్ 23 (ప్రభాతవార్త
వైరా శాసనసభ్యుడు మాలోతు రామదాసు నాయక్ సోదరుడు మాలోత్ మాల్యాకు మండల కాంగ్రెస్ నాయకులు నివాళులర్పించారు. శుక్రవారంహేమచంద్రపురంలోని మాల్యానివాసంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో కాంగ్రెస్ నాయకులు బానోతు రామ్మూర్తి, దుగ్గినేని శ్రీనివాసరావు, నర్సింగ్ శ్రీనివాసరావు, అడపా పుల్లారావు తదితరులు ఉన్నారు.




పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చంద్రుగొండ

## రిటైర్ అయిన సింగరేణి కార్మికులకు 18.27 కోట్ల రూపాయల దీపావళి బోనస్

- ఈనెల 27న కార్మికుల ఖాతాల్లో జమ కానున్న బోనస్
- సీఎండీ ఎన్.బలరామ్ వెల్లడి



కొత్తగూడెం, నవంబర్ 23 - (ప్రభాతవార్త):
సింగరేణి సంస్థలో 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ 1, 2024 నుంచి అక్టోబరు 24, 2024 మధ్యలో పనిచేసి రిటైర్ అయిన కార్మికులకు సంబంధించిన పర్ఫార్మెన్స్ లింక్ రివార్డు స్కీమ్( దీపావళి బోనస్) సొమ్మును విడుదల చేస్తున్నామని, ఈనెల 27వ తేదీన వారి ఖాతాల్లో బోనస్ సొమ్ము జమ అవుతుందని సింగరేణి సీఎండీ ఎన్ బలరామ్ శనివారం నాడు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రిటైర్ అయిన 2,754 మంది కార్మికులకు దీపావళి బోనస్ కింద ఒక్కొక్కరికి గరిష్ఠంగా 93, 750 రూపాయలు చొప్పున మొత్తం 18 కోట్ల 27 లక్షల రూపాయలను విడుదల చేసినట్లు తెలిపారు. ఈ నెల 27న రిటైర్డు కార్మికుల ఖాతాల్లో జమ చేయడానికి తగు ఏర్పాట్లు చేయాలని ఆయన ఆర్థిక , సిబ్బంది వ్యవహారాల శాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు.

## ఆశ్రమ ప్రభుత్వ పాఠశాలలో మొక్కను నాటిన విశ్వామిత్ర చౌహాన్



మంచుపల్లి, నవంబర్ 23 - (ప్రభాతవార్త):
పర్యావరణ పరిరక్షణ కొరకు తనవంతు బాధ్యతగా గత రెండు సంవత్సరాలుగా ప్రతిరోజు మొక్కలు నాటుతున్న విశ్వామిత్ర చౌహాన్ పాల్వంచ లో గల గిరిజన సంక్షేమ ఆశ్రమ ప్రభుత్వ పాఠశాల ఆవరణంలో శనివారం పాఠశాల హెడ్ మాస్టర్ భద్రు తో కలిసి మొక్కను నాటారు ఈ సందర్భంగా హెడ్ మాస్టర్ భద్రు మాట్లాడుతూ చిన్నతనంలోనే మొక్కలు నాటడం పర్యావరణ పరిరక్షణ కొరకు పాటుపడడం నిజంగా అభినందించదగ్గ విషయమని తమ విద్యార్థులతో కూడా విశ్వామిత్ర చౌహాన్ ను ఆదర్శంగా తీసుకొని తమ పుట్టినరోజు నాడు మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న విద్యార్థి శేషు పుట్టినరోజు కూడా ఇదేరోజు ఉండడంతో పుట్టినరోజు సందర్భంగా మొక్కను నాటుతూ శేషుకు శుభాకాంక్షలు తెలిపారు విశ్వామిత్ర చౌహాన్ ను ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆశీర్వదించారు మొక్కలు నాటిన వారిలో ఉపాధ్యాయులు సుమిత్ర, నందా, బావుసింగ్, లక్ష్మణ్, సితారాములు విద్యార్థులు పాల్గొన్నారు

## రేపు కమ్మ సేవా సమితి కార్తీక వన సమారాధన మహోత్సవం

లక్ష్మీదేవిపల్లి, నవంబర్ 23 - (ప్రభాతవార్త):
ఈ నెల 25వ తేదీ సోమవారం నాడు మండలంలోని సెంట్రల్ పార్కు ప్రాంగణంలో కమ్మం సేవా సమితి ఆధ్వర్యంలో కార్తీక వన సమారాధన అధ్యక్షుడు బిక్కసాని నాగేశ్వరరావు తెలిపారు. శనివారం సెంట్రల్ పార్కులో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ వివరాలు వెల్లడించారు. ఈ వన సమారాధన మహోత్సవానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావులు హాజరవుతారని తెలిపారు. సోమవారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతుందన్నారు. జిల్లాలోని ముఖ్య నేతలు హాజరవుతారని తెలిపారు.

# పాత పాల్వంచ ఎస్సీ కాలనీ వాసుల ఆందోళన

- మున్సిపల్ డంపింగ్ వాహనాల అడ్డగింత
- నిలిచిపోయిన స్వచ్ఛ ఆటోలు



పాల్వంచ టౌన్, - (ప్రభాతవార్త):
పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని పాత పాల్వంచలో సుమారు నాలుగు దశాబ్దాల నుండి ఎస్సీ( మాదిగ ) సామాజిక వర్గం ముర్రెడు వాగును ఆనుకొని స్మశాన వాటిక పేరుతో కార్యకలాపాలు చేపడుతుంది. ఇటీవల కాలంలో మున్సిపల్ యంత్రాంగం స్మశాన వాటిక ప్రాంతాన్ని డంపింగ్ యార్డ్ కు కేటాయించింది. శనివారం వ్యర్థాలతో కూడిన వాహనాలు స్మశాన వాటిక ప్రాంతానికి రావడాన్ని పాత పాల్వంచ ఎస్సీ( మాదిగ) ప్రజలు పెద్ద ఎత్తున అడ్డుకున్నారు. పాత పాల్వంచ బంగారు జాల రహదారిపై టెంటు వేసి, మూకుమ్మడి ఆందోళనకు దిగారు. కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ స్పష్టమైన హామీ ఇచ్చేంత వరకు ఆందోళన విరమించేదిలేదని పట్టుపట్టారు. ఈ స్మశానవాటిక చుట్టూ ఫెన్సింగ్ నిర్మించి అభివృద్ధి చేయాలని కాలనీ వాసులు అధికారులు,ప్రజాప్రతినిధులు కు అనేక మార్లు మొరపెట్టుకున్నారు.అయినా ఎటువంటి అభివృద్ధి చేయలేదు. అయినప్పటికి ఆ స్మశానవాటికలోనే



చావు, కర్మ కార్యక్రమాలు చేస్తున్నారు. మున్సిపాలిటీ వాళ్ళు ఆ స్మశానవాటిక లో చెత్త పోయడం తో స్థానికులు ఆందోళన బాటపట్టారు. మాజీ శాసనసభ్యులు వనమా పాత పాల్వంచ వార్డు మెంబర్గా ఉన్ననాటి నుండి ఎస్సీ స్మశాన వాటిక తనకు తెలుసని.. రెండు సంవత్సరాల క్రితం ఈ స్మశాన వాటికకు రూ కోటి నిధులు కేటాయించినట్లు మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు తెలిపారు. ఆందోళనకారులను ఉద్దేశించి మాట్లాడారు. అక్కడే ఉన్న మున్సిపల్ ఎన్విరాణిమెంటల్ ఇంజనీర్ ఫరీద్, పారిశుద్ధ్య అధికారి లక్ష్మణ్ లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. చరవాణిలో కమిషనర్ తో మాట్లాడారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు స్మశాన వాటికకు కేటాయించిన నిధులు ఏమయ్యాయని ప్రశ్నించారు. అధికారంలో లేకపోతే నిధులను పక్కదారి పట్టిస్తారా అంటూ నిలదీశారు. బాధితులు రోడ్డు ఎక్కకముందే సమస్య పరిష్కరించాలని కమిషనర్ కు సూచించారు. రహదారితోపాటు స్మశాన వాటిక నిర్మాణానికి సత్వర చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.ఆందోళన నేపథ్యంలో పట్టణ ఎస్ఐ సుమన్ నేతృత్వంలో పోలీసులు సంఘటన ప్రాంతానికి చేరుకున్నారు. సమస్య సామరస్యంగా పరిష్కరించుకోవాలని కోరారు. అధికారులు వచ్చి, సమస్య పరిష్కరించేంతవరకు ఆందోళన విరమించేది లేదని ఆందోళన విరమించేది లేదని మహిళలు, గ్రామ ప్రజలు, యువత భీష్మించుకు కూర్చున్నారు. చావైనా.. రేవైనా ఇక్కడే తేల్చుకుంటామని స్పష్టం చేశారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

# ప్రాణాల మీదకు తెస్తున్న మెడికల్ మాఫియా

**కనీస విద్యా అర్హత లేని వాళ్ళు మెడికల్ షాపుల నిర్వహణ. ఒక మందుకు బదులు మరో మందు ఇస్తున్న దుస్థితి. డ్రగ్ ఇన్స్పెక్టర్ల పర్యవేక్షణ లోపం.**

ముదిగొండ ప్రభాతవార్త

ముదిగొండ మండలంలో మెడికల్ షాపుల నిర్వహణ ఇష్టారాజ్యంగా సాగుతుంది. లైసెన్సులు ఒకరి పేరు మీద తీసుకొని నిర్వహణ మాత్రం కనీస విద్యార్హత లేని వారు నిర్వహిస్తున్నారు. డాక్టర్ ప్రిస్క్రిప్షన్ తో మందులు కోసం వెళ్లగా ప్రిస్క్రిప్షన్ లో ఒక మందు ఉంటే మరో మందు ఇచ్చిన సంఘటన శనివారం రోజున మండల కేంద్రంలో చోటుచేసుకుంది. డాక్టర్ రాసింది ఒక డోస్ అయితే ఆ డోస్కు మించి మందులు ఇచ్చారు. ఆ మందులు పట్టుకొని డాక్టర్ని సంప్రదించగా నేను రాసిన మందులు చిన్నపిల్లలవి మీరు తెచ్చిన మందులు పెద్దవారివి వీటిలో తక్కువ మోతాదులో ఔషధాలు ఉంటాయి. మెడికల్ షాప్ నిర్వాహకులు ఇచ్చిన మందులు ఎక్కువ మోతాదులో ఔషధాలు ఉండటం వలన చిన్న పిల్లలకు దుష్పలితాలు ఎక్కువగా ఉంటాయి వీటి వలన చిన్న పిల్లలు ఒక్కో సారి మందు వికటించి మరణించవచ్చు. అని డాక్టర్



చెప్పడంతో బాధితుడు మెడికల్ షాప్ నిర్వాహకుల దగ్గరకు వెళ్లి గట్టిగా నిలదీశాడు. నేను డాక్టర్ కి చూపించకుండా ఈ మందులు మా పిల్లవాడికి వాడితే పరిస్థితి ఏంటని ప్రశ్నించాడు??. అంతే మెడికల్ షాప్ నిర్వాహకుడు మా పిల్లవాడికి వీటి గురించి తెలియక ఇచ్చాడు మార్చి ఇస్తానని చెప్పటంతో బాధితుడు ఒక్కసారిగా సహనం కోల్పోయాడు. ఇవి మనుషుల మందులు అనుకుంటున్నారా లేక పశువుల మందులు అనుకుంటున్నారా! మందులు పేర్లు తెలియని వారిని మెడికల్ షాపులలో ఎలా ఉంచుతున్నారని ప్రశ్నించాడు. ఇదంతా ఇలా ఉండగా లైసెన్స్ ఎవరు పేరుమీద ఉందని చూస్తే మెడికల్ షాప్ నిర్వహించే ఆయన కు కనీస విద్యార్హత లేకుండా తనకు తెలిసిన వారి పేరు మీద లైసెన్స్ తీసుకొని మెడికల్ షాపును నిర్వహిస్తున్నట్లు అసలు నిజం బయటికి వచ్చింది. ఇదే విషయంపై బాధితుడు సంబంధిత ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేయనున్నారు. ఇలాంటి సంఘటనలే ముదిగొండ మండలంలో రోజుకు రెండు మూడు చోటు చేసుకుంటున్నాయని మండల ప్రజలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. వీటన్నిటికీ కారణం ఔషధ అధికారులు తనిఖీలు నిర్వహించకపోవడం ఆవుదారులకు అలవాటు పడటం వల్లనే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయి. ఔషధాలు ఎక్కువ మోతాదులో ఇవ్వడం వలన అవి వికటించి మరణించిన సంఘటనలు కూడా లేకపోలేదు. అనారోగ్యం వలన మెడికల్ షాప్ కి వెళ్లి మందులు తీసుకుంటుంటే ఆ అనారోగ్యం తగ్గకపోగా ప్రాణాలను తీసేటట్టు మెడికల్ మాఫియా తయారయింది. లైసెన్సులు ఇచ్చేటప్పుడు డ్రగ్ ఇన్స్పెక్టర్ కి ఇదంతా తెలిసిన లైసెన్సులు ఎలా ఇస్తున్నారని ప్రజలు మండిపడు. ప్రజల ప్రాణాలతో చెలగాటం మంచిది కాదని ఔషధ అధికారులను మండల ప్రజలు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా ఔషధ అధికారులు విచ్చలవిడిగా ఉన్న మెడికల్ షాపుల పై తనిఖీలు నిర్వహించి కనీస విద్యా అర్హత లేకుండా మెడికల్ షాపులు నిర్వహించే వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## మాలల సింహగర్జన బహిరంగ సభ సన్నాహక సమావేశం

బోనకల్, ప్రభాతవార్త,

డిసెంబర్ 1న జరిగే మాలల సింహగర్జన సభ కోసం బోనకల్ మండల కేంద్రంలో గల సాయిబాబా కళ్యాణ మండపం నందు రేపు ఉదయం 11 గంటలకు మాల మహానాడు మండల సన్నాక సమావేశం ఏర్పాటు చేసినట్లు మాల మహానాడు మండల కన్వీనర్ బందెల ముత్తయ్య తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధమని ఇది రాజ్యాంగ స్పూర్తికే ప్రమాదానికి దారితీస్తుందని వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి లో భాగంగా మాలలందరూ ఐక్యంగా పోరాడి డిసెంబర్ 1న హైదరాబాదులో తలపెట్టిన మాలల సింహగర్జన బహిరంగ సభను జయప్రదం చేయుటకు మండల పరిధిలో ఉన్నటువంటి ప్రతి ఒక్క మాల కుటుంబీకులు సన్నద్ధం చేయుటకు ఈ సన్నాక సమావేశానికి హాజరుకావాలని ఈ సందర్భంగా తెలిపారు

## ఘనంగా కాంగ్రెస్ విజయోత్సవ సంబరాలు



ఎర్రుపాలెం, నవంబర్ 23, ప్రభాతవార్త:

వయనాడ్‌లో ప్రియాంక గాంధీ అత్యధిక మెజార్టీతో గెలవడంతోపాటు జార్ఖండ్ రాష్ట్రంలో ఇండియా కూటమి విజయం సాధించటం పట్ల శనివారం కాంగ్రెస్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఎర్రుపాలెంలో బాణాసంచా కాల్చి విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ జార్ఖండ్‌లో తెలంగాణ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఎన్నికల ఇన్‌చార్జ్‌గా ఉండి కూటమి గెలుపుకు కృషిచేశారన్నారు. జార్ఖండ్‌లో ఇండియా కూటమి గెలుపుతో బీజేపీపై ప్రజల్లో ఎంత వ్యతిరేకత ఉందో అర్థమవుతుందన్నారు. వయనాడ్‌లో ప్రియాంక గాంధీని ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు శీలం ప్రతాపరెడ్డి, మండల ఉపాధ్యక్షులు శీలం శ్రీనివాసరెడ్డి, బండారు నర్సింహారావు, మాజీ ట్రస్ట్‌బోర్డు చైర్మన్ అయిలూరి వెంకటేశ్వర్‌రెడ్డి, సీనియర్ నాయకుడు అనుమోలు వెంకటకృష్ణారావు, నాయకులు మల్లెల లక్ష్మణ్‌రావు, షేక్.జానీబాషా, కడియం శ్రీనివాసరావు, కంచర్ల వెంకట నర్సయ్య, గూడేటి బాబూరావు, దేవరకొండ రాజీవ్‌గాంధీ, షేక్.ఇస్మాయిల్, దేవరకొండ శ్రీనివాసరావు, నండ్రు జనార్ధన్, దేవరకొండ వెంకటరత్నం, మెట్టు కృష్ణ, బుర్రా నారాయణ, సూరంశెట్టి రాజేష్, దేవరకొండ ఏడుకొండలు, వేమిరెడ్డి రామిరెడ్డి, దేవరకొండ అనిల్‌కుమార్, దేవరకొండ ప్రభాకర్, వేమిరెడ్డి వెంకటరెడ్డి, రేఖా నాగరాజు, నల్లమోతు ప్రభాకర్ పాల్గొన్నారు.

## ..కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన వ్యవసాయ అధికారి వేణు యాదవ్



ముదిగొండ ప్రభాతవార్త నవంబర్ 23.

శనివారం ముదిగొండ మండలంలోని మేడేపల్లి, కట్టకూరు, ఎడవల్లి తదితర గ్రామాల్లో వరి కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించిన మండల వ్యవసాయ అధికారి టి.వేణు యాదవ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధాన్యం తగు నాణ్యత,తేమశాతం మరియు ఇతర వ్యర్థాలను తీసివేసి శుభ్రమైన వరి ధాన్యమును కొనుగోలు కేంద్రానికి తీసుకురావలసిందిగా రైతులకు వివరించారు. అలాగే గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వారి వెంట వ్యవసాయ విస్తరణ అధికారులు మోనిక, రఘు తదితరులు ఉన్నారు.

## నిరంతర పోరాటమే సమస్యల పరిష్కారం

కారేపల్లి,నవంబర్ 23 ప్రభాతవార్త

ఆదివాసీలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించబడాలంటే నిరంతర పోరాటమే మార్గమని ఆదివాసీ జిల్లా నాయకులు కల్తి రాంప్రసాద్ అన్నారు తుడుందెబ్బ మహా సభలను జయప్రదం చేయాలని ఆదివాసీ అనుబంధ సంఘాలు సంబంధించిన కరపత్రమును తుడుం దెబ్బ ఆదివాసి నాయకులు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా నాయకులు కల్తి రాంప్రసాద్ మాట్లాడుతూ...ఈనెల 30వ తారీఖున భద్రాద్రి జిల్లా కేంద్రంలో జరిగే ఈ మహాసభలకు తుడుందెబ్బ జిల్లా కమిటీలు,డివిజన్,మండల కమిటీలతో పాటు తుడుం దెబ్బ అనుబంధ సంఘాలైన ఆదివాసీ విద్యార్థి,మహిళా,నిరుద్యోగ,రైతు,యువజన సంఘాలు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఆదివాసి హక్కులకై నిరంతరం పోరాడితేనే సమస్యలు పరిష్కృతమవుతాయని గుర్తు చేశారు.అదే రోజున ఖమ్మం జిల్లాల నూతన కమిటీలను ఎన్నుకోవడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమాల్లో పూనెం శివరాం,ఈసాల రాంబాబు,ఈసం భాస్కర్,ఎదలపల్లి శ్రీను,ఈసాల వెంకన్న,కల్తీ సురేష్ ,పోదెం నాగేశ్వరరావు,గలిగ జయమ్మ,తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటాం


ముదిగొండ ప్రభాతవార్త 23



అక్రమంగా ఇసుక రవాణా చేపడితే చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకుంటామని ముదిగొండ పోలీస్ సీఐ వీ. మురళీ , అన్నారు. శనివారం రోజున ముదిగొండ మండలంలోని పెద్దమండవ మరియు గంధసిరి గ్రామాల వెంబడినుండి ప్రవహించే మున్నేరు నదిలో నుండి పెద్దమండవ మరియు గంధసిరి గ్రామాలకు చెందిన (17) ఇసుక రవాణా అక్రమంగా ట్రాక్టర్లలో తరలించి వ్యాపారం చేస్తున్న వారిని, అక్రమంగా రవాణా చేసే ఇసుక ట్రాక్టర్ డ్రైవర్లను మరియు ఇసుకను అక్రమంగా ట్రాక్టర్ లలో లోడ్ చేసే వారిని అదుపులోకి తీసుకుని ముదిగొండ మండల తహసీల్దార్ ముందు బైండోవర్ చేసి ఒక్కరి వద్దనుండి రెండు లక్షల రూపాయల బాండ్ ను తీసుకున్నారు. వీరు మరల నిబంధనలకు విరుద్ధంగా ఇసుకను అక్రమరవాణా చేస్తే వీరికి రెండు లక్షల రూపాయలు జరిమానా విధించటమే కాకుండా క్రిమినల్ కేసులుతో పాటు పిడీ యాక్ట్ నమోదు చేయటం జరుగుతుందని అన్నారు. ఇసుక అక్రమ రవాణా చేయుటకు వీలులేకుండా మున్నేరు నదికి గంధసిరి మరియు పెదమండవ గ్రామాల సమీపంలో రిదిటీ తో కందకం తవ్వించటం జరిగిందని. ఇక నుండి ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా ముదిగొండ మండలంలో ఇసుక అక్రమ రవాణా చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని ముదిగొండ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్, మురళీ ఇసుక అక్రమ రవాణా దారులను హెచ్చరించినారు.

## ఘనంగా పాఠశాల విద్యార్థుల వనసమారాధన

ఎర్రుపాలెం, నవంబర్ 23, ప్రభాతవార్త:



రేమిడిచర్ల జడ్పీ ఉన్నత, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల విద్యార్థులు కార్తీక మాస వన సమారాధన మహోత్సవాన్ని శనివారం ఘనంగా జరుపుకున్నారు జమమలాపురంలోని ఓ మామిడితోటలో ఈ వనసమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సహపంక్తి భోజనాలు చేశారు. అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియా పట్ల పిల్లలు అప్రమత్తంగా ఉండాలి

**తల్లిదండ్రులు బాధ్యత గా వ్యవహరించాలి**

**న్యూఇరా విద్య సంస్థల చైర్మన్ రమణారావు, డైరక్టర్ భూమేశ్వరరావు**



**ఖమ్మం విద్యా విభాగం, ప్రభాతవార్త:**
న్యూఇరా విద్యాసంస్థల ఆద్వర్యంలో భక్తరామదాసు కళాక్షేత్రంలో విద్యార్థుల తల్లిదండ్రులకు, విద్యార్థులకు విడివిగా పిల్లలపై సోషల్ మీడియా ప్రభావాలు, దుష్పలితాలు, నివారణోపాయాలు అనే అంశం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల చైర్మన్ ఐ.వి.రమణారావు, డైరక్టర్ డా++పి. భూమేశ్వరరావు విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని, వ్యయ ప్రయాసలను లెక్కచేయకుండా ఎలాగైనా విద్యార్థుల లో మంచి, చెడులను ఆలోచించే విచక్షణ జ్ఞానాన్ని పెంపొందింప జేసే ప్రయత్నంలో భాగంగా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోషల్ మీడియా అనేది రెండు వైపుల పదునన్న కత్తి వంటింది అని, నేటి ఆధునిక సమాజం అన్ని రకాల భావాలను సామాజిక మాధ్యమాలతోనే ఎక్కువ సమయం గడుపుతున్నారని, వారి ఆలోచనలు, భావాలు, ఉద్వేగాలు, బంధాలపై ప్రభావం చూపుతోందని, ఈ ఉపద్రవం నుండి బయటకు రావడానికి మార్గాన్వేషణ లో భాగంగా ఈ కార్యక్రమం అని అన్నారు. ఈ రోజు మనమందరం ఇక్కడ కలుసుకుంది కేవలం సమస్య గురించి చర్చించు కోటానికో, ఒకరినొకరు నిందించుకోవడానికో కాదని, పరిష్కారం గురించి అన్వేషించడానికి అని అన్నారు. అందులో భాగంగా ఈ అంశం పై అవగాహన కలిగించడానికి ప్రముఖ సినీనటులు, వ్యక్తిత్వ వికాస నిపుణులు శ్రీ కె.వి. ప్రదీప్ గారు ముఖ్య అతిధిగా విచ్చేసి స్ఫూర్తిదాయకమైన ప్రసగం ద్వారా అందరినీ ఆలోచించే విధంగా ప్రసంగించారు. ఈ కార్యక్రమాన్ని రెండు విడుతలుగా నిర్వహించారు. తల్లిదండ్రులతో సమస్యలు అధిగమించడం ఎలా అనే కోణం లో పలు ఉదాహరణలతో అవగాహన కల్పించగా విద్యార్థులు సోషల్ మీడియాని పరిమితంగా ఉపయోగించక పోతే తలిగే అనర్థాలను వివరించారు. వయస్సుతో సంబంధం లేకుండా ఎవరి చేతిలో చూసిన సెల్ ఫోన్ ఉటోందని నలుగురు ఒక చోట కూర్చున్నా అందరూ సోషల్ మీడియా వ్యసనం మానసిక ఆరోగ్యాన్ని దెబ్బ తీస్తోందని తెలిపారు. తల్లిదండ్రులు ప్రతి రోజు వారి పిల్లలతో సమయం కేటాయించి, స్నేహపూర్వకంగా వ్యవహరించి మంచి, చెడుల పై అవగాహన కల్పించాలని కోరారు.

# మంత్రి సమీక్షా సమావేశంలో డీసీసీ అధ్యక్షుడు ఎక్కడ ..?

**-మంత్రి పర్యటనలో పూర్తి స్థాయిలో హాజరు కాని కాంగ్రెస్ క్యాడర్**

**-హాజరుకాకపోవడంతో వెనుక మర్మమేమిటి ..?**

**-ఇదే సంస్కృతి కొనసాగితే పార్టీ మనుగడమే ముప్పు**

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**
భద్రాచలం పట్టణంలో శనివారం రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విస్తృతంగా పర్యటించారు. ఈ పర్యటనలో ఎంపీ బలరాంనాయక్, ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణలు హాజరయ్యారు. ఇక్కడి వరకు బాగానే రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ కార్పొరేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు పొదెం వీరయ్య గైర్హాజరు అయ్యారు. దీంతో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ప్రజానీకం విస్మయానికి గురయ్యారు. పొదెం వీరయ్యనే లేనప్పుడు మాకెందుకు అనుకున్నారే ఏమో పార్టీలోని కొందరు ముఖ్య నాయకులు సైతం పొంగులేటి పర్యటనకు దూరంగానే ఉన్నారు. భద్రాచలం నియోజకవర్గంలో టీపీసీసీ సభ్యులు, పార్టీలోని ఎస్సీ,ఎస్టీ,బీసీ సెల్, పలువురు జిల్లా స్థాయి యూత్ నాయకులు ఉండగా ... వారిలో దాదాపు 70 శాతం మంది నాయకులు గైర్హాజరు అయ్యారంటే ఆశ్చర్యం కలుగకమానదు. దీంతో కాంగ్రెస్ పార్టీలో అసలు ఏం జరుగుతుంది...? ఏం జరుగబోతుందన్న అని కార్యకర్తలు, ప్రజానీకం సందిగ్ధంలో పడ్డారు. ఇదిలానే కొనసాగుతుందా ... సర్దుమణుగుతుందా అని సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేకపోయినప్పటికి ఎన్నో కష్టనష్టాలు, ఎన్నో ఒడిదుడుకులు పడ్డ పొదెం వీరయ్య సాక్షాత్తు రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటనకే రాలేదంటే మతలబు ఏమై ఉంటుందని ఒకరికొకరు చెవులు కొరుకున్నారు. ఇదే సంస్కృతి స్థానిక సంస్థల ఎన్నికల్లో కొనసాగితే పార్టీపై మరింత ప్రభావం పడే అవకాశం ఉందని పలువురు అభిప్రాయ పడుతున్నారు.

**-నాకు మంత్రి పొంగులేటి నుంచి ఎటువంటి సమాచారం అందలేదు**

**-రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య**

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటనకు స్థానిక మాజీ ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షుడు, రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య పాల్గొనకపోవడంతో తీవ్ర చర్చనీయాంశమైన తరుణంలో "ప్రభాతవార్త" పొదెం వీరయ్యను చరవాణి ద్వారా సంప్రదించగా ..

తనకు రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నుంచి పర్యటనకు సంబంధించి ఎటువంటి సమాచారం అందలేదని బదులిచ్చారు. మంత్రి పర్యటన నేపథ్యంలో స్థానిక శ్రేణులు తనను ఆహ్వాన ఏర్పాట్ల నిమిత్తం సంప్రదించగా విషయం తెలిపానని, కానీ మంత్రి పర్యటనలో పాల్గొనే నిర్ణయాన్ని వారికే వదిలేశానని, వారికి ఎటువంటి ఆదేశాలు ఇవ్వలేదని తెలియజేశారు.

# నేడు కమ్మ సంఘం ఆధ్వర్యంలో కార్తీకమాస వనభోజనాలు

**-కమ్మ కులస్తులకు ఆహ్వానం పలికిన అడుసుమిల్లి జగదీష్**

**-ప్రత్యేకాహ్వానితులుగా ఎమ్మెల్యే డా.తెల్లం, అటవీ అభివృద్ధి శాఖ చైర్మన్ పొదెం**




**భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :**
భద్రాచలం పట్టణంలోని శ్రీసీతారామ కమ్మవారి సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 11 గంటలకు స్థానిక సంఘం భవనంలో కార్తీక మాస కమ్మవారి వనభోజనాలు మహోత్సవం కార్యక్రమం నిర్వహించనున్నట్లు సమితి భద్రాచలం అధ్యక్షుడు అడుసుమిల్లి జగదీష్ ఒక ప్రకటనలో తెలియజేశారు. కార్యక్రమానికి రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య, భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావులు ముఖ్య అతిథులుగా పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జగదీష్ మాట్లాడుతూ .. గత 14వ సంవత్సరాలుగా ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆధ్యాత్మికతతో కూడిన కార్తీకమాస వనభోజన మహోత్సవానికి డివిజన్ వ్యాప్తంగా ఉన్న కమ్మ సామాజిక వర్గానికి చెందిన వారందరూ తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు. ప్రతి సంవత్సరం 3వేల నుంచి 4వేల మధ్యలో ఆత్మీయులందరూ పాల్గొంటున్నారని, ఈ సంవత్సరం కూడా అధిక సంఖ్యలో పాల్గొని సంఘం యొక్క ప్రతిష్టతను ఇమడింపజేయాలని కోరారు. ఈ ఆత్మీయ కలయికలో కమ్మ కులస్తుల పూర్వీకులు, గత కమ్యూనిటీకు సంబంధించిన వ్యక్తులు చేసిన సేవలను స్మరించుకోవడం జరుగుతుందని అన్నారు. ఇటువంటి కార్యక్రమాలతో రాబోయే తరాలకు బంధుత్వం విలువ, అనుబంధం, ఆప్యాయతలు, ప్రేమానురాగాలు, ఒకరికొకరిపై గౌరవం, స్నేహబంధం ఏర్పడతాయని అన్నారు. అదేవిధంగా కొత్త పరిచయాలు ఏర్పడతాయని, పాత పరిచయాలు బలపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలను సైతం అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. కావున ఈ ఆత్మీయ కలయికలో కమ్మ కులస్తులందరూ పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

# సర్వజ్ఞ పాఠశాలలో ఉచిత కంటి పరీక్ష




**ఖమ్మం విద్యావిభాగం, ప్రభాతవార్త:**
నగరంలోని వీడియోస్ కాలనీలో గల సర్వజ్ఞ పాఠశాలలో శనివారం శరత్‌మాక్స్ విజన్ బృందం ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత కంటి పరీక్ష శిభిరం నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్ ఆర్వి నాగేంద్రకుమార్ ఈ శిభిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేంద్రియానం నయనం ప్రధానం అని మనిషి శరీరంలో కళ్లు చాలా ముఖ్యభాగమని కంటి ఆరోగ్యం గురించి కంటి రక్షణ గురించి కంటికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. అలాగే కంటి సమస్యలు వాటి నివారణపై వైద్యుల సలహాలు సూచనలు తెలియజేసేందుకు ప్రతి ఏటా కంటి పరీక్ష శిభిరాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. కళ్లు ఆరోగ్యంగా ఉండాలంటే తాజా ఆకుకూరలు, విటమిన్‌ఎ,పాలు ఆహారంలో ఎక్కువగా తీసుకోవాలని అన్నారు. మొబైల్, ల్యాప్‌టాప్స్,కంప్యూటర్లు, అధికంగా వినియోగించవద్దని అన్నారు. బాల్యం నుంచే దృష్టి లోపం సరిదిద్దడం వల్ల బాలల భవిష్యత్తు బాగుంటుందని ఈ శిభిరం నందు విద్యార్థిని, విద్యార్థులకు కంటి విజన్ స్క్రీన్, కంటి పరీక్ష నిర్వహించారు. విద్యార్థిని, విద్యార్థులతో పాటు వాళ్ల తల్లిదండ్రులు కూడా తమ కళ్ళని పరీక్ష చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ఆర్వి నాగేంద్రకుమార్, నీలిమ, స్కూల్ ప్రిన్సిపల్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఈ నెల 25న సంఘం శరణంగచ్ఛామీ కళారూపం

**మణుగూరు ఏరియా డీజీఎం(పర్సనల్) రమేష్**

**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్23 :**



ఈ నెల 25న సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీకాలనీ కమ్యూనిటీహాలు నందు అంబేద్కర్ జీవితం, ఆశయం, లక్ష్యాలపై హైదరాబాద్ అభ్యుదయా ఆర్ట్స్ ఆకాడమీ కళాబృందం ఆధ్వర్యంలో సంఘం శరణంగచ్ఛామీ నాటకప్రదర్శన నిర్వహించనున్నట్లు ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్ తెలిపారు. ఆయన శనివారం విలేకరులతో మాట్లాడారు. మణుగూరు ఏరియా సింగరేణి ఉద్యోగులు, వారి కుటుంబసభ్యులు, పట్టణ ప్రజలు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ నెల 25 సాయంత్రం 7గంటల నుంచిసంఘం శరణం గచ్ఛామీ నాటకం కళాకారులచే ప్రదర్శింపబడుతుందని ఆయన తెలిపారు.

# పేదప్రజలకు అండ ఎర్రజెండా

**సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యాచారి**

**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్23 :**
పేదప్రజలకు అండగా ఎర్రజెండా నిలుస్తుందని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యాచారి అన్నారు. ఆయన శనివారం మణుగూరు మండలం కమలాపురం గ్రామంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రతిగ్రామంలో సీపీఐ శతజయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి జంగం మోహన్‌రావు, పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్, కార్యవర్గ సభ్యులు కనితి సత్యనారాయణ, వరలక్ష్మి, నరసింహా, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



# యువ శక్తి అబేద్యం



కవితా సంకలనం పుస్తకావిష్కరణ

ఖమ్మం విద్యా విభాగం నవంబర్ 23, ప్రభాతవార్త

ప్రియదర్శిని మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం "మహార్ణవ ఘోష" (కవితా సంకలనం) పుస్తకావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. కవి,రచయిత,ప్రియదర్శిని మహిళా ఇంజనీరింగ్ కళాశాల అకడమిక్ డైరక్టర్ అట్లూరి. వెంకటరమణ రచించిన "మహార్ణవ ఘోష "కవితా సంకలనం పుస్తకాన్ని విద్యార్థినులు ఆవిష్కరించారు. గురువుపై తమకున్న అపార అభిమానం,గౌరవాన్ని శిష్యబృందాలు చాటుకున్నారు. భరతజాతి గమనాన్ని మార్చే అర్థవంతమైన ఆలోచనలు,విద్యా తృష్ణ, దేశాభివృద్ధిలో పాలుపంచుకునే తీరు,ప్రతి అంశంపై అవగాహన దేశ భవిష్యత్ పై ఖచ్చిత నిర్ణయాలు వివిధ రంగాలలో నెలకొన్న విభిన్న వ రి స్థి తు లు, అ న వా స ం, అం తు లే ని నిర్లక్ష్యం,ఓటు బ్యాంకు రాజకీయాలు విద్యా వ్యవస్థను కుదిపేస్తున్న తరుణంలో యువతలోని ధర్మాగ్రహాన్ని సమాజం ముందు ప్రకటించటానికి వాహకమే ఈ మహార్ణవ ఘోష అని ఈ సందర్భంగా కవి,రచయిత,ప్రియదర్శిని మహిళా ఇంజనీరింగ్ కళాశాల అకడమిక్ డైరక్టర్ అట్లూరి వెంకటరమణ పేర్కొన్నారు. నేటి విద్యావ్యవస్థ, విద్యార్థులలోని అవసవ్య ధోరణులు, తల్లిదండ్రుల బాధ్యత,పాఠశాల విద్యలో రావలసిన మార్పులు,బాల్యంపై కమ్ముకున్న విషాద ఛాయలపై రణభేరి మ్రోగించిన కవితలే అని అన్నారు. ప్రియ దర్శిని విద్యాసంస్థల అధినేత డాక్టర్ కాటేపల్లి. నవీన్ బాబు పుస్తకావిష్కరణ సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ బి.గోపాల్, శాఖాధిపతులు, అధ్యాపక, అధ్యాపకేతర బృందం,విద్యార్థినులు పాల్గొన్నారు.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాథపాలెం, కల్చరల్, ఖమ్మం రూరల్

## మహారాష్ట్రలో బిజెపి ఘన విజయం పట్ల తాండ్ర వినోద్ రావు హర్షం

ఖమ్మం నవంబర్ 23, ప్రభాతవార్త:



కీలకమైన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ నేతృత్వంలోని మహా యుతి కూటమి కాంగ్రెస్ జట్టును మట్టికరిపించి ఘన విజయం సాధించడం పట్ల ఖమ్మం పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు హర్షం వ్యక్తం చేసారు. మోడీ జీ, అమిత్ షా జీ, నడ్డాజీ నేతృత్వంలో బీజేపీ పట్ల ప్రజలకున్న అమితమైన విశ్వాసానికి ఈ ఎన్నికల ఫలితాలు దర్పణం పడతాయని ఆయన వ్యాఖ్యానించారు. హిందూ సమాజంపై విషం చిమ్మే శక్తుల కెప్టెన్ గా రాహుల్ గాంధీ చేసిన అసత్య ప్రచారాన్ని ప్రజలు ఓటు తో తిప్పి కొట్టారని ఆయన వ్యాఖ్యానించారు. తెలుగు ప్రజలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ఇన్ఫ్లుఎన్సర్స్ తో టచ్ లో ఉన్న వినోద్ రావు మహారాష్ట్ర ఫలితాలు వెలువడగానే బంధు మిత్రులు, కుటుంబ సభ్యులు, కార్యకర్తలతో కలిసి మిఠాయిలు పంచి సంబరాలు జరిపారు. "ఇది దేశంలో బీజేపీ ప్రభంజనానికి, మోడీ జీ అద్భుత పాలనకు నిలువెత్తు నిదర్శనం. గత ఎన్నికల్లో సువర్ణావకాశం చేజార్చుకున్న ఖమ్మం ఓటర్లు సైతం జరిగిన తప్పునకు చింతిస్తున్నారు. తెలంగాణలో కమల వికాసానికి మహారాష్ట్ర ప్రజల తీర్పు నాంది పలుకుతోంది," అని వినోద్ రావు అన్నారు. మహారాష్ట్ర లో ప్రచారం చేసి విజయానికి దోహదపడిన తెలంగాణ బీజేపీ నేతలు, మంత్రులకు ఆయన అభినందనలు తెలిపారు. త



## హ్యాండ్ రైటింగ్, డ్రాయింగ్ పోటీలలో స్మార్ట్ కిడ్జ్ విద్యార్థుల ప్రతిభ

### స్మార్ట్ కిడ్జ్ విద్యార్థులకు రంగోత్సవ్ మెరిట్ మెడల్స్

ఖమ్మం, నవంబర్ 23, ప్రభాతవార్త

ముంబాయికి చెందిన ఆర్గనైజేషన్ ఆఫ్ నేషనల్ ఆర్ట్ కాంపిటీషన్ 2024 సంస్థ వారు నిర్వహించిన రంగోత్సవ్ సెలబ్రేషన్స్లో హ్యాండ్ రైటింగ్, డ్రాయింగ్ పోటీలలో స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాల విద్యార్థులకు రంగోత్సవ్ మెరిట్ మెడల్స్ లభించాయి. నేషనల్ లెవెల్ ఆర్ట్ కాంపిటీషన్ పోటీలలో పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ చూపి మెడల్స్ గెలుచుకున్నారు. పాఠశాలకు చెందిన మచ్చ నిరూప తన అద్భుత ప్రతిభతో బొమ్మలు గీసి మెరిట్ ట్రోఫీ మెడల్ ను సొంతం చేసుకుంది. అలాగే పాఠశాలకు చెందిన బట్టు యశ్విని సాయి హ్యాండ్ రైటింగ్ పోటీలలో బి+ మెడల్ లభించింది. పాఠశాలకు చెందిన 20 మంది విద్యార్థులకు ప్రతిభా అవార్డులు లభించాయి. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య మెరిట్ మెడల్స్ సాధించిన విద్యార్థులను అభినందించారు. తమ పాఠశాలలో విద్యార్థులను చదువుతోపాటు క్రీడ, సాంస్కృతిక, పలు రకాల నైపుణ్యాలను వెలికి తీసి నిత్యం ప్రోత్సహిస్తున్నామని కృష్ణ చైతన్య తెలియజేశారు. మెరిట్ అవార్డు పొందిన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

## ప్రియాంక గాంధీ విజయం పట్ల మంత్రి తుమ్మల హర్షం

ఖమ్మం కార్పొరేషన్ నవంబర్ 23 ప్రభాత వార్త



కేరళలో వయనాడ్ లోక్ సభ ఉప ఎన్నికల్లో ప్రియాంక గాంధీ ఘనవిజయం సాధించడం పట్ల రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. వయనాడ్ ప్రజల తీర్పు అమోఘం అని ఒక ప్రకటనలో పేర్కొన్నారు . మొదటి సారి ప్రత్యక్ష రాజకీయాల్లో ఆరంగేట్రం చేసిన ప్రియాంక గాంధీ అత్యధిక మెజారిటీతో ఘన విజయం సాధించడం పట్ల అక్కడి ప్రజలు గాంధీ కుటుంబం పట్ల, నెహ్రూ వారసత్వం పట్ల ఎంత విధేయత చూపుతున్నారో మరో మారు నిరూపితం అయిందన్నారు. వయనాడ్లో రాహుల్ గాంధీ రికార్డును ప్రియాంక గాంధీ బ్రేక్ చేసి ప్రజల అభిమానాన్ని చూరగొన్నారు. విద్యా వంతులైన కేరళ ప్రజలు కాంగ్రెస్ కు అండగా ఉండటం వారిపట్ల గౌరవాన్ని, నమ్మకాన్ని సూచిస్తుందన్నారు. రాజ్యాంగ పరిరక్షణ కు గాంధీ కుటుంబంతోనే సాధ్యం అని కేరళ ప్రజలు విశ్వసిస్తున్నారని తెలిపారు. ప్రియాంకా గాంధీ కి అత్యధిక మెజారిటీ ఇచ్చి గెలిపించిన వయనాడ్ ప్రజలకు తెలంగాణ ప్రజల తరఫున మంత్రి తుమ్మల ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఉమ్మడి జిల్లా టేబుల్ టెన్నిస్ ఎంపికలు

ఖమ్మం విద్యా విభాగం నవంబర్ 23, ప్రభాతవార్త

ఖమ్మం జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 30వ తేదీ డిసెంబర్ ఒకటో తేదీన ఉమ్మడి జిల్లాల టేబుల్ టెన్నిస్ పోటీలు ఎంపికలను నిర్వహిస్తున్నట్లు జిల్లా టేబుల్ టెన్నిస్ అధ్యక్షులు బాలసాని విజయ్ తెలిపారు ఈ పోటీలు రెండు రోజులు పాటు జరుగుతాయని ఉచిత భోజన కల్పిస్తున్నామని పోటీల్లో పాల్గొనే విద్యార్థులు వయసు ధ్రువీకరణ పత్రాలతో హాజరుకావాలని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు 11 సంవత్సరాల నుండి 19 సంవత్సరాల వరకు సింగిల్స్ మరియు డబుల్ విభాగాలలో నిర్వహిస్తున్నామని పురుషులకు మహిళలకు కూడా పోటీలు నిర్వహిస్తున్నామని ఇక్కడ గెలిచిన విజేతలను డిసెంబర్ నెలలో హైదరాబాద్ లాల్ బహదూర్ స్టేడియం లో జరిగే తెలంగాణ రాష్ట్ర స్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలలో పాల్గొంటారని జిల్లా టేబుల్ టెన్నిస్ కార్యదర్శి సాంబమూర్తి తెలిపారు . ఈ పోటీలను ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియం నందు నిర్వహిస్తున్నట్లు బాలసాని విజయ్ మరియు సాంబమూర్తి ప్రకటించారు ఈ నెల 25వ తారీకు లోపుగా ఎంట్రీలను పంపించాలని తర్వాత వచ్చిన ఎంట్రీలను స్వీకరించమని మరిన్ని వివరాలకు 98 484 08335 నెంబర్ ని సంప్రదించాలని తెలిపారు

## ప్రాంగణ నియామకాలలో యస్.బి.ఐ.టి. విద్యార్థుల ఎంపిక



ఖమ్మం విద్యా విభాగం నవంబర్ 23, ప్రభాతవార్త

హైదరాబాద్ కు చెందిన ప్రముఖ సంస్థ 10 ,000 కోడర్ కు తమ కళాశాల నుండి 16 మంది విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల ఛైర్మన్ జి. కృష్ణ తెలిపారు. శనివారం కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన ప్లేస్మెంట్స్ కు ముఖ్య అతిథిగా హాజరైన కృష్ణ, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగి స్తూ ఉద్యోగం సాధించాలంటే ముందుగా పట్టు దల కలిగి ఉండాలని పట్టుదల లేనిదే గమ్యం చేరలేమని వారు తెలిపారు. సాధించిన ఉద్యో గాన్ని నిలబెట్టుకోనేలా కృషి చేయాలని వారు విద్యార్థులకు సూచించారు.ప్రముఖ ట్రెనింగ్ అండ్ ప్లేస్మెంట్ సంస్థ 10,000 కోడర్స్ ఎంపికైన విద్యార్థులకు వారి వారి అర్హతను కమ్యూనికేషన్ స్కిల్స్ను బట్టి సంస్థను ఎంపిక చేస్తారని, 10,000 కోడరు 50 కు పైగా సంస్థలతో అవగాహనా ఒప్పందం కలిగి ఉందని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా జి. ధాత్రి తెలిపారు. ఎంపిక కాబడిన విద్యార్థులకు వారి వారి సంస్థను అనుసరించి 3 నుంచి 5 లక్షల వార్షిక ఆదాయం అందుతుందని వారు తెలిపారు. వీరితో పాటు మరి కొంత మంది విద్యార్థులను ఎంపిక చేసినట్లు, వారికి కొంత కాలం ఉచితంగా శిక్షణను అందించి ఉద్యోగ నియామకాలు చేపడతారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డా జి. రాజ్ కుమార్ ,10,000 కోడర్స్ కోఫౌండర్ రాకేష్, జనరల్ మేనేజర్ బి. సురేష్, హెచ్.ఆర్. అండ్ కమ్యూనికేషన్ ట్రైనర్ సాయి సాహితీ , కళాశాల అకడమిక్ డైరెక్టర్స్, గంధం శ్రీనివాసరావు, శివ ప్రసాద్, గుండాల ప్రవీణ్ కుమార్, డా. జె. రవీంద్రబాబు, శ్రీనివాసరావు, టి.పి.ఓ. సవిత, కోఆర్డినేటర్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు

## నేడు నెల నెలా వెన్నెల

ఖమ్మం కల్చరల్ నవంబర్ 23

ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రంలో ఆదివారం రాత్రి నెల నెల వెన్నెల 8వ కార్యక్రమంలో భాగంగా చిగురు మేఘం నాటికను ప్రదర్శిస్తున్నట్లు అన్న బత్తుల రవీందర్ కళా సంస్థ అధ్యక్ష కార్యదర్శులు జగన్మోహన్ రావు ఏఎస్ కుమార్లు శనివారం నాడు ఇక్కడ తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగబత్తిని మాలతి మూడవ వర్ధంతి కార్యక్రమం జరుగుతుందని తెలిపారు, ప్రముఖ న్యాయవాది డాక్టర్ మనం కృష్ణవేణి కి జీవిత సాఫల్య పురస్కారాన్ని అందజేయనున్నారు ఈ కార్యక్రమాని ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ ముజమిల్ ఖాన్ , నాగబత్తిని రవి ,విజేత తదితరులు పాల్గొన్నారు వివరించారు. కళాభిమన్లు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.




# ప్రైవేటు ఆస్పత్రుల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలి

**- మణుగూరు డివిజన్ (పీవైఎల్) నాయకులు ఎం.లక్ష్మణ్**

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్23 : ప్రైవేటు కార్పోరేట్ ఆస్పత్రుల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలని, ప్రభుత్వ ఆస్పత్రులను బలోపేతం చేయాలని సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్(ప్రజాపంథా) అనుబంధ ప్రగతిశీల యువజన సంఘం (పీవైఎల్) మణుగూరు డివిజన్ నాయకులు ఎం.లక్ష్మణ్ అన్నారు. ఆయన శనివారం మణుగూరు మండలం బుడుగుల గ్రామంలో పీవైఎల్, పీవోడబ్ల్యూ



రాష్ట్రవ్యాప్త ఉద్యమం ప్రచారపోస్టరును ఆవిష్కరించి మాట్లాడారు. ప్రభుత్వ ఆస్పత్రిలో తగినంత మంది సిబ్బంది, టెస్టుల సౌకర్యాలు లేకపోవడంతో ప్రజలు కార్పోరేట్ ఆస్పత్రులకు వెళుతున్నారని దీనిని ఆసరాగా చేసుకొని ప్రైవేటు, కార్పోరేటు ఆస్పత్రుల యజమానులు అధికఫీజులు వసూలు చేస్తున్నారన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఖాళీగా ఉన్న డాక్టర్, నర్సు, ల్యాబ్ టెక్నీషియన్ పోస్టులను భర్తీచేయాలని డిమాండ్ చేశారు. ప్రజల నుంచి ప్రైవేటు డయాగ్నోస్టిక్ సెంటర్లు, ల్యాబుల యజమానులు పెద్దఎత్తున ఫీజులు దండుకుంటున్నారని, ప్రతి ల్యాబు వద్ద టెస్టుల ధరలసూచీని ఏర్పాటుచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.దేవేందర్, పి.దేవ, వి.కన్నయ్య, పి.అర్జున్, కె.రాజు, పి.గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటిని కలిసిన రెడ్డిసమాఖ్య నాయకులు

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్23 :



రాష్ట్రరెవెన్యూ, హౌసింగ్, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని హైదరాబాద్‌లో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సమక్షంలో మణుగూరు రెడ్డిసమాఖ్య అధ్యక్షులు నాసిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో రెడ్డిసంఘం నాయకులు కలిసినట్లు శనివారం తెలిపారు. మణుగూరు మండల కేంద్రంలో రెడ్డిసంఘంభవన నిర్మాణానికి స్థలం కేటాయించి నిధులు మంజూరుచేయాలని కోరారు. అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి శాలువాకప్పి వ్యవసాయరంగానికి చిహ్నమైన ఎడ్లబండిని అందజేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు, పినపాక మండలాల రెడ్డిసంఘం నాయకులు ఉడుముల తిరుపతిరెడ్డి, సీరపు గణేష్‌రెడ్డి, మైత్రిగ్రూప్స్ అధినేత సానికొమ్ము వెంకటరెడ్డి, సానికొమ్ము వెంకటేశ్వరరెడ్డి, గాయం అవినాష్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, జయపాల్‌రెడ్డి దతితరులు పాల్గొన్నారు.

## కోల్‌ట్రాన్స్‌పోర్టు టిప్పర్ డ్రైవర్లకు, క్లీనర్లకు ప్రోత్సాహకం అందజేయాలి

**- మణుగూరు ఏరియా ఎస్వోటూ జీఎంకు ఐఎఫ్‌టీయూ వినతి**

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్23 :



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా కోల్‌ట్రాన్స్‌పోర్టు టిప్పర్ డ్రైవర్లకు, క్లీనర్లకు రూ.5వేల ప్రత్యేక ప్రోత్సాహకం వెంటనే చెల్లించాలని కోరుతూ ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో శనివారం ఏరియా ఎస్వోటూ జీఎం డి.శ్యాంసుందర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. మణుగూరు ఏరియా పీకేఓసీ-4 నుంచి కొండాపురం సీఎస్‌పీకి కోల్‌ట్రాన్స్‌పోర్టు చేస్తున్న టిప్పర్ డ్రైవర్లకు, క్లీనర్లకు ఇప్పటివరకు కాంట్రాక్టర్ ప్రోత్సాహం రూ.5వేలు బ్యాంకు ఖాతాలో జమచేయలేదని, తగుచర్యలు చేపట్టాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వరరావు, రమేష్, శివరామకృష్ణ, దుర్గారావు, సీతారాములు, వేణు, ప్రవీణ్, ఇస్తకార్ తదితరులు పాల్గొన్నారు.

## చెకుముఖి ట్యాలెంట్‌టెస్ట్‌లో ఎక్సలెంట్ విద్యార్థుల ప్రతిభ

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్23 :



మణుగూరు జడ్పీకోఎడ్యుకేషన్ హైస్కూలులో నిర్వహించిన మండలస్థాయి చెకుముఖి ట్యాలెంట్ టెస్ట్‌లో మణుగూరు ఎక్సలెంట్ హైస్కూలు విద్యార్థులు ప్రతిభ చూపారు. ఈ పోటీల్లో పాల్గొన్న టి.వేణు, రిదా, సజ్జత్‌లు జిల్లాస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను ఎక్సలెంట్ విద్యాసంస్థల యాజమాన్యం ప్రత్యేకంగా అభినందించింది. విద్యాసంస్థల చైర్‌పర్సన్ యూసఫ్‌షరీఫ్, డైరెక్టర్ ఖాదర్, యాకూబ్‌షరీఫ్ పాల్గొన్నారు.

## ప్రతి కార్యకర్త సైనికునిలా పనిచేయాలి

**- బీఆర్ఎస్ మణుగూరు మండల కన్వీనర్ కుర్రి నాగేశ్వరరావు**

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్23 :



ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతం కోసం సైనికునిలా పనిచేయాలని బీఆర్ఎస్‌పార్టీ మణుగూరు మండల కన్వీనర్ కుర్రి నాగేశ్వరరావు అన్నారు. ఆయన శనివారం మణుగూరు మండలం పగిడేరు గ్రామంలో నిర్వహించిన పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రాబోయే పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రతి గ్రామంలో కాంగ్రెస్‌ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలన్నారు. ఈ సమావేశంలో మణుగూరు పట్టణ కన్వీనర్ కుంటా లక్ష్మణ్, కోకన్వీనర్ నూకారపు రమేష్, పార్టీ నాయకులు గువ్వా రాంబాబు, ముద్దంగుల కృష్ణ, ఆవుల నర్సింహారావు, తురక రామకోటి, అక్కి నర్సింహారావు, పప్పుల ప్రసాద్, దామల్ల దయాకర్, కుంజా వరదయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు వేములూరులో ఉచిత మెగా వైద్య శిబిరం

అశ్వాపురం, నవంబర్ 23, ప్రభాతవార్త.



భద్రాచలం రోటరీ క్లబ్ మరియు అశ్వాపురం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మండలంలోని మారుమూల గిరిజన గ్రామమైన వేములూరులో నేడు (ఆదివారం) ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు సి ఐ అశోక్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సూపర్నెంటెండెంట్ ఆఫ్ పోలీస్ రోహిత్ రాజ్ హాజరవుతారని అన్నారు. మండల ప్రజలు ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## లయన్స్ క్లబ్, అటవీశాఖ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్

అశ్వాపురం, నవంబర్ 23, ప్రభాతవార్త.



మణు గూరు లయన్స్ క్లబ్ మరియు అటవీ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో పినపాక సబ్ డివిజన్ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను శనివారం అశ్వాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో మణుగూరు తహసిల్దార్ రాఘవరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లయన్స్ క్లబ్ మరియు అటవీ శాఖ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం ఎంతో సంతోషదాయకమని, క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి , శాంతియుతంగా క్రీడా పోటీల్లో పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు లయన్స్ క్లబ్ మెంబర్ గంట రమేష్, మణుగూరు అశ్వాపురం ఫారెస్ట్ రేంజర్లు ఉపేందర్, రమేష్ , అటవీ శాఖ సిబ్బంది, క్రీడాకారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్యశాలలో మెరుగైన సేవలు అందిస్తున్నాం

**వైద్యురాలు దుర్గా భవాని**

పినపాక ప్రభాతవార్త, నవంబర్ 23



ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని వైద్యురాలు దుర్గాభవాని అన్నారు. ఈ సందర్భంగా దుర్గాభవాని మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యశాలలో వైద్యం కోసం వచ్చే రోగుల విషయంలో వైద్యులు, సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ తగిన వైద్య పరీక్షలు పూర్తి చేసిన అనంతరం ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు.ముఖ్యంగా ప్రసవం కోసం వచ్చే గర్భిణీ మహిళలకు మొదటి కాన్పులో సాధారణ ప్రసవం జరిగే విధంగా ప్రణాళికా బద్ధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.అత్యవసర పరిస్థితులలో మాత్రమే తల్లి పిల్లల క్షేమం కోసం మొదటి కాన్పు సందర్భంలో సిజేరియన్‌కు రిఫర్ చేస్తున్నామన్నారు. పినపాక ప్రాథమిక వైద్యశాల పరిధిలోని తోగూడెం గ్రామానికి చెందిన స్వాతి అనే గర్భిణీకి శనివారం సాధారణ ప్రసవం జరిగిందని వైద్యురాలు తెలిపారు.పుట్టిన బిడ్డ, తల్లి క్షేమంగా ఉన్నట్లు తెలిపారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కాన్పుల కోసం వస్తున్న వారి సంఖ్య పెరుగుతుందన్నారు. స్థానిక పి హెచ్ సి స్థాయిలోనే గర్భిణులను ముందుగా గుర్తించి వారి వివరాలు నమోదు చేసుకోవడం,ప్రతి మూడు నెలలు నిండిన తర్వాత వైద్య పరీక్షలు కోసం ఆశ వర్కర్లు,ఏఎన్ఎంలు నెల నెల వైద్యశాలకు తీసుకొస్తున్నారని, కాన్పు సమయం రాగానే ప్రభుత్వ ఆస్పత్రిలో డెలివరీ చేయిస్తున్నారన్నారు. స్థానిక వైద్య సిబ్బంది, ఆశాలు పాల్గొన్నారు.

## గృహాలకు ఉపయోగపడే మొక్కలను నర్సరీలలో పెంచాలి

**ఎంపిడివో రామకృష్ణ.**

పినపాక ప్రభాతవార్త, నవంబర్ 23



మండల పరిధిలో గల గ్రామ పంచాయతీలలో నిర్వహించే నర్సరీలలో పెంచే మొక్కలు ప్రజలకు, గృహాలకు ఉపయోగపడేలా ఉండాలని ఎంపిడివో రామకృష్ణ కార్యదర్శులకు సూచించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని టి కొత్తగూడెం,జానంపేట గ్రామపంచాయతీల పరిధిలో గల హరితహార నర్సరీలను శనివారం ఎంపిఓ వెంకటేశ్వరరావు తో కలిసి ఆయన పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ హరితహారం లక్ష్యానికి అనుగుణంగా పెంచే మొక్కలు ఉండాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. నర్సరీలలో మట్టిని బ్యాగులలో నింపే విధానాన్ని పరిశీలించారు. నర్సరీలో మొక్కల సంరక్షణ నిర్వహించాలని, నర్సరీలో పిచ్చి మొక్కలన్నిటిని తొలగించాలని సూచించారు. మొక్కలను సంరక్షిస్తే అవి మనల్ని రక్షిస్తాయని తెలిపారు.మొక్కలను పెంచడం వలన స్వచ్ఛమైన మానవ మనుగడకు అవసరమైన ఆక్సిజన్ విడుదల చేస్తాయని తెలిపారు.ప్రతి ఒక్కరు మొక్కలు నాటే విధంగా చూడాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు నాగేశ్వర రావు,రహీం పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# డీజీపీ నుంచి రివార్డు అందుకున్న ఎస్ఐ శ్రీకాంత్



టేకులపల్లి ,ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలంలోని బోడు పోలీస్ స్టేషన్ ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న పొడిశెట్టి శ్రీకాంత్ శనివారం రాష్ట్ర డీజీపీ జితేందర్ చేతులమీదుగా రివార్డును అందుకున్నారు. గంజాయి అక్రమ రవాణా కేసులో సమర్థవంతంగా విధులు నిర్వహించినందుకు గాను మండలంలోని బోడు పోలీస్ స్టేషన్ ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న పొడిశెట్టి శ్రీకాంత్ శనివారం రాష్ట్ర డీజీపీ జితేందర్ చేతులమీదుగా రివార్డును అందుకున్నారు. 2023లో భద్రాచలం పీఎస్ పరిధిలో రెండు వేర్వేరు ఘటనల్లో 484 కేజీలు, 480 కేజీల గంజాయిని రవాణా చేస్తున్న నలుగురు ముద్దాయిలను పట్టుకొని వారికి 12 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష పడేవిధంగా కోర్టుకు ఆధారాలు సమర్పించినందుకు గాను ఎస్ఐ ఈ రివార్డును అనుకున్నారు. రివార్డ్ అందుకున్న ఎస్ఐని జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, ఇల్లందు డీఎస్పీ చంద్రబాను, టేకులపల్లి సీఐ తాటిపాముల సురేష్ అభినందించారు

# స్థలం విషయంలో వివాదం - గేదెల షెడ్డు కూల్చివేసి దాడికి పాల్పడ్డారని మహిళ ఫిర్యాదు



పాల్వంచ క్రైం, నవంబర్ 23 - ప్రభాతవార్త:

పాల్వంచ పట్టణం అయ్యప్పనగర్ లో 60 గజాల్లో ఉన్న ఓ గేదెల షెడ్ ని గత కొన్ని సంవత్సరాలుగా ఆక్రమించుకోవాలని సదుద్దేశంతో శనివారం అజ్మీర బాబు నాయక్ తన అనుచర వర్గంతో దౌర్జన్యంగా ఎవరూ లేని సమయంలో గేదెల షెడ్ లో ఉన్న గేదెలను బయటకు తీసి ఉన్న షెడ్డును మొత్తం పడేసి ప్రయత్నం చేస్తుండగా అక్కడున్న స్థానికులు



కొంతమంది ఆపే ప్రయత్నం చేసిన వారిపై కూడా దౌర్జన్యంగా భయభ్రాంతులకు గురి చేశారు. ఆ స్థలానికి సంబంధించిన వై. సామ్రాజ్యం అనే మహిళపై దాడికి పాల్పడి కింద పడేశారు.. ఇక్కడ జరుగుతున్న దౌర్జన్యాన్ని స్థానికులు తన మొబైల్ లో చిత్రీకరించే ప్రయత్నం చేసిన వారిపై కూడా దౌర్జన్యంగా సెల్ ఫోన్లు గుంజుకునే ప్రయత్నం చేశారు.. ఆ షెడ్డు ఆపోజిట్ లో ఉన్న ఒక ఇంట్లో సీసీ కెమెరా ఉంటే ఆ సీసీ కెమెరాను కూడా పగులగొట్టారు.. ఈ ఘటనను చూస్తున్న స్థానికులు కొంత భయభ్రాంతులకు గురయ్యారు ఇలాంటి సంఘటనలు ఎప్పుడూ చోటు చేసుకోలేదని అడ్డొచ్చిన వారిపై కూడా దాడి చేసే ఈ ఘటనను తీవ్రంగా ఖండించారు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో రంగ ప్రవేశం చేసి అక్కడ జరుగుతున్న వివాదాన్ని సర్దుమనికే ప్రయత్నం చేశారు ఇరు వర్గాలను స్టేషన్కు తరలించారు. ఏది ఏమైనా ఇలాంటి దాడికి పాల్పడే ఘటనలు చోటు చేసుకోవడం చాలా దురదృష్టకరమని స్థానికులు

## మహారాష్ట్ర ప్రజలు భాజపాకూటమికే పట్టం కట్టారు

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:



మహారాష్ట్రలో కాంగ్రెస్ ఎన్ని మాయమాటలు చెప్పినా చివరకు భాజపాకూటమికే ప్రజలు పట్టం కట్టి మహాప్రభంజనాన్ని అందించారని భాజపా జిల్లా ఉపాధ్యక్షుడు గుగులోత్ రాంచందర్‌నాయక్ అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో బాజపా కూటమి అధికారంలోకి వస్తే రాజ్యాంగానే మార్చేస్తుందని, రిజర్వేషన్లు తొలగిస్తారని ప్రజలకు మాయపూరిత మాటలు, ఉపన్యాసాలు చెప్పినా చివరకు ప్రజలు నమ్మలేదని భాజపాకూటమికే భారీ మెజార్టీని అందించారని అన్నారు. డెబ్బైఏళ్లపాటు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఏంచేయలేదని ప్రజలు తెలుసుకున్నారని అందులో బాగంగానే దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా భాజపా కూటమికే పట్టం కడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ ఎన్నికల్లో విజయం సాధిస్తుందనే పగటి కలలతో హైదరాబాద్, బెంగుళూర్‌లలో ఎమ్మెల్యేల కోసం స్టార్ హోటల్స్‌ను రిజర్వ్ చేసుకోవడం జరిగిందని ప్రజల తీర్పుకు హడలెత్తిపోయారని అన్నారు. తెలంగాణలోనూ వచ్చే ఎన్నికల్లో బాజపాకు పట్టం కట్టేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారని తెలిపారు.

# మోడల్ మార్కెట్ గదులను పారదర్శకంగా కేటాయింపు



ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:

ఇల్లెందు పట్టణానికే తలమానికంగా నిర్మించిన మోడల్ మార్కెట్ గదులను అర్హులైన వారికి పారదర్శకంగా కేటాయింపులు జరుగుతాయని ఇల్లెందు మున్సిపల్ ఛైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు అన్నారు. శనివారం స్థానిక ఐత ఫంక్షన్‌హాల్‌లో కూరగాలయ, మాసం, పూలు, పండ్ల వ్యాపారులతో పురపాలకం ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. ఇల్లెందు పురపాలకం సంఘం ఆధ్వర్యంలో టీయూఎఫ్ఐడిసి నిధులతో నిర్మించిన మోడల్ మార్కెట్ ప్రారంభానికి సిద్దంగా ఉందని అందులో బాగంగా కూరగాయలు, పూలు, పండ్ల, మాంసం విక్రయదారుల సలహాలు సూచనలను తీసుకుని ఎమ్మెల్యే కోరం కనకయ్య సూచనల మేరకు గదుల కేటాయింపును పారదర్శకంగా చేపడతామన్నారు. ఈ సమావేశంలో కమిషనర్ శ్రీకాంత్, మేనేజర్ అంకుశ్‌షావళి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని మాదక ద్రవ్యాలకు అలవాటు పడితే బంగారు భవిష్యత్తు చీకటిమయంగా మారుతుందని పోలీసులు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో హెడ్‌కానిస్టేబుల్ లక్ష్మారెడ్డిఅన్నారు. శనివారం జిల్లా ఎస్సీ రోహిత్‌రాజు ఆదేశాలతో ఇల్లెందు డీఎస్పీ చంద్రబాను, సిఐ బత్తుల సత్యనారాయణ సూచన మేరకు అవగాహన సదస్సును బొజ్జాయిగూడెం ఆశ్రమపాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం ధనసరి నాగమణి అధ్యక్షతన నిర్వహించిన సదస్సులో వారు మాట్లాడుతూ విద్యార్థులు డ్రగ్స్‌కూ దూరంగా ఉండాలని డ్రగ్స్ సేవించినా, విక్రయించినా చట్టపరంగా కేసులు నమోదవుతాయని అన్నారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని అపరిచిత ఫోన్‌కాల్స్‌ను ఎట్టి పరిస్థితుల్లో లిఫ్ట్ చేయవద్దని అన్నారు. పాఠశాలలో ఉపాధ్యాయులు చెప్పే పాఠ్యాంశాలపై శ్రద్దవహించి చక్కగా చదువుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# కాంట్రాక్టు కార్మికుల వేతనాలను పెంచాలి




ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:

సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల వేతనాలను పెంచాలని ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ టీయూసీ అనుబంధ ఇల్లెందు బ్రాంచి కమిటీ సమావేశం కె.వెంకటబాయ్ అధ్యతన శనివారం నిర్వహించారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షుడు షేక్ యాకూబ్‌షావళి మాట్లాడుతూ సింగరేణిలో పెనాల్టీలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు శీతాకాల సమావేశాలలో కార్మికుల వేతనాలు సుప్రనీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం, కోల్ ఇండియాలో అమలవుతున్న హైపవర్ వేతనాలు, జీవో నెంబర్ 22కు గెజిట్ చేసి వేతనాలను పెంపు నిర్ణయం తీసుకోవాలన్నారు. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు పీఎస్సీడబ్ల్యూ రాష్ట్ర కమిటీ కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై నవంబర్ 4 నుంచి డిశంబర్ 10వరకు దశలవారీ ఆందోలనలకు పిలుపునిచ్చినట్లు తెలిపారు. ఒకటి నుంచి 5వ తేదీ వరకు కోల్‌బెల్ట్ ఎమ్మెల్యేలకు వినతి పత్రాలను అందజేయాలని, 5నుంచి 10వరకు జీఎం, పీవో కార్యాలయాల ఎదుట నిరసన, ధర్నా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో టీయూసీ ఇల్లెందు ఏరియా కార్యదర్శి వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి గురునాథం వెంకట్‌భాయ్, రఘు, సంజీవ్, శామంత్, రామకృష్ణ, బాలు, ఉపేందర్, రమేశ్, సత్యనారాయణ పాల్గొన్నారు.

# అయ్యప్ప మాలధారణ దీక్ష నిష్టతో చేపట్టాలి

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:



అయ్యప్ప మాలధారులు చేపట్టే దీక్షను ఎంతో నిష్టనియమాలతో చేపట్టాలని గురుస్వాములు కోటి, ఎటూజడ్ శ్రీను, కొండా శ్రీనుస్వాములు అన్నారు. శనివారం పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం సమీపంలోని విజయ విఘ్నేశ్వర ఆలయంలో ఎటూజడ్ శ్రీనుస్వామి ఇరుముడి కార్యక్రమాన్ని కోటి గురుస్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజాకార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా గురుస్వాములు మాట్లాడుతూ అయ్యప్ప మాలధారణ ఎంతో మహిమాన్వితమైందని అన్నారు. మాలధారణ చేసిన నాటి నుంచి మండల దీక్షను అత్యంత భక్తిశ్రద్దలతో చేపట్టాలని అన్నారు. మాలధారణ చేసిన స్వాములకు గురుస్వాములు దీక్షలో ఆచరించాల్సిన నియమనిబంధనలను సాములకు తెలియజేయాలని అన్నారు. దీక్షా సమయంలో నిష్టతో పూజలు చేయాలని గురుస్వాములు చెప్పిన విషయాలను తప్పకుండా ఆచరించాలని అప్పుడే దీక్షకు ఫలితం ఉంటుందని అయ్యప్పస్వామి ఆశీస్సులను పొందుతారని అన్నారు.

# పెరిగిన ముష్టిగింజల ధర

గుండాల, ప్రభాతవార్త:



గుండాల మండల పరిధిలోని గ్రామాల్లో లభించే ముష్టిగింజలకు గతంలో కేజీ రూ.45 ఉండేదని ఇప్పుడు కేజీ రూ.75కు పెరిగిందని జీసీసీ మేనేజర్ నరసింహారావు తెలిపారు. ముష్టిగింజలను సేకరించే వారు దళారులను నమ్మి మోసపోవద్దని డీఆర్ డిపోలలో అమ్మి లబ్దిపొందాలని తెలిపారు. గిరిజనులు ముష్టి చెట్లను నరికివేయవద్దని చెట్లద్వారా వచ్చే ఆదాయాన్ని కోల్పోవద్దని తెలిపారు. ముష్టిగింజలను అధికంగా సేకరించి ఆదాయాన్ని పొందాలని ఎట్టి పరిస్థితులలో దళారులను నమ్మి మోసపోవద్దని అన్నారు.

## పేదల గొంతుక ప్రియాంకా గాంధీకి హృదయ పూర్వక శుభాకాంక్షలు

కల్లూరు, నవంబర్ 23, ప్రభాతవార్త





వయనాడ్ ఉప ఎన్నికలలో 4.04 లక్షలకు పైగా మెజారిటీతో ఎంపిగా ఘన విజయం సాధించిన ప్రియాంకా గాంధికి కల్లూరు ఎఎంసి చైర్మన్ భాగం నీరజా చౌదరి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. పార్లమెంట్‌లో పేదల పక్షాన, ప్రజాస్వామ్య పక్షాన నిలబడేలా చేసిన వయనాడ్ ప్రజలకు ఈ సందర్భంగా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

### కాంగ్రెస్ నాయకుల హర్షం....

ఉప ఎన్నికలో 4.04 లక్షలకు పైగా మెజారిటీతో ఎంపీగా ఘన విజయం సాధించిన ప్రియాంకా గాంధికి మండల పరిధిలోని లక్ష్మీపురం (రాళ్ళ బంజర) కాంగ్రెస్ నాయకులు గుగులోత్ ప్రసాద్ నాయక్ ధన్యవాదాలు తెలిపారు. తొలిసారి ఎన్నికల బరిలో నిలిచి, రికార్డు మెజార్టీతో వయనాడ్ ఎంపిగా తన తొలి విజయాన్ని నమోదు చేసిన కాంగ్రెస్ అగ్రనాయకురాలు ప్రియాంక గాంధికి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## అయ్యప్పస్వాముల నగర సంకీర్తన



తల్లాడ, నవంబర్ 23, ప్రభాతవార్త

మండల కేంద్రమైన తల్లాడలో అయ్యప్పస్వామి బొడ్డు మల్లయ్య 18వ పడిపూజ సందర్భంగా అయ్యప్పస్వాములు భారీ సంఖ్యలో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప మాలధారులు నగర సంకీర్తన కార్యక్రమానికి తరలివస్తుండగా మహిళలు కోలాట దళాలతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఈలప్రోలు లాలయ్య, వేమిరెడ్డి కృష్ణారెడ్డి, రామకృష్ణ, మొక్కా బసవయ్య, భుక్యా బాలయ్య, పొన్నం శ్రీకాంత్, దూపాటి నరేష్, బొడ్డు శ్రీను, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## ద్విభాషా పాఠ్య పుస్తకాల పై విద్యా శాఖ సర్వే

కొత్తగూడెం ఎడ్యుకేషన్, నవంబర్ 23 - ప్రభాతవార్త:

బాబు క్యాంప్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రస్తుత ద్విభాషా పాఠ్యపుస్తకాలపై విద్యాశాఖ సర్వే చేపట్టింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం ప్రస్తుతము ప్రాథమిక, మరియు ఉన్నత పాఠశాలల్లో అనుసరిస్తున్న ద్విభాష పాఠ్యపుస్తకాలు (బైలింగ్వల్ టెక్స్ట్ బుక్స్) కొనసాగింపు, వాటి యొక్క మెరుగుదల సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సర్వే కార్యక్రమం సంబంధించి ప్రభుత్వ విద్యా శిక్షణ సంస్థ, ఖమ్మం నుండి ప్రిన్సిపాల్ సామినేని సత్యనారాయణ, అధ్యాపకులు కె ఎస్ ఎన్ రాజు, వెంకట ముత్తయ్య, కే బాలమురళి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఏడు ఉన్నత, రెండు ప్రాథమిక పాఠశాలలు పాఠశాలలు ఈ రోజు సందర్శించడం జరిగింది.

ఉపాధ్యాయులు, విద్యార్థులు ప్రశ్నావళి ద్వారా వారి యొక్క అభిప్రాయాలను సేకరించడం జరిగింది. ఈ సర్వే ఉమ్మడి ఖమ్మం జిల్లా అంటే ఖమ్మం జిల్లా మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రతి జిల్లాలో 14 ఉన్నత పాఠశాలలు మరియు 6 ప్రాథమిక పాఠశాలలో నిర్వహించబడుచున్నదని ఈ అభిప్రాయ సేకరణ అనంతరం ఈ విషయాలను క్రోడీకరించి మొత్తం జిల్లాకు సంబంధించినటువంటి రిపోర్టుని రాష్ట్ర విద్యా శిక్షణ సంస్థ శీఘ్రనిగి హైదరాబాద్ కి పంపించడం ద్వారా వివిధ జిల్లాలలోని అభిప్రాయాలను అనుసరించి ప్రభుత్వ పాఠశాలలో ద్వి భాష పాఠ్యపుస్తకాలు కొనసాగింపు లేదా ఏక భాష పాఠ్యపుస్తకాలుగా మార్పు చేయటము తదితర చర్యలు గైకొన పడతాయని డైట్ కళాశాల అధ్యాపకులు కె బాలమురళి తెలియచేశారు. ప్రధానోపాధ్యాయురాలు బి నీరజ గారు ఉపాధ్యాయులు షేక్ దస్తగిరి, చందర్ రావు , భీమా, సునందిని ,రమాదేవి , సరోజినీ , సౌందర్య , ఉషారాణి , పుష్పా రాణి , రాజేశ్వరి , వెంకట లక్ష్మీ , తిరుపతి, సాలుకు , శైలజ తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా సత్యసాయిబాబ 99వ జయంతి వేడుక

## వైభవంగా సత్యసాయి వ్రతాలు



అశ్వారావుపేట రూరల్, నవంబర్ 23 ప్రభాతవార్త:

భగవాన్ శ్రీ పుట్టపర్తి సత్యసాయిబాబ జయంతి వేడుకలను శనివారం అశ్వారావుపేటలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని కోనేటిబజార్‌లో గల సత్యసాయి కల్యాణ మండపం వద్ద సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో స్వామివారిని ప్రత్యేకంగా పూలతో అలంకరించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం ఓంకారము, సుప్రభాతం, నగర సంకీర్తన, జ్యోతిప్రజ్వలన, అనంతరం మందిరంలో సామూహిక సత్యసాయి వ్రతాలను వైభవోపేతంగా నిర్వహించారు. అదే విధంగా సాయంత్రం దీపాలంకరణ, భజన, స్వామివారి ఊలయ సేవ, మంగళహారతి కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో జరిపారు. మధ్యాహ్నం స్వామివారి సన్నిధిలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించగా పలువురు పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు.

### దమ్మపేటలో ఘనంగా సత్యసాయిబాబ జన్మదినోత్సవం



దమ్మపేట, నవంబర్ 23 ప్రభాతవార్త:

భగవాన్ శ్రీ పుట్టపర్తి సత్యసాయిబాబ 99వ జయంతి వేడుకలను మండల కేంద్రం దమ్మపేటలో శనివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక గాంధీబొమ్మ సెంటర్‌లో గల సత్యసాయిబాబ భజన మందిరంలో ఉదయం నుండి ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిపారు. స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపి భక్తులు స్వామివారి సన్నిధిలో సామూహిక శ్రీ రామ సహిత సత్యనారాయణ స్వామివ్రతాలను భక్తిశ్రద్ధలతో జరిపారు. అనంతరం మందిరంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యసాయి భజన మందిర నిర్వాహకులు పసుమర్తి వీరేశ్వరరావు మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని ప్రతీ ఏడాది భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా ప్రత్యేక భజన కార్యక్రమాలు, మహిళ భక్తులకు లాటరీ ద్వారా చీరలు పంపిణీ నిర్వహించనున్నట్లు వివరించారు. సాయంత్రం భక్తుల సమక్షంలో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో వీరేశ్వరావు, దారా శ్రీను, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

### సిపిఐఎంఎల్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జారెకు వినతి



అశ్వారావుపేట రూరల్, నవంబర్ 23 ప్రభాతవార్త:

అశ్వారావుపేట మండల పరిధిలోని వినాయకపురం గ్రామ శివారు ఎర్రగుంటపల్లి గుడిసె వాసులకు ఇంటి స్థలాలు కేటాయించాలని కోరుతూ ఎమ్మెల్యే జారె ఆదినారాయణకు సిపిఐఎంఎల్ మాస్‌లైన్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. శనివారం ఎమ్మెల్యే స్వగ్రామం గండుగులపల్లి వెళ్ళి ఎమ్మెల్యేను కలుసుకున్నారు. ఈ క్రమంలో గుడిసె వాసులకు ఇళ్ళ స్థలాలు కేటాయించాలని, వారి మీద పెట్టిన కేసులు ఎత్తివేయాలని, అలాగే మూడు ద్విచక్రవాహనాలను గుడిసె వాసులకు ఇవ్వాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ విషయంపై స్పందించిన ఎమ్మెల్యే జారె మాట్లాడుతూ ఎర్రగుంటపల్లి గుడిసె వాసుల సమస్య న్యాయమైందని ఈ సమస్యని త్వరలోనే పరిష్కరిస్తానని వారికి హామీ ఇచ్చారు. వినతిపత్రం అందజేసినవారిలో మాస్‌లైన్ కేంద్ర నాయకులు కెచ్చెల రంగారెడ్డి, డివిజన్ కార్యదర్శి గోకినేనపల్లి ప్రభాకర్, జిల్లా నాయకులు అమర్లపూడి రాము తదితరులు పాల్గొన్నారు.




**అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి**

## గౌడ సంఘం వన సమారాధన



దమ్మపేట, ఏజెన్సీ ,నవంబర్, 23 ప్రభాతవార్త :

కార్తీక మాసం సందర్భంగా మండల పరిధిలోని నాగుపల్లి గ్రామంలోని కొండిన్య గౌడ సంఘంకి ఆధ్వర్యంలో వాన సమారాధన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాగమయి దయానంద్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచ కిట్లు అందించడం జరిగిందని తెలియజేశారు. అలాగే గీత కార్మికులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇన్సూరెన్స్ లు మరియు పథకాలను అందిస్తుందన్నారు. ఈ సందర్భంగా పలు విషయాలను వారితో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి , దమ్మపేట మండలం గౌడ్ సంఘ ,జిల్లా నియోజకవర్గ ,మండల నాయకులు, గౌడ కుటుంబ సోదరులు, మహిళలు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి టోర్నమెంట్స్‌కు ఎంపికైన చీపురుగూడెం విద్యార్థులు



దమ్మపేట రూరల్, నవంబర్ 23, ప్రభాతవార్త :

డిశంబర్ నెలలో మిర్యాలగూడ లో నిర్వహించబోయే రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్స్ అథ్లెటిక్స్ పోటీలకు మండల పరిధిలోని చీపురుగూడెం గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. పాల్వంచ పట్టణంలోని శ్రీనివాస నగర్ కాలనీలో శనివారం జరిగిన జిల్లా స్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్స్ లో పాల్గొని విజయం సాధించారు. ఈ నేపధ్యంలో విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు సునీత, ఫిజికల్ డైరెక్టర్, స్పోర్ట్స్ అధికారి బి.గోపాలరావు, పిఇటి వీరభద్రం , ఉపాధ్యాయ సిబ్బంధి తదితరులు విద్యార్థులను అభినందించారు.మరెన్నో విజయపథకాలను సాధించాలని ఆకాంక్షించారు.

## అత్తా, మామ, బావమరుదులపై అల్లుడు స్క్రూ డ్రైవర్‌తో దాడి

తల్లాడ, నవంబర్ 23, ప్రభాతవార్త

అత్తా, మామ, బావమరుదులపై అల్లుడు స్క్రూ డ్రైవర్‌తో దాడి చేసిన సంఘటన మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామంలో జరిగింది. అన్నారుగూడెంకు చెందిన పెద్దిని దీప్తిని అదే గ్రామానికి చెందిన కిరణ్‌తో వివాహం జరిగింది. ఇటీవల మద్యానికి బానిస కావడంతో అత్తా మామలతో ఘర్షణకు దిగి స్క్రూ డ్రైవర్‌తో దాడి చేయడంతో కుటుంబ సభ్యులు స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఎస్సై బి కొండలరావు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ఉసిరి చెట్టు క్రింద దీపారాధన-వనభోజనాలు విశిష్టత





వైరా, నవంబర్23,ప్రభాతవార్త: కార్తీకమాసం వచ్చిందంటే చాలు వన భోజనాల కోసం ఉసిరిచెట్టు ఎక్కడ ఉందా అని జనులు అన్వేషిస్తుంటారు. ఈ మాసంలో ఎంతో పవిత్రమైందిగా పూజించే ఉసిరి చెట్టు క్రింద ఒక్కపూటైన భోజనం చేయాలన్న దిహైందవ సంప్రదాయం, అందుబాటులో చెట్టు లేకపోతే దాని కొమ్మయినా వెంట తీసుకెళ్లి మరీ భోజనం చేస్తుంటారు. ఎందుకంటే కార్తీకమాసంలో శ్రీమహావిష్ణువు లక్ష్మీదేవి ఇద్దరూ కొలువై ఉంటారన్నది విష్ణుపురాణ కకథనం. ఉసిరిన భూమాతగాను కొలుస్తారు. దేవదానవ సంగ్రామంలో కొన్ని అమృత బిందువులు పొరపాటున భూమి మీద పడటంతో పుట్టిందే ఉసిరి అన్నది ఓ కథనం. ఏది సకల మానవాళిని రక్షిస్తుందని విశ్వసిస్తారు. వృద్ధాప్యాన్ని దరిచేరనివ్వని ఔషధ మొక్కల్లో ఉసిరికి ఉసిరే సాటి అని చెబుతుంది చరకసంహిత. అందుకే ప్రతి వ్యక్తి తన జీవితకాలంలో ఐదు ఉసిరి చెట్లు నాటాలని చెబుతుంటారు. సూత మహర్షి మనులందరితతో కూడి నైమి శారణ్యంలో కార్తీక పౌర్ణమి నాడు ఉసిరి చెట్టు క్రింద వనభోజనాలను చేసినట్లు కార్తీక పురాణంలలో వర్ణించబడింది. ఉసిరి చెట్టు అనేక ఔషధ గుణాలను కలిగిన వృక్షం. దామోదరునికి(శ్రీహరికి) అత్యంత ప్రీతిపాత్రమైన వృక్షం. అందుకే వనభోజనాలకు ఉసిరి చెట్టు నీడ శ్రేష్టం వనభోజనాల ప్రారంభానికి ముందు ఉసిరి చెట్టు మొదట్లో విష్ణుమూర్తి పటాన్ని లేదా విగ్రహాన్ని ఉంచి పూజించి ఆ తర్వాత ఆనందంగా పెద్దలు, పిల్లలు బంధువులు, మిత్రులతో కలిసి వనభోజనాలు చేస్తారు. శ్రీకృష్ణ భగవానుడు తన సోదరుడు బలరాముడి తోను, తోటి గోప బాలకులతో కలిసి ఉసిరి మొదలైన మహా వృక్షాల నీడన యమునా నదీ తీరాన. బృందావనంలో అత్యంత ఆనందంగా వనభోజనాలను చేశాడని భాగవతంలో వర్ణించడింది. ఉసిరిచెట్టు క్రింద శ్రీమహావిష్ణువును ఉసిరికాయలతో దీపారాధన చేసేవారని చూడటానికి యమునికి కూడా శక్తి చాలదట. ఉసిరి చెట్లు ఉన్న తోటలో వనభోజనాలు చేస్తే వారి మహాపాతకాలు సైతం తొలగిపోయి ధాత్రి అంటే ఉసిరిక. ఉసిరక లక్ష్మీదేవికి ఆవాసమై ఎంతో ఇష్టమైంది. కార్తీకమాసంలో ఈ ఉసిరిక వృక్షం క్రింది భోజనం చేయడం ఎంతో అదృష్టాన్నిస్తుంది. ఉసిరి వృక్షం మొదట్లో ధాత్రిదేవిని చెప్పారు. దామోదర స్వామిని పూజించి మధుర పదార్థాలను నివేదించాలి. బంధుమిత్రులతో కలిసి ఉసిరిక చెట్టు ఉన్న వనంలో భోజనాలు చేయడం వనభోజనాలుగా ప్రసిద్ధి. ఉసిరి చెట్టు మీద ఈ కార్తీకమాసంలో నారాయణుడుంటాడని అందుకనే ఆ చెట్టుని ధాత్రి నారాయణుడుగా భావించి పూజ చేయాలని చెప్పారు. శాస్త్రాల్లో చెప్పారు. ఉసిరి చెట్టుకి 8 వైఉలా దీపాలు పెట్టి 8 ప్రదక్షిణలు చేయాలని, ఈ ఉసిరి పత్రితో విష్ణువుకి పూజ చేయాలని పెద్దలు అంటుంఆరు. ఈ కాలంలోనే ఉసిరికాయలు బాగా వస్తాయి. ఉసిర మన ఆరోగ్యానికి సంజీవని లాంటిది. రోజు ఉసిరి ఏదో ఒక రూపంలో మనం తినాలి. ఇందులో షడ్రుచుల్లోని చేదు తప్ప మిగతా ఐదు రుచులు ఉన్నాయి. ఇది మన జీర్ణశక్తిని కాపాడుతుంది. మన శరీర ఉష్ణోగ్రత తగ్గిస్తుంది. శరీంలో సమతుల్యం తీసుకొస్తుంది. ఈ చెట్టుగాలి కూడా చాలా మంచిది. అందుకే ఈ నెలలో ఈ చెట్టు దగ్గర దీపాలు, పూజలు, ప్రదక్షిణలు వన భోజనాలు అంటూ ఎక్కువసేపు ఈ చెట్టు దగ్గర గడపాలని చెప్పారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## నల్ల చట్టాలు నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలి

కారేపల్లి నవంబర్ 23 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం అమలు చేయనున్న నల్ల చట్టాలను కార్మికులకు ప్రయోజనం చేకూరని నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా కార్యదర్శి వై ప్రకాష్ అన్నారు. సంయుక్త కిసాన్ మోర్చా ఎస్ కే యం రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా మండల పరిధిలోని పేరుపల్లి గ్రామంలో శనివారం కేంద్ర ప్రజా వ్యతిరేక విధానాలపై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ప్రకాష్ మాట్లాడుతూ మోడీ రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా 26న జిల్లా కేంద్రంలో జరిగే నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. లక్షలాదిమంది రైతుల కార్మికులతో 13 నెలల పాటు సాగిన వీరోచిత ఢిల్లీ రైతాంగ ఉద్యమంలో 800 మంది అమరులైన ఉద్యమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీదేశ ప్రజలకు క్షమార్పణలు తెలపాలన్నారు. రైతులకు కార్మికులకు నష్టదాయకమైన చట్టాలను రద్దు చేస్తానని ఎం ఎస్ పి పంటల గిట్టుబాటు ధర చట్టం అమలు చేస్తానని పార్లమెంట్ సాక్షిగా లిఖితపూర్వకంగా రాసి ఇచ్చి వాటిని రద్దు చేయలేదని విమర్శించారు. దేశంలో ఉన్న అన్ని వర్గాల ప్రజలను మోసం చేసి తిరిగి అట్టి చట్టాలను మరల దొడ్డి దారిన ప్రవేశపెట్టి అమలకు పూనుకున్నాడని ఆరోపించారు. ఎన్నో త్యాగాలతో సాధించుకున్న రైతు కార్మిక చట్టాలను రద్దు చేస్తూ దేశంలో ఉన్న అన్ని రకాల ప్రభుత్వ పరిశ్రమలను భూములను బహుళ జాతి కంపెనీలకు బడ పారిశ్రామికవేత్తలకు తాకట్టు పెట్టినాడని తెలిపారు. దీని మూలంగా అన్ని వర్గాల ప్రజలు తీవ్ర సంక్షోభానికి గురి అయ్యి బజారున పడి పరిస్థితికి వచ్చిందని సాధించుకున్న హక్కులను చట్టాలను కాపాడుకొనుటకై అన్ని వర్గాల ప్రజలు ఐక్యమై ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. అందులో భాగంగా ఎస్ కే యం ఆధ్వర్యంలో ఈనెల 26న ఖమ్మం కలెక్టరేట్ ముందు జరిగే నిరసన ధర్నా కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరినారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలి సంఘం ఏఐకేఎంఎస్ మండల నాయకులు అలెం గురవయ్య చంద్రయ్య బైరుమల లక్ష్మయ్య వై జానకి సుగుణ కోటక్క మంగమ్మ నాగేశ్వరరావు కోటయ్య సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## వేద పాఠశాలలో రుద్రాభిషేకం, స్త్రీలకు శ్రీమంతం



వైరా, నవంబర్23,ప్రభాతవార్త: వైరాలోని శ్రీహరిహరసుత అయ్యప్ప క్షేత్రం సమీపంలో ఉన్న శ్రీసత్యసాయి వేదపాఠశాల నందు భగవాన్ శ్రీసత్యసాయి బాబా వారి 99వ జన్మదినోత్సవ వేడుకలు సందర్భంగా స్వామి శ్రీసత్యసాయి సేవా స వి ం తి ఆధ్వ్రనయంలో మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, గోసేవ, భజన, హారతి, తీర్థప్రసాదం, కేక్ కటింగ్, ఐదుగురు గర్భిణీ మహిళలకు శ్రీమంతం కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఐదుగురు నిరుపేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవరర్నర్ డాక్టర్ కాపఆ మురళీకృష్ణ, వైరా లయన్స్‌క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు, కన్యదారి హనుమాయమ్మ, సత్యసాయి సేవా సమితి కన్వీనర్ జిల్లా కార్యవర్గ సభ్యులు, భజన మండలి కన్వీనర్లు, కార్యవర్గ సభ్యులు, మహిళా సభ్యులు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.



## తల్లాడ ఆసుపత్రిని తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కళావతి బాయి



తల్లాడ, నవంబర్ 23, ప్రభాతవార్త

తల్లాడ ఆసుపత్రిని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కళావతి బాయి శనివారం తనిఖీ చేశారు. ఆసుపత్రిలో మందులు నిల్వ, రోజు వారీ రోగులకు ఇచ్చే మందులను ఫార్మాసిస్ట్ ఆన్‌లైన్‌లో జాప్యం చేయడాన్ని జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ శుక్రవారం తనిఖీ చేసి, మెమో జారీచేయడంతో పాటు సత్వరణ విచారణ జరపాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారికి ఆదేశించడంతో శనివారం తల్లాడ వచ్చారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ రత్న మనోహర్, ఫార్మాసిస్ట్ శ్రీనివాసరావు, స్టాఫ్ నర్స్ కళావతిని ప్రశ్నించారు. సిబ్బంది పనితీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సిన వైద్యాధికారి నిర్లక్ష్యం చేస్తే ఎలా అని ప్రశ్నించి భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలని కోరినట్లు తెలిసింది. ఇప్పటికైనా త్వరితగతిన ఆన్‌లైన్ ప్రక్రియ పూర్తి చేయాలని కోరారు. ఈ మేరకు మెమోపై వైద్యాధికారి రత్న మనోహర్ శనివారం జిల్లా వైద్యాధికారికి అందజేసినట్లు తెలిసింది. ఇప్పుడిప్పుడే గతంలో జరిగిన సంఘటనలు కనుమరుగవుతున్న తరుణంలో అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీతో వైద్య సిబ్బంది అవాక్కయ్యారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి డివిజన్ అదనపు వైద్యాధికారి డాక్టర్ సీతారాం, జిల్లా వ్యాధినిరోధక టీకా అధికారి డాక్టర్ చంద్రనాయక్ పాల్గొన్నారు.

## మహారాష్ట్రలో బీజేపీ కూటమి విజయంపట్ల హర్షం



కూసుమంచి, నవంబర్ 23 (ప్రభాతవార్త) : మహారాష్ట్రలో బీజేపీ కూటమి విజయం పట్ల నాయకుల సంబురాలు అంబరాన్నంటాయి. కూసుమంచి మండలకేంద్రంలో బీజేపీ నాయకుడు గుండా ఉపేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంచుకుని వేడుక చేసుకున్నారు. ఈ సందర్భంగా గుండా ఉపేందర్‌రెడ్డి మాట్లాడుతూ దేశంలో రోజురోజుకు నరేంద్రమోడీ సారథ్యంలో బీజేపీ అన్ని రాష్ట్రాలలో విజయం సాధిస్తుందని అన్నారు. కాంగ్రెస్ అమలు కాని హామీలు, గ్యారెంటీలు ప్రకటించినా మహారాష్ట్ర ప్రజలు నమ్మలేదన్నారు. రాబోయే రోజులలో తెలంగాణ రాష్ట్రంలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలలో కూడా భారతీయ జనతాపార్టీ ఘనవిజయం సాధిస్తుందని జోస్యం చెప్పారు. రానున్న రోజులలో తెలంగాణలో బీజేపీదే అధికారం అన్నారు. మహారాష్ట్ర ప్రజలకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి వడ్డెంపూడి నరేష్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గడ్డం వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు బెల్లం మురళి, మహేందర్‌నాయక్, బద్దం వెంకటరెడ్డి, దాసరి దుర్గయ్య, గుంజ ఉపేందర్, పిట్టల వేణు, గుండా విజయ్‌పాల్‌రెడ్డి, కే గోపి తదితరులు పాల్గొన్నారు.

## సర్వే ఆన్‌లైన్ ప్రక్రియను పరిశీలించిన ఆర్డిఓ

తల్లాడ, నవంబర్ 23, ప్రభాతవార్త

ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కుటుంబ సమగ్ర సర్వే ఆన్‌లైన్ ప్రక్రియను కల్లూరు ఆర్డిఓ ఎల్. రాజేందర్ గౌడ్ పరిశీలించారు. శనివారం మండల పరిషత్, తహశీల్దార్ కార్యాలయాలలో ప్రక్రియను పరిశీలించి, పలు సూచనలు చేశారు. ఎలాంటి దోషాలు లేకుండా ఆన్‌లైన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. ఏమైనా అనుమానాలుంటే సిబ్బందిని అడిగి తెలుసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఏ. వనజ, గిర్దావర్లు ఎం. భాస్కర్, ఖాజా



మొయినుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# జే.వి.ఆర్ ఓసి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

సత్తుపల్లి నవంబర్ 23 ప్రభావత వా ర్త

సత్తుపల్లి పట్టణంలో జే.వి.ఆర్ ఓపెన్ కాస్ట్ ఉద్యోగుల పలు సమస్యలు పరిష్కరించాలని కొత్తగూడెంఏరియా ఉపాధ్యక్షులు రజాక్ సూచనలు మేరకు ఐ.ఎన్.టి.యు.సి బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్ అధ్యక్షతన ఫిట్ సెక్రటరీ రామారావు ఆధ్వర్యంలో గని మేనేజర్ నరసింహారావుకు శనివారం వినతి పత్రం అందజేశారు. క్రాంతికుమార్ మాట్లాడుతూ సింగరేణి సంస్థ కు సత్తుపల్లి గనులు తలమానికమని తెలియజేశారు. సింగరేణి సంస్థ వార్షిక లక్ష్యంలో జే.వి.యర్ ఓసి ఉత్పత్తి లక్ష్యం 12 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తికి ఐ.ఎన్.టి.యు.సి యూనియన్ యాజమాన్యానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. అదేవిధంగా ఉద్యోగుల పలు సమస్యలు పరిష్కారానికి యాజమాన్యం కృషి చేయాలని క్రాంతి కుమార్ కోరారు. ముఖ్యంగా జే.వి.ఆర్ ఓసీలో ప్రతి డిపార్ట్మెంట్లో ఐ.ఈ.డి



నామ్స్ ప్రకారం మ్యాన్ పవర్ ఏర్పాటు చేయాలని కోరారు. జే.వి.ఆర్ ఓసి లో సూపర్వైజర్ స్టాఫ్ ( ఓవర్ మెన్ ) రూమ్ ఎక్స్టెన్షన్ చేపించాలని , జె.వి.ఆర్ ఓసి లో ప్రస్తుతం ఉన్న మిషనరీ డంపర్లు , శవల్స్ , మోటర్ గ్రేడర్ , క్రేన్స్ , వాటర్ టాంకర్స్ అత్యధిక గంటలు నడిచాయని , కొన్ని మిషనరీలు సర్వేడ్ ఆఫ్ దగ్గరలో ఉన్నాయని తెలియజేశారు. అత్యధిక ఉత్పత్తి తీస్తున్నటువంటి జే.వి.ఆర్ఓసిలో నూతనంగా డంపర్లు , శవల్స్ ఇతర హెచ్.ఇ.ఎం.ఎం మిషనరీ కొనుగోలు చేయాలని యాజమాన్యాన్ని క్రాంతికుమార్ కోరారు. వర్క్ షాప్ లో మెకానికల్ ఫోర్ మెన్ నియమించాలని , టెక్నీషియన్స్ , హెల్పర్స్ , ఈపి గ్రేజర్స్ , ఈపీ హెల్పర్స్ , యాక్టింగ్ ఉద్యోగులకు ప్రమోషన్స్ ఇవ్వాలని ఆయనకోరారు. జె.వి.ఆర్ ఓసి నుండి అత్యధిక ఉత్పత్తి సాధిస్తున్నటువంటి ఉద్యోగులకు స్పెషల్ ఇన్సెంటివ్ ఇప్పించాలని కోరారు. ప్రధాన రహదారి నుండి జే.వి.ఆర్ ఓసి మెయిన్ గేట్ వరకు సెంట్రల్ లైటింగ్ , డివైడర్ తో కూడిన డబుల్ అప్రోచ్ రోడ్డు ఏర్పాటుకు కృషి చేయాలని యాజమాన్యాన్ని క్రాంతికుమార్ కోరారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి గని మేనేజర్ నరసింహారావు స్పందిస్తూ తమపై అధికారుల దృష్టికి తీసుకెళ్లి సాధ్యమైనంత త్వరగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జె.వి.ఆర్ ఓసి సంక్షేమ అధికారి దేవదాస్ , ఐ.ఎన్.టి.యు.సి నాయకులు , కార్యకర్తలు , ఉద్యోగులు పాల్గొన్నారు.





**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

# ఈనెల 26న కలెక్టరేట్ ముందు ధర్నా

సత్తుపల్లి నవంబర్ 23 ప్రభాతవార్త

కేంద్ర పాలకుల కార్పొరేట్ అనుకూల ఆర్థిక విధానాల వలన దేశంలో ప్రజలు రైతులు కార్మికులు అనేక కష్టాలు ఎదుర్కొంటున్నారని తీవ్రంగా నష్టం జరుగుతుందని అన్ని పంటలు మద్దతు ధర వ్యవసాయ ఖర్చుకు 50 శాతం అదనంగా జోడించి అమలు చేయాలని రుణమాఫీ చట్టం చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 26న కలెక్టరేట్ ముందు జరుగు ధర్నాను జయప్రదం చేయాలని అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంగం రాష్ట్ర నాయకులు బీరెల్లి లాజర్, డివిజన్ అధ్యక్షుడు గంట శ్రీనివాస్ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు జాజిరి శ్రీను, వ్య వసాయ కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దండు ఆదినారాయణ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక నీలం రామచంద్రయ్య భవనంలో జరిగిన కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల సమావేశం గిగిది। జిల్లా నాయకులు అమర్లపూడి శరత్, ఏఐటీయూసీ జిల్లా నాయకులు రామకృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక నల్ల చట్టాలను అమలు చేయడం కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయని దీనికి వ్యతిరేకంగా దేశంలో రైతులు అనేక ఉద్యమాలు నిర్వహించి దేశ రాజధాని చుట్టూ రైతులు 13 నెలలు శ్రమించి ఉద్యమం నిర్వహించారని రైతు ఉద్యమంతో కేంద్ర ప్రభుత్వం వెనక్కి తగ్గిందని బిజెపి మళ్లీ అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయాలని ప్రయత్నాలు జరుపుతుందని వారు అన్నారు. మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు కార్మిక కోడ్స్ వల్ల కనీస వేతనం ఉద్యోగ భద్రత సామాజిక భద్రత ఎనిమిది గంటల పని దినం ట్రేడ్ యూనియన్ హక్కు వంటి హామీలను రద్దు చేస్తున్నారని, ఈ నాలుగు లేబర్ కోడును రద్దు చేయాలని కార్మిక సంఘాలు సంవత్స రాలుగా పోరాడుతున్న కేంద్ర బిజెపి ప్రభుత్వం పట్టించుకోకుండా వాడిని



అమలు చేయడం కోసం పూనుకుంటుందని వారు అన్నారు. అన్ని పంటల ఉత్పత్తి ఖర్చుకు 50 శాతం కలిసి మద్దతు ధరలను ప్రకటించాలని చట్టబద్ధ కొనుగోలు హామీ ఇవ్వాలని, నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలి, కాంట్రాక్టర్ విధానాన్ని నిషేధించాలని, రైతులందరికీ పూర్తిగా పంట రుణాలను మాఫీ చేయాలని కనీస వేతనం నెలకు 26000 లు, పెన్షన్ రూ 10000 ,అందరికీ ఇవ్వాలని, గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని 200 రోజులు అమలు చేయాలి రోజుకు వేతనం 600 రూపాయలు ఇవ్వాలని, వ్యవసాయ కార్మికులకు కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కొరస వెంకటేష్, సున్నం కృష్ణ, కృష్ణ, తెలంగాణ రైతు సంఘం నాయకులు కుమారస్వామి, సన్మానరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రియాంక గాంధీ గెలుపు పట్ల ఎమ్మెల్యేహర్షం

సత్తుపల్లి నవంబర్ 23 ప్రభాత వా

కేరళ లో వయనాడ్ పార్లమెంట్ ఉపఎన్నికల్లో శనివారం జరిగిన ఓట్లు లెక్కింపులో కాంగ్రెస్ అభ్యర్థి ప్రియాంక గాంధీ ఘనవిజయం సాధించడం పట్ల సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ కుమార్ లు హర్షం వ్యక్తం చేశారు మొదటి సారి ప్రత్యక్ష రాజకీయాల్లో ఆరెగంట్రం చేసిన ప్రియాంక గాంధీ అత్యధిక మెజరిటీతో విజయం సాధించడం పట్ల అక్కడి ప్రజలు గాంధీ కుటుంబం పట్ల, నెహ్రూ వారసత్వం పట్ల ఎంత విధేయత చూపుతున్నారో మరో మారు నిరూపితం అయిందని ఎమ్మెల్యే దంపతులుఆశాభావం వ్యక్తం చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి న్యాయ బద్ధంగా గెలవలేదని ఆరోపించారు. దీనికి నిదర్శనమే ఎంతో విద్యా వంతులైన కేరళ ప్రజలు కాంగ్రెస్ కు అండగా ఉండటంతో తెలుస్తుందని అన్నారు. రాజ్యాంగ పరిరక్షణ కు గాంధీ కుటుంబంతోనే సాధ్యం అని కేరళ ప్రజలు విశ్వసిస్తున్నారని తెలిపారు. ప్రియాంకా గాంధీ కి నాలుగు లక్షల ఓట్ల అత్యధిక మెజారిటీ ఇచ్చి గెలిపించిన వయనాడ్ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా జార్ఖండ్ రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో జే యం యం కాంగ్రెస్ కూటమి అత్యధిక స్థానాలు సాధించి అక్కడ ప్రభుత్వాన్ని ఏర్పాటు కు కాంగ్రెస్ పార్టీ తరఫున ఇన్చార్జి గావెళ్ళిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లుబట్టి విక్రమార్క కాంగ్రెస్ కూటమి రావడానికి కృషి చేసిన నందుకు ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ అభినందనలు తెలిపారు

## ఏఎంసీ చైర్మన్ సన్మానించిన శాట్ డైరెక్టర్ బృందం



సత్తుపల్లి నవంబర్ 23 ప్రభాతవా ర్త

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన చట్టం ఉపాధి హామీ పథకంలో అవినీతి, అక్రమాలు, జరగకుండా పేదలకు న్యాయం జరగాలనె ఉద్దేశ్యంతో భారత దేశంలో ఎక్కడా లేని విధంగా దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ।తిళీ ఆఫీసర్ డైరెక్టర్ గా, ఏర్పాటు చేసిన సాట్,(సొసైటీ ఫర్ సోషల్ ఆడిట్ అకౌంట్ బులిటి అండ్ ట్రాన్స్పరెన్సీ) సంస్థలో మాతోపాటు స్టేట్ రిసోర్స్ పర్సన్ గా పనిచేసిన అంబేద్కర్ వాది, సత్తుపల్లి శాసనసభ్యులు శ్రీ మట్టా రాగమయి దయానంద్ ల ముఖ్య అనుచరుడు, శ్రీ దోమ ఆనంద్ బాబు, సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమితులైన సందర్భంగా, ఆయన సహచరులు డా.ఏడుకొండలు, శ్రీ శ్యాం బాబు, శ్రీ వెంకన్న, ఖమ్మం శ్రీ పురుషోత్తం, జర్నలిస్ట్ శ్రీ గణేష్ తో కలిసి శ్రీ ఆనంద్ బాబుని శనివారంసన్మానించి, అభినందనలు తెలియజేయడం జరిగింది. తనకు లభించిన ఈ అవకాశంతో రైతుల పక్షపాతిగా, రైతులకు న్యాయం చేయాలని, భవిష్యత్తులో ఇంకా ఉన్నతమైన పదవులు అధిరోహించేలా నీ కార్యచరణ ఉండాలని కోరడం జరిగింది

## హిందుత్వం పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారు:నున్నా



పెనుబల్లి, నవంబర్ 23, ప్రభాతవార్త:

ఈ నెల 26న జరగనున్న సిపిఎం సత్తుపల్లి డివిజన్ మహాసభలు పెనుబల్లిలో జరగనున్నాయని, ఈ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. నూతనంగా ఏర్పడనున్న డివిజన్ మహాసభలు ప్రజా సమస్యల పరిష్కారం కోసం దోహదపడుతున్నాయన్నారు. ప్రపంచ వ్యాప్తంగా కమ్యూనిస్టుల ప్రాబల్యం పెరుగుతోందని, బిజెపి అధికారంలో ప్రజలపై రకరకాల భారాలు మోపి ఎన్నికల ముందు హిందుత్వం పేరుతో ప్రజలను దగా చేసి ఓట్లు కాజేసి రైతులు, కార్మికులు, ప్రజలను తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురి చేస్తుంద న్నారు. అన్ని వర్గాల ప్రజల సమస్యల పరిష్కారం కోసం సిపిఎం ఎల్లవేళలా పనిచేస్తుందన్నారు. భవిష్యత్ కర్తవ్యాలతో మున్ముందుకు సాగేం దుకు నిర్వహించే మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు మాచర్ల భారతి, జిల్లా కమిటి సభ్యులు చలమాల విఠల్రావు, మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు, నల్లమల ప్రతాప్, తడికమళ్ళ చిరంజీవి పాల్గొన్నారు.

## పేద మహిళలకు చీరలు పంపిణి



పెనుబల్లి, నవంబర్ 23, ప్రభాతవార్త

మండల పరిధిలోని కరాలపాడులో శనివారం ఏర్పాటు చేసిన జినుగు ప్రసాదరావు వర్ధంతి సభకు సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ హాజరై జినుగు ప్రసాదరావు కుటుంబ సభ్యులతో కలిసి పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దివంగత జినుగు ప్రసాదరావు గ్రామానికి చేసిన సేవలు మరువలేనివని అన్నారు. గ్రామంలో మహిళల పట్ల ప్రసాదరావు కుటుంబ సభ్యులకు ఉన్న ప్రేమను అభినందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడికి చేరేలా తమ వంతు కృషిచేస్తానని, నియోజకవర్గంలోని ప్రజలందరికీ అన్ని వేళలా అందుబాటులో ఉంటానని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జినుగు ప్రతాప్, మండల నాయకులు సోమరాజు సీతారామారావు, కేసర శ్రీనివాసరెడ్డి, బుక్కా కృష్ణవేణి, మేకతొట్టి కాంతయ్య, మాజీ సర్పంచ్, గ్రామ మాజీ సర్పంచ్ సాతులూరు శ్రీనివాసరావు, జినుగు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## జార్ఖండ్ రాష్ట్రంలో కాంగ్రెస్ కూటమి గెలుపు పట్ల హర్షం

కల్లూరు, నవంబర్ 23, ప్రభాతవార్త



జార్ఖండ్ రాష్ట్రంలో కాంగ్రెస్ కూటమి గెలుపు పట్ల కల్లూరు మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు శీలం బ్రహ్మారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జార్ఖండ్ రాష్ట్రానికి ఎన్నికల ఇంఛార్జిగా పనిచేసిన కూటమి గెలుపుకు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తీవ్రంగా కృషిచేశారన్నారు. మరో వైపు కేరళలోని వాయనాడేలో ప్రియాంక గాంధి అత్యధిక మెజార్టితో గెలవడం పట్ల గెలిపించిన జార్ఖండ్ ప్రజలకు బ్రహ్మారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రభుత్వాలు చెరుకు సాగును నిర్వీర్యం చేస్తున్నాయి





*నేలకొండపల్లి, నవంబర్ 23 ప్రభాతవార్త:*

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెరుకు సాగును నిర్వీర్యం చేస్తున్నాయని తెలంగాణ చెరుకు రైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొంతు రాంబాబు తీవ్రంగా ధ్వజమెత్తారు. శనివారం మూటాపురం-మల్లేపల్లి గ్రామాల మధ్యన గల బివికేఆర్ గార్డెన్స్ నందు తెలంగాణ చెరుకు రైతుల రాష్ట్ర సదస్సు జరిగింది. ఈ సదస్సులో ముఖ్యఅతిధి బొంతు రాంబాబు మాట్లాడుతూ చెరుకు రైతుల పట్ల పాలక ప్రభుత్వాలు తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోన్నాయని ఫలితంగా చెరుకు సాగుకు రైతులు దూరమౌతున్నారని ఆయన ఆరోపించారు. కేంద్రంలో ప్రధాన మంత్రి నరేంద్రమోడి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత చెరుకు రైతుల పరిస్దితి మరింత దయనీయంగా మారిందని ఆయన అన్నారు. చెరుకు రికవరీ పేరుతో మద్దతు ధరలు తగ్గించి రైతులను దగా చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేసారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న అసమర్ధ విధానాల వలన చెరుకు సాగు గణనీయంగా తగ్గిందని ఆయన చెప్పారు. రాష్ట్ర ంలోని కాంగ్రేస్ ప్రభుత్వం చెరుకు రైతుల పట్ల, సాగు పట్ల తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆయన ఆరోపించారు. కొన్ని పంటలకు బోనస్ ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెరుకు పంటకు బోనస్ ప్రకటించకుండా వివక్ష చూపుతున్నారని ఆయన విమర్శించారు. ఖమ్మం జిల్లాలో చెరుకు సాగుకు అనుకూలమైన భూములు ఉన్నప్పటికి వాటిలో జిల్లాకు చెందిన వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆయిల్‌ఫామ్ సాగుకు ప్రోత్సాహల పేరుతో రైతులను పురమాయించడం వలన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం, చెరుకు మిల్లులు, పరిశోధనా సంస్దల భాగస్వామ్యంతో చెరుకు సస్యరక్షణ చర్యలకు అవసరమైన కార్యాచరణను రూపొందించి చెరుకు రైతాంగాన్ని ఆదుకోవాలని ఆయన చెప్పారు. రైతు వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న పాలక ప్రభుత్వాలకు వ్యతిరేకంగా రైతులు ఐక్యంగా ఉద్యమించాలని ఆయన పిలుపు నిచ్చారు. చెరుకు రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి రచ్చ నర్సింహరావు అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మాదినేని రమేష్, రాష్ట్ర నాయకుడు ఎం.శోభన్ ప్రసంగాంచారు. అనంతరం 12 మందితో కూడిన తెలంగాణ రాష్ట్ర చెరుకు రైతుల సంఘం కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ నూతన రాష్ట్ర కమిటి అధ్యక్షుడుగా జివన్ గోపి, బొంతు రాంబాబుతో పాటు సభ్యులుగా రచ్చ నర్సింహరావు, తోటకూరి రాజశేఖర్, విజయపాల్‌రెడ్డి, మోతీరాంనాయక్, ఎం.గంగాధర్, ఇమ్మడి సుధీర్, యలమద్ది లెనిన్, రాసాల కనకయ్యలను ఏక గ్రీవంగా ఎన్నున్నారు. ఈ సమావేశంలో చెరుకు రైతుల సంఘం నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, మల్లెల సన్మంతరావు, బిక్కసాని గంగాధర్, ఇంటూరి అశోక్, భూక్య కృష్ణ, కట్టెకోల వెంకన్న, ఎడవల్లి రమణారెడ్డి, డేగల వెంకటేశ్వరరావు, పగిడికత్తుల నాగేశ్వరరావు, బాల్‌రెడ్డి, వాసిరెడ్డి వరప్రసాదు, మట్టపల్లి అంజయ్య, యలమద్ది వెంకటేశ్వర్లు, ఆలగడప అంజయ్య, బలుసు హనుమంతరావు, గురజాల వెంకటేశ్వర్లు, నర్సయ్య, రాధాకృష్ణ, వీరయ్య, వీరస్వామి, గన్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రేస్ విజయోత్సవ సంబరాలు



*నేలకొండపల్లి, నవంబర్ 23 ప్రభాతవార్త:*

వాయనాడ్‌లో ప్రియాంకగాంధీ అత్యధిక మెజార్టీతో గెలవడంతో పాటు జార్ఖండ్ రాష్ట్రంలో కాంగ్రేస్ పార్టీ విజయం సాధించడం పట్ల ఆనందోత్సహలను వ్యక్తం చేస్తూ కాంగ్రేస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు శనివారం నేలకొండపల్లి నందు ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్బంగా స్దానిక పిఎస్సార్ సెంటర్ నందు వారు భాణాసంచా కాల్చుతూ ఉత్సాహంగా నినాదాలు చేసారు. కాంగ్రేస్ పార్టీని నమ్మి ఓట్లేసిన వాయనాడ్, జార్ఖండ్ ప్రజలకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, కాంగ్రేస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు బొడ్డు బొందయ్య, కాంగ్రేస్ సేవాదళ్ పాలేరు నియోగకవర్గం కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, ఏఎంసి మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, మాజీ సర్పంచ్ వంగవీటి నాగేశ్వరరావు, బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షుడు జెర్రిపోతుల సత్యనారాయణ, యువజన కాంగ్రేస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ, మండల కాంగ్రేస్ నాయకులు గుడిబోయిన వెంకటేశ్వర్లు, వడ్డే జగన్, మీసా నాగేశ్వరరావు, ఈవూరి శ్రీనివాసరెడ్డి, లిక్కి వీరబాబు, కడియాల నరేష్, కమలాకర్, సోమనబోయిన సాయినవీన్, షేక్.యాకూబ్, షేక్.సైదా, మెహబూబ్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

## వరికొయ్యలు తగులబెడితే భూసారం తగ్గుతుంది



*కూసుమంచి, నవంబర్ 23 (ప్రభాతవార్త) :*

రైతులు వరికొయ్యలు తగులబెడితే భూమి సారం తగ్గుతుందని కూసుమంచి ఏడీఏ సరిత, ఏవో వాణి అన్నారు. శనివారం కూసుమంచి మండలం జుజ్జులరావుపేట గ్రామంలో వరికొయ్యలు తగులబెడుతున్న రైతుల వ్యవసాయ క్షేత్రాలకు వెళ్లి అవగాహన కల్పించారు. అలా చేయడం వల్ల భూమిలో సేంద్రీయ కర్బన శాతం తగ్గి కొంతకాలానికి భూమి నిస్సారంగా మారుతుందని తెలిపారు. ఒక టన్ను వ్యర్థాలను కాలబెడితే 60కిలోల కార్బన్ మోనాక్సైడ్, 1400కిలోల కార్బన్‌డయాక్సైడ్ వాతావరణంలో కలిసిపోతుందన్నారు. తద్వారా వాయుకాలుష్యం విపరీతంగా పెరుగుతుందని తెలిపారు. భూమిలో ఉన్న ఉపయోగకరమైన సూక్ష్మజీవులు చనిపోతాయని, భూమిలో తేమశాతం తగ్గుతుందని అన్నారు. కావున రైతులందరూ వరిపంట అవశేషాలను తగులబెట్టకుండా కలియదున్నడం మంచిదని సూచించారు. త్వరగా కుళ్లిపోవాలంటే సింగిల్ సూపర్ పాస్ఫేట్ లేదా డీకంపోజర్లు వంటివి వాడి కలియదున్నడం ఉత్తమం అని తెలియజేశారు. అనంతరం మల్లేపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. కార్యక్రమంలో వారితో పాటు ఏఈవోలు సాయిరాం, వంశీ రైతులు పాల్గొన్నారు.

## మామిడి రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

### పాలేరు డివిజన్ ఉద్యానవన అధికారిణి పీ అపర్ణ



*కూసుమంచి, నవంబర్ 23 (ప్రభాతవార్త) :*

మామిడితోటలు సాగుచేస్తున్న రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని పాలేరు డివిజన్ ఉద్యానవన శాఖ అధికారిణి పీ అపర్ణ సూచించారు. శనివారం ఆమె పాలేరు డివిజన్ మామిడి సాగుచేసే రైతులనుద్దేశించి పలు సూచనలు చేశారు. రానున్న డిసెంబర్ మాసంలో మామిడి పంటలో యాజమాన్య పద్ధతులు పాటించాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాలేరు డివిజన్‌లో 2240ఎకరాలలో మామిడిసాగు చేస్తున్నారని తెలిపారు. డిసెంబర్ నెలలో చేపట్టే యాజమాన్య, సస్యరక్షణ చర్యలపైనే దిగుబడి ఆధారపడి ఉంటుందని తెలిపారు. ఆమె సూచించిన ప్రకారం రైతులు పాటించాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె పలు సూచనలు చేశారు.1 మామిడిలో పూముగ్గలను ఉత్తేజపరిచి వెంటనే తెప్పించడంకోసం, ఆడపూలవాతం పెంచడానికి పొటాషియం నైట్రేట్ 10గ్రాములు (మల్టీ కే)తో పాటు బోరాన్ 2గ్రాములు ఒకలీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలని తెలిపారు. మామిడిపూత రాకముందు డిసెంబర్ నెలలో తేనెమంచు పురుగులు చెట్ల మొదళ్లలో కొమ్మల బెరళ్లలో దాగి ఉంటాయి పూతసమయానికి చెట్టుపైకి ఎగబాకి పూగుత్తులను ఆశించి నష్టపరుస్తాయి.2 కాబట్టి ఈ దశలోనే తెనెమంచు పురుగులను నివారించుటకు ఆసిఫేట్ 1.5గ్రాములు లీటరు నీటికి లేదా క్లోరిపైరిఫాస్ 2.5మి.లీ.లీటరునీటికి నువాన్ అనే మందును (0.5మి.లీ.లీటరు నీటికి) కలిపి పిచికారీ చేయాలని సూచించారు.3 పూత ప్రారంభదశలో ఉన్నప్పుడు ఇమిడాక్లోప్రిడ్ (0.5మి.లీ లేదా లీటర్ నీటికి) లేదా థాయోమిథాకాసామ్ (0.4గ్రా లీటర్ నీటికి) మందును నీటిలో కరిగే గంధకాన్ని (3గ్రా లేదా లీటర్ నీటికి) కలిపి పిచికారీ చేసి తెనెమంచు పురుగును, బూడిద తెగులును అరికట్టవచ్చని తెలిపారు. రైతులు ఈ మందులు పిచికారీ చేస్తే ఈ చీడలనఉంచి పూత నష్టపోకుండా జాగ్రత్త పడవచ్చునని ఆమె తెలిపారు. లేనియెడల పూత రాలిపోవడం, పిందె సరిగా ఏర్పడకపోవడం వంటి సమస్యలు వస్తాయని హెచ్చరించారు

## ఘనంగా ఆర్ఎస్ ప్రవీణకుమార్ జన్మదిన వేడుకలు

*కూసుమంచి, నవంబర్ 23 (ప్రభాతవార్త) :*

బీఆర్ఎస్ నాయకుడు, మాజీ ఐపీఎస్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ జన్మదిన వేడుకలు తిరుమలాయపాలెం మండలకేంద్రంలో ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ మండల నాయకుడు పోలెపొంగు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. పోలీస్ డిపార్టమెంట్‌లో ఉండి ఆడవులలో ఉన్న అన్నలను జనజీవన స్రవంతిలో కలవాలని వారిని మార్చిన గొప్ప మానవతావాది ప్రవీణ్‌కుమార్ అన్నారు. ఎందరో విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దిన ఆదర్శవంతుడు అని వారు అన్నారు. విద్యార్థులను యూనివర్సిటీలలోకి చేర్పించిన గొప్పజ్ఞాని అని అన్నారు. ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ నాయకత్వం బలపరిచి ఆయనకు అండగా నిలవాలని సూచించారు. ఆయన విద్యార్థుల శ్రేయస్సుకోసం ముందస్తు పదవీ విరమణ పొందిన గొప్పవ్యక్తి అన్నారు. ఈ సందర్భంగా వారు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## ఝార్ఖండ్ విజయం బీజేపీకి చెంపపెట్టు

### కాంగ్రెస్ నాయకుడు పెంద్ర అంజయ్య

*కూసుమంచి, నవంబర్ 23 (ప్రభాతవార్త) :*



ఝార్ఖండ్ ఎన్నికల ఫలితాలు కేంద్రంలోని బీజేపీకి చెంపపెట్టు అని కూసుమంచి మండల కాంగ్రెస్ నాయకుడు పెంద్ర అంజయ్య అన్నారు. శనివారం మహారాష్ట్ర, ఝార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలలో ఇండియా కూటమి ఝార్ఖండ్‌లో విజయదుంధుబి మోగించిందన్నారు. మహారాష్ట్రలో బీజేపీ మాయలో ప్రజలు పడ్డారని అన్నారు. మోసపూరిత ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన బీజేపీ తన వక్రబుద్ధిని మరోసారి నిరూపించిందన్నారు. ఈవీఎంలలో మోసం జరిగినట్లుగా ప్రతిపక్ష పార్టీల ఎంపీలు ఆరోపిస్తున్నారని, దానిని బీజేపీ నిరూపించుకోవాలని తెలిపారు.

## అద్భుతమైన మెజార్టీతో గెలిచిన ప్రియాంకగాంధీ

కేరళ రాష్ట్రం వయనాడ్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ నుంచి పోటీచేసిన ప్రియాంక గాంధీ అద్భుతమైన మెజార్టీతో గెలుపొందారని అన్నారు. కాంగ్రెస్ పార్టీపై ప్రజలకున్న విశ్వాసం మరొకసారి నిరూపించిన కేరళ ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. రాహుల్‌ను ప్రధాని చేయడమే తమ ధ్యేయం అని ఆరోజు దగ్గర్లోనే ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## తేమశాతంతో సంబంధం లేకుండా ధాన్యాన్ని కొనాలి



*కూసుమంచి, నవంబర్ 23 (ప్రభాతవార్త) :*

రైతులు పండించిన ధాన్యాన్ని తేమశాతంతో సంబంధం లేకుండా కొనుగోలు చేయాలని తెలంగాణ రైతుసంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బొంతు రాంబాబు, మాదినేని రమేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండలకేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ఆరుగాలం పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించిన వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. తేమశాతంతో ఆలస్యం చేసి రైతులను ఇబ్బందులకు గురిచేయవద్దని కోరారు. రానున్న రెండుమూడు రోజులలో తుఫాన్ ప్రభావం ఉంటుందని వాతావరణ శాఖ ప్రకటించిన నేపథ్యంలో ధాన్యం వెంటనే కాటాలు వేసి తరలించాలని కోరారు. అలా చేయకపోతే రైతులు ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందని తెలిపారు. ఆరుగాలం కష్టపడి ఆఖరుకు ధాన్యం తడిస్తే రైతు నష్టపోయే ప్రమాదం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బొంతు రాంబాబు, మాదినేని రమేష్, మండల అధ్యక్షకార్యదర్శులు తోటకూరి రాజశేఖర్, బిక్కసాని గంగాధర్, జిల్లా నాయకులు మల్లెల సన్మాతరావు, యడవల్లి రమణారెడ్డి, చలపతిరావు, రామారావు, శ్రీనివాసరావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



పోలెపొంగు వెంకటేశ్వర్లుతో పాటు గంట కృష్ణ, గుగ్గిళ్ల అశోక్, గద్దల మన్మధరావు, గద్దల విజయ్, కొమ్ము రాఘవులు, చిర్రా చిరంజీవి, నేలమర్రి బాబు, గద్దల రామకృష్ణ, గద్దల ఉపేందర్ పాల్గొన్నారు.

# వైకల్యం లక్ష్య సాధనలో అడ్డు కావద్దు

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**ఏ అంశంలోనూ దివ్యాంగులు నిరుత్సాహ పడవద్దు**
**దివ్యాంగుల క్రీడా స్ఫూర్తి అందరికీ ఆదర్శం**
**దివ్యాంగుల జిల్లా స్థాయి ఆటల పోటీలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం, నవంబర్ 23 ప్రభాతవార్త:** వైకల్యం లక్ష్యసాధనలో అడ్డుకావద్దని, ఆత్మస్థైర్యం, పట్టుదలతో ముందుకు వెళ్తే వైకల్యం శరీరానికే తప్ప మనస్సుకు, ఆలోచనకు కాదని నిరూపించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. డిసెంబరు 3న అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకుని శనివారం జిల్లా కలెక్టర్ స్థానిక సర్దార్ పటేల్ స్టేడియంలో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన దివ్యాంగుల ఆటల పోటీలకు ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి ప్రారంభించారు. క్రీడా పార్టీలలో పాల్గొనేందుకు వచ్చిన ప్రతి ఒక్క దివ్యాంగుడిని పలకరిస్తూ, వారికి కరచలనం చేస్తూ, సెల్ఫీ ఫోటోలు దిగుతూ వారి సంతోషంలో పాలు పంచుకున్నారు. దివ్యాంగులను ఉత్సాహపరిచేందుకు క్యారమ్స్ క్రీడా పోటీల్లో కలెక్టర్ సైతం పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి వ్యక్తి ఏదో ఒక సమయంలో వైకల్యంతో బాధ పడతారని కానీ ఆ వైకల్యం మన లక్ష్య సాధనలో అడ్డు కావద్దని తెలిపారు. దివ్యాంగులు ఇతరులకు ఏ విధంగా కూడా తీసిపోకుండా తమ శక్తి సామర్థ్యాలను ప్రదర్శిస్తున్నారని, వారు క్రీడల్లో చూపిస్తున్న ప్రతిభ, స్ఫూర్తి అందరికీ ఆదర్శమని అన్నారు. క్రీడా పోటీలలో దివ్యాంగులు ట్రై సైకిల్, పరుగు, చెస్, క్యారమ్స్, షార్ట్ పుట్ ఆటలు ఆడారు. గెలుపొందిన క్రీడాకారులకు క్రీడల్లో పాల్గొన్న వారందరికీ డిసెంబర్ 3న జరిగే అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ కార్యక్రమంలో బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. అనంతరం దివ్యాంగులకు కలెక్టర్ భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, జిల్లా క్రీడలు, యువజన సర్వీసుల అధికారి సునీల్ రెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా శక్తి యూనిట్ లు గ్రౌండింగ్ కు కృషి చేయాలి

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ**
**లబ్ధిదారుల గుర్తింపు వంద శాతం పూర్తి కావాలి**
**ఇందిరా మహిళా శక్తి, ధాన్యం కొనుగోళ్ళు, ఉపాధి హామీ**
**పనులపై సమీక్షించిన అదనపు కలెక్టర్ శ్రీజ**




**ఖమ్మం, నవంబర్ 23, ప్రభాతవార్త :** గ్రామాలలో ఇందిరా మహిళా శక్తి యూనిట్ల గ్రౌండింగ్ కు అధికారులు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇందిరా మహిళా శక్తి యూనిట్ ల పురోగతిపై, ధాన్యం కొనుగోళ్ళు, ఉపాధి హామీ పనులపై అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు మండల స్థాయిలో రెగ్యులర్ గా సమీక్షించుకోవాలని, అధికారులు అనాసక్తితో పనిచేస్తే ఫలితాలు ఉండవని తెలిపారు. గ్రామ పంచాయతీ పరిధిలో ఉపాధి హామీ క్రింద మంజూరై పెండింగ్ లో ఉన్న పనులు చేపట్టి త్వరగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. గ్రామ పంచాయతీలలో ఆగిపోయిన పనులు ఏ స్టేజిలో ఆగిపోయాయో, వాటి పూర్తికి ఏం చేయాలో నివేదిక తయారు చేసి సమర్పించాలని అదనపు కలెక్టర్ గ్రామీణ అభివృద్ధి అధికారిని ఆదేశించారు. మండల స్థాయిలో రివ్యూ నిర్వహిస్తూ క్షేత్ర స్థాయిలో పనులు వేగంగా జరిగేలా చూడాలని అన్నారు. మహిళా స్వశక్తి సంఘాల సమావేశాలు రెగ్యులర్ గా జరగాలని, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం, ఇందిరా మహిళా డైరీ, వివిధ వ్యాపార యూనిట్ల ఏర్పాటు తదితర అంశాలను చర్చించాలని అన్నారు. బుక్ కీపింగ్ సరిగ్గా నిర్వహించాలని అన్నారు. ఇందిరా మహిళా శక్తి యూనిట్ల గ్రౌండింగ్ పై మండలాల వారీగా అదనపు కలెక్టర్ సమీక్షించారు. ప్రతి మండలంలో ఏపిఎం నెలకు ఎన్ని ఇందిరా మహిళాశక్తి యూనిట్లు గ్రౌండింగ్ చేస్తున్నారు, నిర్దేశించుకున్న లక్ష్యాలకు ఎంత తక్కువ అవుతుంది, వాటికి గల కారణాలతో నివేదికలు తయారుచేయాలని, రాబోయే సమీక్షా సమయానికి ఈ నివేదికలు అందించకపోతే అధికారులపై చర్యలు తీసుకుంటానని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి మండలంలో మహిళా శక్తి సంఘాల సమావేశాలు ఎలా జరుగుతున్నాయి, మహిళా సంఘాల గ్రేడింగ్ పెంచేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. మండలాలకు కేటాయించిన లక్ష్యాల మేరకు లబ్ధిదారుల గుర్తింపు వంద శాతం పూర్తి కావాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ప్రతి మండలంలో మీ సేవా కేంద్రాల గ్రౌండింగ్ వచ్చే సమావేశం నాటికి పూర్తి కావాలని, దాని ప్రకారం లబ్ధిదారులను గుర్తించాలని, లేని పక్షంలో చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ హెచ్చరించారు. క్యాంటీన్ ల గ్రౌండింగ్ కు చర్యలు తీసుకోవాలని, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ గ్రౌండ్ చేసిన తర్వాత, అవి లాభసాటిగా నడిచేలా ఎప్పటి కప్పుడు అవసరమైన సహకారం అందజేయాలని అన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ మండలాల వారీగా ఐకేపి కేంద్రాల ద్వారా కొనుగోలు చేసిన ధాన్యం, ట్యాబ్ ఎంట్రీ వివరాలు, రైతులకు చేసిన చెల్లింపులు, సన్న రకం ధాన్యం బోనస్ చెల్లింపు, ధాన్యం తరలింపుకు తీసుకుంటున్న చర్యలు, తదితర అంశాలను రివ్యూ చేశారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య, అదనపు డిఆర్డిఓ నూరొద్దీన్, శిరీష, డిపిఎం లు, ఏ.పి.ఎం.లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో నేటికి అమలు కాని ఆరు గ్యారెంటీలు

**- కేంద్ర బీజేపీ విధానాలు తిప్పికొట్టాలి**
**- సీపీయం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు పోతినేని సుదర్శన్**

**దుమ్ముగూడెం,ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు కావడం లేదని సీపీయం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు పోతినేని సుదర్శన్ అన్నారు. దుమ్ముగూడెం మండలం సీపీయం పార్టీ 9వ మహాసభ దుమ్ముగూడెం గ్రామంలో శనివారం జరిగింది. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా పోతినేని సుదర్శన్ పాల్గొని మాట్లాడుతూ .. అమలు కాని వాగ్దానాలతో గద్దెనెక్కిన రేవంత్‌రెడ్డికి ప్రజలు తగిన బుద్ధి చెపుతారని ఆయన హెచ్చరించారు. రాష్ట్రంలో అనేక సమస్యలు నెలకొని ఉన్నాయని, కాంగ్రెస్ ప్రభుత్వం మ్యానిఫెస్టోలో పెట్టిన విధంగా ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేరడం లేదని, ప్రతి మహిళకు లక్షాధికారి చేస్తామని, ప్రతి సంవత్సరానికి రూ. 2.50వేలు లబ్ధి చేకూరుతుందని ఎన్నికల ముందు తెలంగాణ ఆడబిడ్డలకు హామీ కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని ఆయన అన్నారు. మహిళలకు అనేక వాగ్దానాలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని గాలికి వదిలేసిందని దుయ్యబట్టారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం పలు వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని, అటవీ హక్కుల చట్టాన్ని తుంగలో తొక్కి అటవీ పరిరక్షణ పేరుతో కొత్తచట్టాన్ని తీసుకుని వచ్చి పాత చట్టానికి తూట్లు పొడిచిందని అన్నారు. దుమ్ముగూడెం మండలంలో సీపీయం పార్టీకు పూర్వవైభవం వచ్చేలా కార్యకర్తలు కృషి చేసి ప్రజాసమస్యలపై పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. తొలుత సీపీయం పార్టీ జెండాను ఆ పార్టీ సీనియర్ నాయకురాలు, మాజీ ఎంపీటీసీ మచ్చా కృష్ణకుమారి ఎగురవేశారు. అనంతరం అమరవీరుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు.





# అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు అందిస్తాం

**రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల,**
**గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి**
**కుటుంబ స్మార్ట్ కార్డు ద్వారానే ప్రభుత్వ పథకాల అమలు**
**పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి**



**ఖమ్మం రూరల్, ప్రభాతవార్త:** అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాలు, గృహ నిర్మాణ శాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. శనివారం మంత్రి పాలేరు నియోజకవర్గం ఖమ్మం రూరల్ మండలంలో పర్యటించి ఎం.జి.ఎన్.ఆర్.ఈ.జి.ఎస్. నిధులతో చేపట్టిన పలు రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ముందుగా తెల్దారుపల్లి గ్రామంలో 30 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డు, మద్దులపల్లి గ్రామంలో 45 లక్షలతో చేపట్టిన అంతర్గ త సీసీ రోడ్డు, స్మశాన వాటిక పనులకు, గుర్రాలపాడు గ్రామంలో 70 లక్షలతో చేపట్టిన అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గత సంవత్సరం ఇదే సమయంలో ఎన్నికల ప్రచారంలో ఉన్నామని, మనం చూస్తుండగానే ఒక సంవత్సరం గడిచిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వంలో మంచి స్థాయిలో తను ఉండటానికి కారణం ఈ ప్రాంత ప్రజలు అని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలలో కొన్ని అమలు చేశామని, చేయాల్సినవి ఇంకొన్ని ఉన్నాయని తెలిపారు. ఇందిరమ్మ ఇం డ్లపథకం అమలు కోసం తానే మంత్రిగా ఉన్నానన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కోసం ఇందిరమ్మ కమిటీలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, డిసెంబర్ మొదటి వారంలో గ్రామ సభలు నిర్వహించి దళారుల ప్రోద్బలం లేకుండా, ఎవరికి ఒక్క రూపాయి ఇవ్వాల్సిన అవసరం లేకుండా అర్హులకు పారదర్శకంగా ఇండ్లు కేటాయించడం జరుగుతుందని అన్నారు. ప్రతి కుటుంబానికి స్మార్ట్ కార్డు అందిస్తామని, దీని ద్వారానే పేదలకు రేషన్, అర్హులకు వృద్ధాప్య పెన్షన్, ఆరోగ్యశ్రీ, గృహ జ్యోతి , 500 రూపాయల గ్యాస్ సిలిండర్, మొదలగు పథకాలు అమలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఇ ఆర్ అండ్ బి హేమలత, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, వ్యవసాయ శాఖ ఏడి సరిత, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రాంప్రసాద్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నేడే ఎస్ఎఫ్ఐ కథనరంగం

**- పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం - 70ఏళ్ల నాటి అనుబంధానికి ప్రతీక**

**ఖమ్మం,నవంబర్ ॥ప్రభాతవార్త:** 70ఏళ్ల నాటి ఎస్ఎఫ్ఐ అనుబంధం ఖమ్మం వేదికగా కథనరంగం కలబోయనుంది. కథం కథం తొక్కుతూ పదంపదం పాడుతూ వెలిగెత్తిన ఆనాటి విద్యార్థి ఉద్యమం నేడు నెమరు వేసుకోనుంది. ఖమ్మంలోని ఎస్ఆర్ గార్డెన్‌లో నేడు దాదాపు 2వేల మందితో పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి శ్రీకారం కాబోతుంది. తాతల వయస్సు నాటి ఉద్యమ నేతలు, ఆనాటి విద్యార్థి ఉద్యమాల గీటురాయిని మరోమారు నెమరు వేసుకుబోతున్నారు. ఖమ్మం జిల్లా చరిత్రలో కమ్యూనిస్టు భావజాలంతో పునాదులు అద్దిన దశ నుంచి వ్యక్తి భావజాలాన్ని ప్రభావితం చేస్తూ నవసమాజ నిర్మాణానికి శ్రీకారం చుడుతూ అధ్యాయనం పోరాటం నినాదంతో ముందుకు కదిలిన ఎస్ఎఫ్ఐ ఉద్యమ చరిత్ర మరోమారు నెమరువేసుకోనున్నారు. అలనాటి ఉద్యమ నేపథ్యాన్ని తెరపైకి తీసుకువస్తూ భవిష్యత్ తరాలకు దిక్సూచిగా నిలవబోతున్నారు. ఎందరో మహానుభావులు వారి అనుభవాలను వారిచేసిన త్యాగాలను వారు సాధించిన ఘన విజయాలను భావితరాలకు పంచనున్నారు. ఎందరో ఉన్నతాధికారులుగా మరెందరో రాజకీయ నేతలుగా అనేక మంది వ్యక్తిత్వ వికాస భావజాలానికి పెట్టింది పేరుగా సమాజంలో మార్గదర్శకులుగా నిలిచిన నేతలు మనముందు రాబోతున్నారు. అధ్యాయనం పోరాటం నినాదంతో ఉద్యమాన్ని ఉర్రూతలూగించిన విద్యార్థి ఉద్యమ నేతలు ఆనాడు చేసిన పోరాటాలను నెమరువేసుకోనున్నారు. ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్ నాగేశ్వర్‌తో పాటు పలువురు వ్యక్తులు ఈ వేదికలో సందేశం ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమ నిర్వహణకు నిర్వాహకులు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు.






## సిపిఎం బూర్గంపహాడ్ మండల కార్యదర్శిగా బత్తుల వెంకటేశ్వర్లు

### -9వ మహాసభలో రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నిక

సారపాక, ప్రభాతవార్త :

సారపాకలోని బర్ల తిరపతియ్య నగర్ గుండం గట్టు అప్పారావు ప్రాంగణంలో నిర్వహించిన సిపిఎం బూర్గంపాడు 9వ మహాసభలో 11 మందితో నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక మండల కమిటీ మహాసభలో ప్రతినిధులు సమక్షంలో బత్తుల వెంకటేశ్వర్లు తిరిగి రెండోసారి మండల కార్యదర్శిగా ఏకగ్రీవ ఎన్నికయ్యారు. మహాసభ మండల కమిటీ ప్రక్రియలో సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి సమక్షంలో సిపిఎం బూర్గంపాడు మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల కార్యదర్శి తో పాటు పదిమంది ఎన్నిక అయ్యారు. తీర్మానాలకు ఆమోదం తెలిపిన 9వ మహాసభ మూడు సంవత్సరాల కాలంలో విజయాలతో పాటు ఎదుర్కొన్న సమస్యలు తోపాటు సుదీర్ఘంగా చర్చించిన మహాసభ భవిష్యత్తు బూర్గంపాడు మండల అభివృద్ధి కోసం పలు తీర్మానాలను ఆమోదించింది. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు పాండవుల రామనాథం, రాయల వెంకటేశ్వర్లు, పాపినేని సరోజన, ఎస్.కె అబీదా, భయ్యా రాము, కనకం వెంకటేష్ , గుంటుక కృష్ణ, దామోదర్ రెడ్డి, కందుకూరి నాగేశ్వరావు ,బండారు రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఉద్యమాల ద్వారానే చైతన్యం

### సీపీఎం మాజీ ఎంపీ డాక్టర్ మిడియం బాబూరావు

### కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను ఖచ్చితంగా అమలుచేయాలి

### సీపీఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్23 :



ప్రజా ఉద్యమాల ద్వారా వచ్చే చైతన్యంతోనే విజయాలు సాధించాలని, ఒక నిర్దిష్టమైన ప్రణాళిక కలిగిన పార్టీ సీపీఎం అని ఆపార్టీ మాజీ ఎంపీ డాక్టర్ మిడియం బాబూరావు అన్నారు. ఆయన శనివారం మణుగూరు మండలం సమితిసింగారం గ్రామంలో జరిగిన సీపీఎం 9వ మండల మహాసభలో పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ వైఖరి వల్లనే మూడవసారి కేంద్రంలో బీజేపీ గెలిచిందన్నారు. అధికారంలో ఉన్న బీజేపీ మతాలపేరుతో దాడులకు దిగుతుందన్నారు. మతోన్మాదానికి సీపీఎం ఒక్కటే అడ్డునిలబడి బీజేపీ ఓటమికి కారణమైందన్నారు. కేంద్రప్రభుత్వం రైతులకు వ్యతిరేకంగా మూడు దుర్మార్గపు చట్టాలను తీసుకువచ్చిందని, దీని కారణంగా 750మంది రైతులు చనిపోయారన్నారు. అనంతరం సీపీఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య మాట్లాడుతూ.. అన్నిపార్టీలకన్నా సీపీఎం పార్టీ నికాసైన పార్టీ అన్నారు. రాష్ట్రప్రభుత్వం ఎన్నికలముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ఖచ్చితంగా అమలుచేయాలన్నారు. ఇచ్చినహామీలను అమలుచేయడంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలపై భవిష్యత్తులో సీపీఎం చేపట్టబోయే ఆందోళనలు, ఉద్యమాలలో ప్రజలు, పార్టీ శ్రేణులు పెద్దసంఖ్యలో భాగస్వాములు కావాలని ఆయన కోరారు. తొలుత అమరులు సీతారాం ఏచూరి, కుంజా కృష్ణకుమారి, పిట్టల కృష్ణలకు జోహారులు అర్పించారు. ఈ సమావేశంలో సీపీఎం రాష్ట్రకమిటీ సభ్యులు ఏజే రమేష్, జిల్లా కమిటీసభ్యులు నిమ్మల వెంకన్న, గద్దల శ్రీనివాసరావు, మండల నాయకులు నెల్లూరు నాగేశ్వరరావు, కొడిశాల రాములు, ఉప్పుతల నరసింహారావు, మడి నర్సింహారావు, నందం ఈశ్వరరావు, టీవీఎంవీ ప్రసాద్, సుధాకర్, నర్సయ్య, ముత్తయ్య, గౌరి, మల్లేష్, నిర్మల పాల్గొన్నారు.

## సారపాక ప్రధాన కూడలిలో మంత్రి పొంగులేటికి ఘన స్వాగతం

సారపాక, ప్రభాతవార్త :



రాష్ట్ర రెవిన్యూ,గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి భద్రాచలం పర్యటన నేపథ్యంలో విచ్చేసిన సందర్భంగా బూర్గంపహాడ్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు మార్గమధ్యలో మర్యాదపూర్వకంగా కలిసి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఐఎన్‌టియుసి రాష్ట్ర నాయకులు మారం వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ మండల అద్యక్షులు పూలపెల్లి సుధాకర్ రెడ్డి, లక్ష్మీపురం మాజీ సర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి ,బెల్లంకొండ వాసు దేవరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంగువ రమేష్ , ఐఎన్‌టియుసి ప్రధాన కార్యదర్శి యారం పిచ్చిరెడ్డి , టిపి సిసి సభ్యులు తాళ్లూరి చక్రవర్తి, దాసరి సాంబ,కాంగ్రెస్ మహిళా మండల అధ్యక్షురాలు గోనె రేణుక,యువజన నాయకులు ఎస్కే రహీం ఖాన్, శివాల రవికుమార్, చంటి, నగులూరి వీరారెడ్డి, గోపిరెడ్డి ఓబుల్ రెడ్డి, మాదినేని నాగేశ్వరరావు,మిట్టకంటి మహేష్ రెడ్డి,పగడాల మల్లేష్ రెడ్డి,శీనన్న అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం మండల కార్యదర్శిగా మచ్చా రామారావు

### -13మందితో మండల కమిటి ఎన్నిక

చర్ల, ప్రభాతవార్త :




సిపిఐ(ఎం) మండల కార్యదర్శిగా మచ్చా రామారావును ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. సిపిఎం పార్టీ చర్ల మండలం తొమ్మిదవ మహాసభలు మండల కమిటీని 13 మందితో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కార్యదర్శిగా మచ్చా రామారావు ఎన్నికయ్యారు. మండల కమిటీ సభ్యులుగా కారం నరేష్, పొడుపుగంటి సమ్మక్క, తాటి నాగమణి, బందెల చంటి, దొడ్డి హరినాగ వర్మ ,పామరు బాలాజీ, బి .నవీన్, రాధాకుమారి , విజయశీల, శ్యామల చంద్రం, షారోని ,వరలక్ష్మి,ఎన్నికయ్యారు.మండల అభివృద్ధికి సమరశీలపోరాలు ప్రజాసమస్యలపై తీర్మాణాలు అమెదించిన మహాస భచర్ల మండలంలో ప్రజల ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై రానున్న కాలంలో సమరశీల పోరాటాలు చేయాలని అందుకు ప్రజల్ని సమాయత్తం చేసే దిశగా పార్టీ శ్రేణులు గ్రామస్థాయి వరకు వెళ్లి ప్రజా సమస్యలపై పోరాటాలకు రూపకల్పన చేయాలని సిపిఎం చర్ల మండలం తొమ్మిదవ మహాసభ పిలుపునిచ్చింది.

## ఫ్రోబెల్ పాఠశాలలో ఘనంగా ఫ్యాన్సీ డే వేడుకలు

భూపాలపల్లి (గణపురం) నవంబర్ 23 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఫ్రొబెల్ మోడల్ పాఠశాలలో శనివారం విద్యార్థులు ఫ్యాన్సీ డ్రెస్ లో పాఠశాల ఆవరణలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా వేడుకలను పాఠశాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నర్సరీ ఎల్ కేజీ యూకేజీ పిల్లలు ఉత్సాహంగా ఫ్యాన్సీ డ్రెస్సులు ధరించి ఆటలు పాటలు, డ్యాన్సులతో ఉల్లాసంగా వేడుకలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎల్ కృష్ణ గౌడ్ మాట్లాడుతూ పిల్లలు ఫ్యాన్సీ డ్రెస్ వేసుకోవడం వల్ల వాళ్లు పండుగ వాతావరణాన్ని ఆస్వాదించారని అలాగే ఈరోజు పిల్లల్లో కొత్తదనం ఆనందం ఉట్టిపడ్డాయని పిల్లల ఆనందానికి అవధులు లేవని కృష్ణ అన్నారు ఈ కార్యక్రమాన్ని చూసేందుకు వచ్చిన విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందాన్ని వ్యక్తం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ డైరెక్టర్స్ టీచర్స్ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పెద్దముప్పారంలో పోలింగ్ కేంద్రాల పరిశీలన

నెల్లికుదురు(దంతాలపల్లి),నవంబర్ 23, ప్రభాతవార్త



మండలంలోని పెద్దముప్పారం గ్రామంలో జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలను శనివారం ఆర్డీఓ గణేష్ పరిశీలించారు.అనంతరం పాఠశాలలో మధ్యాహ్న భోజనంను తనిఖీ నిర్వహించి,మెను ప్రకారం విద్యార్దులకు భోజనం అందించాలని,విద్యార్దులకు భోజనం వడ్డించే సమయంలో పరిశుభ్రతను పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ చంద్ర రాజేశ్వర్‌రావు,డిప్యుటి తహశీల్దార్ శ్రీలత,అర్‌ఐ నజీమొద్దీన్,రికార్డు అసిస్టెంట్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## మెనుతో కూడిన నాణ్యమైన భోజనం అందించాలి

నర్సింహులపేట,నవంబర్ 23, ప్రభాతవార్త



విద్యార్దులకు మెనుతో కూడిన నాణ్యమైన భోజనం అందించాలని స్దానిక తహశీల్దార్ చప్పిడి నాగరాజు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎస్సీ,బిసి వసతి గృహాలను,కొనుగోలు కేంద్రాలను వంతడుపల గ్రామాల్లో జరుగుతున్న ఎన్నికల ప్రత్యేక శిభిరంను తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,....విద్యార్దులు శ్రద్దతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు.ప్రతిరోజు మెనుప్రకారం భోజనం అందించాలని విద్యార్దులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం విద్యార్దులతో మాట్లాడుతూ..ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.

## కాడెద్దుకు దహాన సంస్కారాలు

ఇనుగుర్తి,నవంబర్ 23, ప్రభాతవార్త



కన్నవారికి దహాన సంస్కారాలు నిర్వహించని ఈరోజుల్లో కాడెద్దుకు దహణ సంస్కారాలు నిర్వహించిన అరుదైన సంఘటన శనివారం చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళితే...మండల కేంద్రానికి చెందిన అనువుల నర్సయ్య నిర్మల దంపతులకు చెందిన కాడెద్దు ప్రమాధవశాత్తు బావిలోపడి మరణించగా దానికి గొయ్యితీసి దాహాన సంస్కారాలు చేశారు. కాగ రైతు మాట్లాడుతూ... ఉదయం నుండి మద్యాహ్నం వరకు ఈఎద్దుతో విత్తనాలు వేసి మద్యాహ్నం భోజనం కోసం వాటికి మేతవేసి తిరిగి సాయిత్రం నాగలికట్టెందుకు సిద్ధమవ్వగా వచ్చి చూసెవరకు బావిలో పడి మృతి చెందిందని భోరున విలపిస్తూ తెలిపారు.కాగ మృతి చెందిన ఎద్దుకు గోతితీసి పూడ్చివేసి దహాన సంస్కారాలు చేసినట్లు తెలిపారు.

## నేడు కమ్మ సంఘం ఆధ్వర్యంలో కార్తీకమాస వనభోజనాలు

**-కమ్మ కులస్తులకు ఆహ్వానం పలికిన అడుసుమిల్లి జగదీష్**

**-ప్రత్యేకాహ్వానితులుగా ఎమ్మెల్యే డా.తెల్లం, అటవీ అభివృద్ధి శాఖ చైర్మన్ పొదెం**

*భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :*




భద్రాచలం పట్టణంలోని శ్రీసీతారామ కమ్మవారి సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 11 గంటలకు స్థానిక సంఘం భవనంలో కార్తీక మాస కమ్మవారి వనభోజనాలు మహోత్సవం కార్యక్రమం నిర్వహించనున్నట్లు సమితి భద్రాచలం అధ్యక్షుడు అడుసుమిల్లి జగదీష్ ఒక ప్రకటనలో తెలియజేశారు. కార్యక్రమానికి రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య, భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావులు ముఖ్య అతిధులుగా పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జగదీష్ మాట్లాడుతూ .. గత 14వ సంవత్సరాలుగా ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆధ్యాత్మికతతో కూడిన కార్తీకమాస వనభోజన మహోత్సవానికి డివిజన్ వ్యాప్తంగా ఉన్న కమ్మ సామాజిక వర్గానికి చెందిన వారందరూ తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు. ప్రతి సంవత్సరం 3వేల నుంచి 4వేల మధ్యలో ఆత్మీయులందరూ పాల్గొంటున్నారని, ఈ సంవత్సరం కూడా అధిక సంఖ్యలో పాల్గొని సంఘం యొక్క ప్రతిష్టతను ఇమడింపజేయాలని కోరారు. ఈ ఆత్మీయ కలయికలో కమ్మ కులస్తుల పూర్వీకులు, గత కమ్యూనిటీకు సంబంధించిన వ్యక్తులు చేసిన సేవలను స్మరించుకోవడం జరుగుతుందని అన్నారు. ఇటువంటి కార్యక్రమాలతో రాబోయే తరాలకు బంధుత్వం విలువ, అనుబంధం, ఆప్యాయతలు, ప్రేమానురాగాలు, ఒకరికొకరిపై గౌరవం, స్నేహబంధం ఏర్పడతాయని అన్నారు. అదేవిధంగా కొత్త పరిచయాలు ఏర్పడతాయని, పాత పరిచయాలు బలపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలను సైతం అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. కావున ఈ ఆత్మీయ కలయికలో కమ్మ కులస్తులందరూ పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

## సిపిఎం బూర్గంపహాడ్ మండల కార్యదర్శిగా బత్తుల వెంకటేశ్వర్లు

**-9వ మహాసభలో రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నిక**

*సారపాక, ప్రభాతవార్త :*

సారపాకలోని బర్ల తిరపతియ్య నగర్ గుండం గట్టు అప్పారావు ప్రాంగణంలో నిర్వహించిన సిపిఎం బూర్గంపాడు 9వ మహాసభలో 11 మందితో నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక మండల కమిటీ మహాసభలో ప్రతినిధులు సమక్షంలో బత్తుల వెంకటేశ్వర్లు తిరిగి రెండోసారి మండల కార్యదర్శిగా ఏకగ్రీవ ఎన్నికయ్యారు. మహాసభ మండల కమిటీ ప్రక్రియలో సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి సమక్షంలో సిపిఎం బూర్గంపాడు మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల కార్యదర్శి తో పాటు పదిమంది ఎన్నిక అయ్యారు. తీర్మానాలకు ఆమోదం తెలిపిన 9వ మహాసభ మూడు సంవత్సరాల కాలంలో విజయాలతో పాటు ఎదుర్కొన్న సమస్యలు తోపాటు సుదీర్ఘంగా చర్చించిన మహాసభ భవిష్యత్తు బూర్గంపాడు మండల అభివృద్ధి కోసం పలు తీర్మానాలను ఆమోదించింది. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు పాండవుల రామనాథం, రాయల వెంకటేశ్వర్లు, పాపినేని సరోజన, ఎస్.కె అబీదా, భయ్యా రాము, కనకం వెంకటేష్ , గుంటుక కృష్ణ, దామోదర్ రెడ్డి, కందుకూరి నాగేశ్వరావు ,బండారు రాకేష్, తదితరులు పాల్గొన్నారు.



## సారపాక ప్రధాన కూడలిలో మంత్రి పొంగులేటికి ఘన స్వాగతం

*సారపాక, ప్రభాతవార్త :*



రాష్ట్ర రెవిన్యూ,గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి భద్రాచలం పర్యటన నేపథ్యంలో విచ్చేసిన సందర్భంగా బూర్గంపహాడ్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు మార్గమధ్యలో మర్యాదపూర్వకంగా కలిసి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఐఎన్‌టియుసి రాష్ట్ర నాయకులు మారం వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు పూలపెల్లి సుధాకర్ రెడ్డి, లక్ష్మీపురం మాజీ సర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి ,బెల్లంకొండ వాసు దేవరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంగువ రమేష్ , ఐఎన్‌టియుసి ప్రధాన కార్యదర్శి యారం పిచ్చిరెడ్డి , టిపి సిసి సభ్యులు తాళ్లూరి చక్రవర్తి, దాసరి సాంబ,కాంగ్రెస్ మహిళా మండల అధ్యక్షురాలు గోనె రేణుక,యువజన నాయకులు ఎస్కే రహీం ఖాన్, శివాల రవికుమార్, చంటి, నగులూరి వీరారెడ్డి, గోపిరెడ్డి ఓబుల్ రెడ్డి, మాదినేని నాగేశ్వరరావు,మిట్టకంటి మహేష్ రెడ్డి,పగడాల మల్లేష్ రెడ్డి,శీనన్న అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం మండల కార్యదర్శిగా మచ్చా రామారావు

**-13మందితో మండల కమిటి ఎన్నిక**

*చర్ల, ప్రభాతవార్త :*



సిపిఐ(ఎం) మండల కార్యదర్శిగా మచ్చా రామారావును ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. సిపిఎం పార్టీ చర్ల మండలం తొమ్మిదవ మహాసభలు మండల కమిటీని 13 మందితో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కార్యదర్శిగా మచ్చా రామారావు ఎన్నికయ్యారు. మండల కమిటీ సభ్యులుగా కారం నరేష్, పొడుపుగంటి సమ్మక్క, తాటి నాగమణి, బందెల చంటి, దొడ్డి హరినాగ వర్మ ,పామరు బాలాజీ, బి .నవీన్, రాధాకుమారి , విజయశీల, శ్యామల చంద్రం, షారోని ,వరలక్ష్మి,ఎన్నికయ్యరు.మండల అభివృద్ధికి సమరశీలపోరాలు ప్రజాసమస్యలపై తీర్మాణాలు అమెదించిన మహాస భచర్ల మండలంలో ప్రజల ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై రానున్న కాలంలో సమరశీల పోరాటాలు చేయాలని అందుకు ప్రజల్ని సమాయత్తం చేసే దిశగా పార్టీ శ్రేణులు గ్రామస్థాయి వరకు వెళ్లి ప్రజా సమస్యలపై పోరాటాలకు రూపకల్పన చేయాలని సిపిఎం చర్ల మండలం తొమ్మిదవ మహాసభ పిలుపునిచ్చింది.

## ఫ్రోబెల్ పాఠశాలలో ఘనంగా ఫ్యాన్సీ డే వేడుకలు

*భూపాలపల్లి (గణపురం) నవంబర్ 23 ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని ప్రొబెల్ మోడల్ పాఠశాలలో శనివారం విద్యార్థులు ఫ్యాన్సీ డ్రెస్ లో పాఠశాల ఆవరణలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా వేడుకలను పాఠశాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నర్సరీ ఎల్ కేజీ యూకేజీ పిల్లలు ఉత్సాహంగా ఫ్యాన్సీ డ్రెస్సులు ధరించి ఆటలు పాటలు, డ్యాన్సులతో ఉల్లాసంగా వేడుకలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎల్ కృష్ణ గౌడ్ మాట్లాడుతూ పిల్లలు ఫ్యాన్సీ డ్రెస్ వేసుకోవడం వల్ల వాళ్లు పండుగ వాతావరణాన్ని ఆస్వాదించారని అలాగే ఈరోజు పిల్లల్లో కొత్తదనం ఆనందం ఉట్టిపడ్డాయని పిల్లల ఆనందానికి అవధులు లేవని కృష్ణ అన్నారు ఈ కార్యక్రమాన్ని చూసేందుకు వచ్చిన విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందాన్ని వ్యక్తం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ డైరెక్టర్స్ టీచర్స్ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పెద్దముప్పారంలో పోలింగ్ కేంద్రాల పరిశీలన

*నెల్లికుదురు(దంతాలపల్లి),నవంబర్ 23, ప్రభాతవార్త*



మండలంలోని పెద్దముప్పారం గ్రామంలో జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలను శనివారం ఆర్డీఓ గణేష్ పరిశీలించారు.అనంతరం పాఠశాలలో మధ్యాహ్న భోజనంను తనిఖీ నిర్వహించి,మెను ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని,విద్యార్థులకు భోజనం వడ్డించే సమయంలో పరిశుభ్రతను పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ చంద్ర రాజేశ్వర్‌రావు,డిప్యుటి తహశీల్దార్ శ్రీలత,అర్ఐ నజీమొద్దీన్,రికార్డు అసిస్టెంట్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## మెనుతో కూడిన నాణ్యమైన భోజనం అందించాలి

*నర్సింహులపేట,నవంబర్ 23, ప్రభాతవార్త*



విద్యార్థులకు మెనుతో కూడిన నాణ్యమైన భోజనం అందించాలని స్థానిక తహశీల్దార్ చప్పిడి నాగరాజు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎస్సీ,బిసి వసతి గృహాలను,కొనుగోలు కేంద్రాలను వంతడుపల గ్రామాల్లో జరుగుతున్న ఎన్నికల ప్రత్యేక శిభిరంను తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,....విద్యార్థులు శ్రద్దతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు.ప్రతిరోజు మెనుప్రకారం భోజనం అందించాలని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ..ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.

## కాడెద్దుకు దహన సంస్కారాలు

*ఇనుగుర్తి,నవంబర్ 23, ప్రభాతవార్త*



కన్నవారికి దహన సంస్కారాలు నిర్వహించని ఈరోజుల్లో కాడెద్దుకు దహణ సంస్కారాలు నిర్వహించిన అరుదైన సంఘటన శనివారం చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళితే...మండల కేంద్రానికి చెందిన అనువుల నర్సయ్య నిర్మల దంపతులకు చెందిన కాడెద్దు ప్రమాధవశాత్తు బావిలోపడి మరణించగా దానికి గొయ్యితీసి దాహన సంస్కారాలు చేశారు. కాగ రైతు మాట్లాడుతూ... ఉదయం నుండి మద్యాహ్నం వరకు ఈఎద్దుతో విత్తనాలు వేసి మద్యాహ్నం భోజనం కోసం వాటికి మేతవేసి తిరిగి సాయిత్రం నాగలికట్టెందుకు సిద్ధమవ్వగా వచ్చి చూసెవరకు బావిలో పడి మృతి చెందిందని భోరున విలపిస్తూ తెలిపారు.కాగ మృతి చెందిన ఎద్దుకు గోతితీసి పూడ్చివేసి దహాన సంస్కారాలు చేసినట్లు తెలిపారు.